అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శుక్రవారం 14-4-2023 సమగ్ర తెలుగు దినపత్రిక www.navatelangana.com

సంపుటి : 9 సంచిక : 42 | Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar | 10 పేజీలు వెల : 6.50

నింగినంటిన స్మరణం భారతరత్నావిష్కరణం

దేశంలోనే పెద్ద విగ్రహం

- ఎత్తు 125 అడుగులు,45 అడుగుల వెడల్పు
- నేడే ఆవిష్కరణ
- సర్వాంగ సుందరంగా స్మృతి వనం
- స్ఫూర్తిదాయక సన్నివేశం

...5లో



సమున్నత విజ్ఞాన మూర్తి సామాజిక సమానత్వ స్ఫూర్తి

సామాజిక ఉద్యమ నిర్మాత, రాజ్యంగ రూపశిల్పి భారతరత్న

డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ

శుక్రవారం, 14 ఏప్రిల్ 2023

మధ్యాహ్నం 2 గంటలకు..

గౌరవ ముఖ్యమంత్రి

శ్రీ కె. చంద్రశేఖరరావు గారి చేతుల మీదుగా

ప్రపంచంలో కెల్లా ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకుందాం.

విశ్వ విజ్ఞాన మూర్తికి వినమ్ర నివాళులు అర్పించుకుందాం

షెడ్యూల్డ్ కులాల సంక్షేమంలో దేశానికి ఆదర్శం తెలంగాణ



గౌరవ అతిథి

శ్రీ ప్రకాశ్ అంబేడ్కర్ గారు

మాజీ లోక్ సభ సభ్యులు, బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి మనుమడు

దేశానికి దిక్సూచి తెలంగాణ దళితబంధు

దళితుల స్వావలంబన కోసం వినూత్న విప్లవాత్మక పథకం. దేశంలోనే కాదు ప్రపంచంలోనే మరెక్కడా లేని అతిపెద్ద నగదు బదిలీ పథకం.

- దళితకుటుంబం తమకు వచ్చిన, నచ్చిన ఉపాధి లేక వ్యాపారం ప్రారంభించడానికి 10 లక్షల రూపాయల భారీ మొత్తాన్ని ఉచిత గ్రాంటు రూపంలో ప్రభుత్వం అందిస్తున్నది.
- తిరిగి చెల్లించవలసిన అవసరం లేదు, బ్యాంకు లింకేజీ లేదు.
- ఇప్పటి వరకు దళితబంధు పథకం ద్వారా రూ. 3,832 కోట్ల ఖర్చుతో 38,323 దళిత కుటుంబాలకు లబ్ధి చేకూరింది. మేలైన ఉపాధి మార్గాన్ని ఎంచుకొని మెరుగైన జీవితాన్ని పొందారు.
- ఈ ఆర్థిక సంవత్సరంలో దళితబంధు ద్వారా 1,77,000 మందికి లబ్ధి చేకూర్చేందుకు బడ్జెట్‌లోరూ.17,700 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. దశల వారీగా రాష్ట్రంలోని అన్ని దళిత కుటుంబాలకూ ప్రభుత్వం దళితబంధు ప్రయోజనాలు అందించనుంది.

ఎస్.సి. సబ్ ప్లాన్ : దళిత సామాజిక వర్గ సంక్షేమం కోసం ఏడేండ్లలో చేసిన మొత్తం ఖర్చు రూ.1,13,192 కోట్లు

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల ప్రజల జనాభా దామాషాకు అనుగుణంగా నిధుల కేటాయింపు జరిగే విధంగా ఎస్.సి. ప్రత్యేక ప్రగతి నిధి చట్టాన్ని ప్రవేశపెట్టింది.

- ఒక ఆర్థిక సంవత్సరంలో ఎస్.సి. వర్గాలకు కేటాయించిన నిధులు ఖర్చు చేయకపోతే వాటిని తరువాతి ఆర్థిక సంవత్స రానికి బదిలీ చేయాలనే నిబంధనను చట్టంలో పొందు పరిచిన ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వం.
- 2004 నుండి 2014 వరకు దశాబ్ద కాలంలో ఆనాటి ప్రభుత్వం ఎస్.సి. సామాజిక వర్గ ప్రజల సంక్షేమానికి ఖర్చు చేసిన నిధుల మొత్తం 16,000 కోట్ల రూపాయలు మాత్రమే.
- తెలంగాణ ప్రభుత్వం ఏడేండ్లలో ఎస్.సి. సామాజిక వర్గ ప్రజల సంక్షేమానికి ఖర్చు చేసిన నిధుల మొత్తం 1,13,192 కోట్ల రూపాయలు.
- ఇది తెలంగాణ ప్రభుత్వానికి ఎస్.సి. సామాజిక వర్గ ప్రజల సంక్షేమం పట్ల ఉన్న చిత్తశుద్ధికి బలమైన నిదర్శనం.

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వ్యాపారాల్లో దళితులకు 15% రిజర్వేషన్

దేశంలో ఎక్కడా లేని విధంగా లాభసాటి వ్యాపారాలైన ఫెర్టిలైజర్ షాపులు, మెడికల్ షాపులు, మద్యం షాపుల లైసెన్సుల కేటాయింపుల్లో షెడ్యూల్ కులాల వారికి 15 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించిన ఏకైక ప్రభుత్వం.

విదేశాలలో ఉన్నత విద్యకు రూ. 20 లక్షల స్కాలర్ షిప్

విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ విద్యార్థులకు 20 లక్షల రూపాయల అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్‌ను తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నది దేశంలో ఇంత పెద్ద మొత్తంలో స్కాలర్ షిప్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

1001 గురుకుల విద్యాలయాలు

- బలహీన వర్గాల విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించాలనే ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం 1001 గురుకుల విద్యాలయాలను అందుబాటులోకి తెచ్చింది.
- మేలైన వసతులతో పాటూ ఇంగ్లీష్ మీడియంలో ప్రామాణిక విద్యను అందిస్తున్నది. అంత ర్జాతీయ స్థాయిలో పోటీని తట్టుకునే విధంగా విద్యార్థులకు శిక్షణనిస్తున్నది.
- గురుకుల విద్యాలయాలలో చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలలో ప్రవేశాలను సాధిస్తున్నారు.

తెలంగాణ ఆచరిస్తున్నది.. దేశం అనుసరిస్తున్నది

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్‌కు బొడ్రాయిగా అంబేద్కర్ విగ్రహం

- తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్ మహానగరానికి బొడ్రాయిగా అంబేద్కర్ విగ్రహం ఉండబోతున్నదని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించటంతో పాటు.. తెలంగాణ పరిపాలన సౌధం సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు అన్ని కుల సంఘాల నేతలతో కలిసి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేసీఆర్ చిత్రపటానికి 500 కిలోల గులాబీలతో పూలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ సాగర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు రాంచందర్ మాల, టీఎమ్ఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ, జై భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు పి. బల్వంత్ రావు మాల, టీఎమ్ఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి.ఎస్ రమేష్ మాదిగ, తెలంగాణ స్టేట్ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కె. గిరిందర్ మాల, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య, జాతీయ మాలల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కరణం కిషన్, దళిత నేతలు జన్ను కనకరాజు, రావుల విజయ్ కుమార్, గంధం రాములు, గంప రాజేష్, బూడాల బాబురావు, శేఖర్, శ్రీకాంత్, డేవిడ్ జంపాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ అక్షరాస్యతపై పిఎన్‌బి క్యాంపెయిన్



హైదరాబాద్: పంజాబ్ నేషనల్ బ్యాంక్ 129వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా డిజిటల్ లిటరసీ, సైబర్ అవర్‌నెస్ క్యాంపెయిన్ నిర్వహించింది. సికింద్రాబాద్ సర్కిల్, ఆ పరిధిలోని శాఖల్లో బుధవారం అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. బి వెంకట నరేష్ ఆధ్వర్యంలో హెల్త్ చెకప్ క్యాంప్‌లు, డిజిటల్ లిటరసీ, సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆ బ్యాంక్ ఓ ప్రకటనలో తెలిపింది. అదే విధంగా మరింత గొప్పగా ఖాతాదారులకు సేవలు అందించాలని ఉద్యోగులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

అంతా డొల్లే !





పేదరికంపై సర్వేలలో అవాస్తవాలు...వక్రీకరణలు

- అరకొర సమాచారం....దాటవేతలు

న్యూఢిల్లీ : భారత్‌లో పేదరికం వేగవంతంగా తగ్గిపోతోందంటూ వెలువడుతున్న సర్వేలు నిజమేనని మీరు నమ్ముతున్నారా ? అయితే మరోసారి ఆలోచించండి. ఎందుకంటే ఈ సర్వేల గణాంకాలన్నీ అవాస్తవాలే. వక్రీకరణలే. సర్వేలలో అన్ని విషయాలనూ పరిగణనలోకి తీసుకోకపోవడం, ఒకవేళ తీసుకున్నా అరకొర సమాచారంతో నింపడం, వాస్తవాలను మరుగుపరచడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి.

దేశంలో పేదరికం ఏ స్థాయిలో ఉన్నదో తెలుసుకునేందుకు వినియోగ వ్యయ సర్వేలపై (సీఈఎస్‌లు) ఆధారపడుతుంటాము. ప్రజల తలసరి వ్యయం పేదరిక స్థాయి కంటే తక్కువగా ఉన్నదా లేదా అని ఈ సర్వేలు అంచనా వేస్తాయి. అయితే కేంద్రప్రభుత్వ అలసత్వం కారణంగా ఇలాంటి సర్వే నిర్వహించి దాదాపు దశాబ్దం పైనే అయింది. అంటే గడచిన దశాబ్ద కాలంలో దేశంలో పేదరికం ఎలా ఉన్నదో తెలుసుకునే అవకాశమే లేకుండా పోయిందన్న మాట. ఇదిలావుంటే ఈ కాలంలో భారత ఆర్థిక వ్యవస్థను పరిశీలిస్తున్న సీఎంఐఈ అనే సంస్థ పలు రకాల సర్వేలు చేపట్టింది. వినియోగ వ్యయ గణాంకాలను తెలుసుకునేందుకు ఇవి ఉపకరిస్తాయి. ఈ సమాచారం ఆదారంగా పేదరికం పైన కూడా అంచనాకు రావచ్చు. అయితే ఇలాంటి సర్వేలలో పేదల అభిప్రాయాలకు పెద్దగా చోటు దక్కదు. ఉదాహరణకు దేశంలో అత్యంత పేద రాష్ట్రమైన బీహార్ లోని ఇళ్లలో తాగునీరు, మరుగు దొడ్లు, టెలివిజన్ వంటి సౌకర్యాలు బాగానే ఉన్నాయని ఓ సర్వే కట్టుకథలు అల్లింది.





అంతేకాదు... ఈ సర్వేల ఫలితాలలో వివక్ష కూడా కన్పిస్తుంది. ఒక సర్వే ఏం చెప్పిందంటే 2018లో ప్రాథమిక స్థాయి విద్య కూడా చదవని వయోజనుల సంఖ్య కేవలం రెండు శాతమేనట !. మరో సర్వే ఈ సంఖ్యను 17 శాతంగా చూపింది. ఎంత తేడా ఉన్నదో గమనించండి. ప్రపంచబ్యాంక్‌కు చెందిన ఆర్థికవేత్తలు సిన్హా రాయ్, రాయ్ వందర్ వెయిడ్‌లు సర్వేలు వివక్షాపూరితంగా ఉంటున్నాయని అంగీకరించారు. దీనిని నివారించేందుకు వారు కొన్ని పద్ధతులను కూడా సూచించారు.

వీటి ప్రకారం ముందుగా సర్వేలు పరిగణనలోకి తీసుకునే సామాజిక, ఆర్థిక అంశాలను గుర్తిస్తారు. అంటే విద్య, వృత్తి, ఆస్తి వంటివి. వీటిపై ఆయా సర్వే సంస్థలు నిర్ధారణకు వచ్చిన అంశాలను క్రోడీకరిస్తారు. వాటి ఆధారంగా పేదరిక అంచనాలు రూపొందిస్తారు. ముఖ్యంగా నెలసరి తలసరి వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. విద్య, వృత్తి వంటి అంశాలనూ పరిశీలిస్తారు. కొన్ని సంస్థలు తీసుకునే అంశాలు విశ్వసించదగినవే అయినప్పటికీ అంతా వాస్తవమేనని భావించడానికి లేదు. సర్వేలు నిర్వహించే సంస్థలు కొన్ని విషయాలను దాటవేయవచ్చు. ఉదాహరణకు అనారోగ్యం, పంట నష్టాలు వంటివి. వీటిని విస్మరించి పేదరికాన్ని ఎలా అంచనా వేయగలం ? నిరుపేదలైన ప్రజలను విస్మరించి నమూనాలు సేకరించడం వాస్తవ పరిస్థితిని వక్రీకరించడమే అవుతుంది.

వాస్తవ చిత్రాన్ని ఎలా వక్రీకరిస్తారో చూద్దాం. నిరుపేదలైన ముస్లింలు, ఎస్సీలు, ఎస్టీలను పరిగణనలోకి తీసుకోకుండా సర్వేలు రూపొందిస్తారు. దినసరి కార్మికులను, విద్య తక్కువగా ఉన్న వారిని ఉద్దేశపూర్వకంగానే వదిలేస్తారు. దీనివల్ల వాస్తవాలు ఎలా బయటపడతాయి ? కొన్ని సర్వేలలో మాత్రం తక్కువ సంఖ్యలో ఎస్సీలు, ఎస్టీలను గమనంలోకి తీసుకొని 'మమ' అనిపిస్తున్నారు.

దీనిని బట్టి చూస్తే చాలా సర్వేలు అవాస్తవాలతో, కట్టుకథలతో కూడి ఉంటున్నాయి. 2011-2019 మధ్యకాలంలో పేదరికం తగ్గిదంటూ కొన్ని సర్వేలు వక్రీకరణలతో కూడిన గణాంకాలు విడుదల చేశాయి. ఈ సర్వేలు అందిస్తున్న వివరాలను చూస్తుంటే వాటి విశ్వసనీయత పైన అనుమానాలు వ్యక్తం కావడం సహజమే.

అంబేద్కర్ వారసత్వాన్ని కబ్జా కానివ్వం

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు అధ్యక్షతన నిర్వహించిన 'అంబేద్కర్-రాజ్యాంగం-సామాజికన్యాయం' సెమినార్‌లో రాఘవులు మాటాడారు. రాజ్యాంగానికి, అంబేద్కర్‌కు అవినాభావ సంబంధముందని అన్నారు. రాజ్యాంగాన్ని రచించాలనే గొప్ప ఆశయం కోసం ఆయన జీవితాన్నే అంకితం చేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడానికి పోటీపడాలి తప్ప విగ్రహాలు పెట్టడానికి కాదని, కేసీఆర్ 125 అడుగుల విగ్రహం పెడితే మహారాష్ట్రలో మోడీ 350అడుగుల విగ్రహానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. సీఐటీయూ అధికారం కోసమో? ఓట్ల కోసమో కాకుండా దీర్ఘకాలిక లక్ష్యం కోసం కార్యక్రమాలు చేపడుతున్నదని చెప్పారు. సామాజిక న్యాయం సిద్ధిస్తేనే కార్మికులకు హక్కులు, కనీస వేతనాలు, ఇతర సౌకర్యాలు వస్తాయని వివరించారు. అంబేద్కర్ మార్గాన్ని అనుసరించని బీజేపీ-ఆర్ఎస్ఎస్, మనువాదులు ఆయన వారసులమని చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఆయన్ను హిందూ సంస్కరణవాదిగాను చిత్రీకరిస్తున్నారని, బౌద్ధమతం హిందూమతంలో భాగమేనంటూ అబద్ధాలు, అభూత కల్పనలతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. అయితే అదే అంబేద్కర్ మనుధర్మ శాస్త్రాన్ని తగులబెట్టారని గుర్తుచేశారు. రాజ్యాంగంలోని మౌలిక అంశాల ప్రతిపాదనలతోపాటు వాటికి రూపాన్ని ఇవ్వడం, మార్గదర్శకానికి ప్రాధాన్యత ఉందని వివరించారు. జాతీయోద్యమ కాలంలో ప్రజలను ఒప్పించి, మెప్పించడానికి ముందుకొచ్చిన అంశాలైన ప్రజాస్వామ్య పరిపాలన, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం, లౌకికతత్వం, సమాఖ్య విధానం, భాషాప్రయుక్త రాష్ట్రాలు, సామాజిక న్యాయం వంటివాటిని రాజ్యాంగంలో చేర్చారని గుర్తుచేశారు. మహిళలకు ఆస్తిలో హక్కులు, నిర్ణయాల్లో భాగస్వామ్యం కల్పించేందుకు అంబేద్కర్ ప్రవేశపెట్టిన హిందూకోడ్ బిల్లును అమలుకాకుండా ఆనాటి పాలకులు అడ్డుకున్నారని తెలిపారు. దానికి నిరసనగా మంత్రి పదవికి రాజీనామా చేశారని గుర్తుచేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం జాతీయోద్యమ నినాదాలకు, రాజ్యాంగ విలువలను ధ్వంసం చేయడానికి కంకణం కట్టుకుందని, ఫెడరల్ వ్యవస్థను నాశనం చేస్తున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపర్చడానికి గవర్నర్లు పెత్తనం చెలాయిస్తున్నారని, ఇలాంటి చర్యలు దేశవిచ్ఛిన్నానికి దారితీస్తాయని హెచ్చరించారు. మహిళల వేషాధారణ శూర్పణల్లాగా ఉందని ఓ బీజేపీ నేత అనడం హాస్యాస్పదంగా ఉందంటూ, అసలు శూర్పణలను తయారుచేసింది మనుధర్మశాస్త్రమే కదా అని విమర్శించారు. కేరళలో గతంలో రవికల పోరాటం నడిచిందని గుర్తుచేశారు. ఆర్ఎస్ఎస్, మనువాదులను మహిళలను అనుమానిస్తున్నారని, ఏం తినాలో? ఏలాంటి దుస్తులు ధరించాలనే విషయంపై శాసిస్తున్నారని, సంస్కార భారతిపేరుతో వైద్య వృత్తిని హైజాక్ చేస్తున్నారని వివరించారు. కులవ్యవస్థ నాశనం అయితేనే సమాజంలో సమూల మార్పులు వస్తాయని తెలిపారు. కుల, మతవాదాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ ఆర్థిక దోపిడి, సామాజిక అణిచివేతపై పోరాటం చేయడానికి కార్మికవర్గం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయ సాధనకు సంఘటిత పోరాటాలు నిర్వహించాలని అన్నారు. కార్మికవర్గంలో సామాజిక న్యాయం కోసం రణదివే ఎంతో కృషిచేశారని గుర్తుచేశారు. కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకొచ్చాక దళితులపై దాడులు పెరిగాయని, కులదురంహంకార హత్యలు పెరిగాయని తెలిపారు. కర్ణాటకలో దళిత మహిళ బావిలో నీళ్లు తాగిందనే కారణంతో అగ్రవర్ణాలు ఆ బావిలో ఆడపేడ, మూత్రం కలిపారని గుర్తుచేశారు. దీనికి ప్రతిఘటనగా దళిత యువకులు అన్ని బావుల్లో నీళ్లు తాగి ఏం చేసుకుంటారో చేసుకోండని సవాల్ విసిరారని తెలిపారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లులక్ష్మి మాట్లాడుతూ మహిళలు మాంసం తింటే లైంగిక కోరికలు పెరుగుతాయని, నిబద్ధత లోపిస్తుందంటూ రాజస్తాన్‌లో బీజేపీ నేతలు అనడం అవమానకరంగా ఉందన్నారు. గోరక్షక దళాల దాడులు, కర్ణాటకలో హిజాబ్ అంశం పేరుతో మనువాదులు మహిళలను కించపరుస్తున్నారని తెలిపారు. అవాజ్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ అబ్బాస్ మాట్లాడుతూ వైవిధ్యాన్ని ధ్వంసం చేయడానికే ఆర్ఎస్ఎస్‌శక్తులు మనుధర్మశాస్త్రాన్ని తెరపైకి తీసుకొస్తున్నారని విమర్శించారు. మతం ఆధారంగా పౌరసత్వం ఇవ్వడానికి బీజేపీ కుట్ర చేస్తోందని అన్నారు. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరాంనాయక్ మాట్లాడుతూ ఆదివాసీలు, గిరిజనులను మనువాదులు హిందువులుగా చిత్రీకరిస్తున్నారని అన్నారు. ఝూర్ఖండ్‌లో గిరిజనులు హిందుమతానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. తాము ఏ మతంకాదు.. ప్రకృతి ఆరాధీకులమంటూ చెప్పకుంటున్నట్టు గుర్తుచేశారు. ఈ సందర్భంగా సామాజిక న్యాయం క్యాంపెయిన్‌కు సంఘీభావ నిధిగా సంగారెడ్డిలోని శాండ్విక్ కంపెనీ కార్మికులు రూ.14,900, పశుమిత్రల సంఘం నుంచి రూ.5,200 విరాళంగా అందజేశారు. అందకార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, రాష్ట్ర కార్యదర్శులు ఎస్వీ.రమ, జె.వెంకటేష్, శ్రీకాంత్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మనాయక్, గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్షకార్యదర్శులు జె.కుమారస్వామి, ఎం.వెంకటేష్, గ్రేటర్ హైదరాబాద్ సౌత్ సిటీ అధ్యక్షులు శ్రావణ్‌కుమార్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అర్థమయ్యే రీతిలో అంబేద్కర్ పాటలు..

- మంత్రి శ్రీనివాస్‌గౌడ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని 125 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, సాంస్కృతిక శాఖ కళాకారులు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ ఆదేశించారు. ఆయన కృషి, సేవలను ప్రజలు స్మరించుకునే విధంగా అర్థమయ్యే భాషలో పాటల రూపంలో ప్రదర్శన ఇవ్వాలని సూచించారు. భారత పార్లమెంటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుపెట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

ఫారం జి
రాయిగఢ్ చంపా రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు
ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానంలో మార్పులు
(ఫారం జి తేది.24.08.2021తో అనుసరించి చదవగలరు)
ఛత్తీస్‌ఘఢ్ వద్ద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రీలో ఆపరేటింగ్
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డు ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 36ఏ (1) క్రింద)

సంబంధిత వివరాలు		
1.	కార్పొరేట్ డెటార్ పేరు PAN/ CIN/ LLP నెం.తోసహా	రాయిగఢ్ చంపా రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ PAN: AADCK6757C CIN: U60300TG2009PTC063665
2.	రిజిస్టర్డు ఆఫీసు చిరునామా	8-1-293/82/ఎ/431/ఎ, రోడ్ నెం.22, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033
3.	వెబ్‌సైట్ యొక్క యూఆర్ఎల్	https://rcrinfra.co.in/
4.	స్థిర ఆస్తులు మెజారిటీ ఉన్న స్థలం వివరాలు	ఛత్తీస్‌ఘడ్
5.	ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల ఇన్‌స్టాల్‌చేసిన సామర్థ్యం	అకలేతార రైల్వే స్టేషన్ నుండి కెఎస్‌కె మహానది పవర్ ప్లాంట్ వరకు రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్
6.	గత చివరి సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం& విలువ	INR 151.82 Crores
7.	ఉద్యోగులు/ కార్మికుల సంఖ్య	3
8.	రెండు సంవత్సరాల చివరిగా అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికలు (షెడ్యూళ్లతో)సహా మరిన్ని వివరాలు, రుణదారుల జాబితా, ప్రక్రియ యొక్క తదుపరి ఈవెంట్లకు సంబంధిత తేదీ ఇక్కడ లభించును.	తదుపరి వివరాలను అభ్యర్థనపై రిజొల్యూషన్ ప్రొఫెషనల్ నుండి పొందవచ్చును E-mail – ip.rcripl@ibcprofessionalsolutions.com
9.	కోడ్‌లోని సెక్షన్ 25(2) (హెచ్) క్రింద రిజొల్యూషన్ దరఖాస్తులకు అర్హత ఇక్కడ లభించును	అర్హతగల రిజొల్యూషన్ దరఖాస్తులను తేది.24 ఆగస్టు, 2021నాటి వివరణాత్మక ఆసక్తి వ్యక్తీకరణలో ఆహ్వానం అనుసరించి గుర్తించారు ఇక్కడ లభించును – https://rcrinfra.co.in/
10.	ఆసక్తి వ్యక్తీకరణకు స్వీకరణకు చివరి తేది	చివరి తేది 8 సెప్టెంబర్, 2021 తదుపరి ఎలాంటి పొడగింపులు లేవు
11.	నిర్ణీత రిజొల్యూషన్ దరఖాస్తుదారుల ప్రొవిజనల్ జాబితా జారీ తేది	13 సెప్టెంబర్, 2021న జారీచేయబడినది
12.	ప్రొవిజనల్ లిస్ట్ అభ్యంతరాలను సమర్పించుటకు చివరి తేది	18 సెప్టెంబర్, 2021
13.	ఇఓఐ సమర్పించుటకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి	ip.rcripl@ibcprofessionalsolutions.com
14.	రిజొల్యూషన్ ప్లాన్స్ సమర్పించుటకు చివరి తేది	12 మే, 2023 (ఇటీవలి 12 ఏప్రిల్, 2023 తేది నుండి పొడగించబడినది) (అనుమతించదగిన పొడగింపులకు లోబడి)
15.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌కు రిజొల్యూషన్ ప్లాన్ సమర్పించు విధానం	ఫారం-జి తేది.24.08.2021ను అనుసరించి నిర్ణీత రిజొల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితాలో పేరు గుర్తించబడిన అర్హ రిజొల్యూషన్ దరఖాస్తుదారులకు మాత్రమే రిజొల్యూషన్ ప్లాన్ (ఆర్ఎఫ్ ఆర్పీ) కొరకు అభ్యర్థనలో ఇచ్చిన విధానంలో రిజొల్యూషన్ ప్లాన్‌ను సమర్పించాలి.

రాయిగఢ్ చంపా రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున
సం/-
వి. వెంకటాచలం
రిజొల్యూషన్ ప్రొఫెషనల్
Reg No.: IBBI/IPA-002/IP-N00267/2017-18/10780
రిజిస్టర్డు చిరునామా: నెం. 12-13-205, స్ట్రీట్ నెం.2, తార్నాక, సికింద్రాబాద్-500017
తేది: 13-04-2023
ప్రదేశం: హైదరాబాద్

అమెరికా 20 ఏండ్లలో చెయ్యలేని పనిని

తాలిబన్లు ఒకే ఒక్క సంవత్సరంలో చేశారు!

ప్రపంచ గమనం

నెల్లూరు నరసింహారావు



మాదక ద్రవ్యాల తయారీలో ఉపయోగించే గంజాయి సాగును తాలిబన్లు నిషేధించి దాదాపు ఒక సంవత్సరం అవుతోంది. దీని ప్రభావం ప్రపంచ మాదక ద్రవ్య మార్కెట్లపై తీవ్రంగా ఉండబోతోంది. దీనితో అనేక దేశాలకు మాదక ద్రవ్యాల నుంచి ఉపశమనాన్ని కాకుండా వాటి వినియోగానికి సంబంధించిన సంక్షోభం మరింతగా తీవ్రతరం అవనుంది. ప్రపంచ మార్కెట్‌లో అఫ్ఘాన్ గంజాయి ఆధారిత హెరాయిన్ అందుబాటులో లేకపోతే ఫెంటానిల్ అనే సింథటిక్ మాదక ద్రవ్య వినియోగం పెరుగుతుంది. పర్యవసానంగా అమెరికా, పశ్చిమ దేశాలతోపాటు అనేక దేశాలలో డ్రగ్ ఓవర్ డోస్ మరణాలు విపరీతంగా పెరుగుతాయి. ఫెంటానిల్ అమెరికా ఆరోగ్య వ్యవస్థలోని మెడికల్ ప్రిస్కిప్షన్ల ద్వారా చైనా, మెక్సికో దేశాల నుంచి దిగుమతి అవుతోంది.

అమెరికా అఫ్ఘానిస్తాన్‌పై "టెర్రరిజంపై ప్రపంచ యుద్ధం" అని ప్రకటించిన కాలం (2001) లో అమెరికా తదితర దేశాలలో హెరాయిన్ ఓవర్ డోస్ కేసులు బాగా పెరిగాయి. అఫ్ఘానిస్తాన్ ప్రభుత్వాలపైనా అమెరికాకు పూర్తి నియంత్రణ ఉన్నప్పటికీ ఆ దేశంలో మాదక ద్రవ్య సంబంధిత ఉత్పత్తుల సాగును గానీ, వాటి ఎగుమతులను గానీ నియంత్రించలేకపోయింది. నిజానికి అవి అమెరికా కనుసన్నల్లో పెరిగాయి.

అంతర్జాతీయ మాదక ద్రవ్య నియంత్రణ వ్యవహారాల సహాయ కార్యదర్శిగా వున్న రాబర్ట్ చార్లెస్ 2004 ఫిబ్రవరిలో అమెరికా కాంగ్రెస్‌కి "మాదక ద్రవ్య టెర్రరిజం"ను ప్రతిఘటించటానికి ఉద్దేశింపబడిన నూతన విధానాన్ని వివరించాడు. పది సంవత్సరా లలో అమెరికా మద్దతుతో అఫ్ఘాన్ ప్రభుత్వం మాదక ద్రవ్య సాగును నిర్మూలిస్తుందని ఆయన చెప్పాడు. అమెరికా గూఢచార సంస్థ సిఐఏ మద్దతుతో మాదక ద్రవ్యాలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని ఆదేశించారు. కానీ వాస్తవం మరోలా ఉంది. అఫ్ఘానిస్తాన్ లో 1991 నుంచి సిఐఏ "మాదక ద్రవ్య వ్యాపారం లో మునిగి తేలుతోంది" అని అమెరికా న్యాయ శాఖ తన విధానపత్రంలో ఆరోపించింది. సిఐఏ రహస్య కార్యకలాపాలతో మాదక ద్రవ్యాల స్వయం సమృద్ధి జోన్‌గా వున్న దక్షిణ ఆసియా ప్రపంచ మార్కెట్‌కు హెరాయిన్ ప్రధాన సరఫరాదారుగా మారింది. మాదక ద్రవ్యాలతో పాటుగా ఇస్లామిస్టు జిహాదీ టెర్రరిస్టు భావజాలాన్ని ప్రపంచ వ్యాప్తం చేసిన అదృశ్య శక్తి సిఐఏ నే.

మాదక ద్రవ్య సాగును, ఉత్పత్తిని నియంత్రించాలనే ఆసక్తి అమెరికాకు, దాని నాటో మిత్ర దేశాలకు లేదనేది సుస్పష్టం. ఈ దేశాలు తిరుగుబాటును అణచివేసే పేరుతో మాదక ద్రవ్య సాగును, ఉత్పత్తిని సంరక్షిస్తున్నాయి. నిజానికి 2001లో అమెరికా అఫ్ఘానిస్తాన్‌ను దురాక్రమించటానికి ముందే తాలిబన్లు మాదక ద్రవ్య సాగును అరికట్టాలని ప్రయత్నించారు. ఒకవైపు మాదక ద్రవ్యాల వ్యాపారంతో విదేశాల్లోని కీలుబొమ్మ ప్రభుత్వాలను అవినీతిలోకి దించుతూ మరోవైపు (నికరాగ్వా, హైతీల నుంచి ఆగ్నేయాసియా, ఇండోచైనావంటి దేశాలదాకా) అటువంటి వ్యాపారంతో ఏమాత్రం సంబంధంలేని ప్రతిపక్ష పార్టీలు మాదక ద్రవ్య వ్యాపారం చేస్తున్నాయని ఆరోపించిన చరిత్ర సిఐఏకుంది.

వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురో కొలంబియాలో ఫార్క్ పేరుతో సాయుధ పోరాటం చేసిన విప్లవకారులతో మిలాఖత్ అయి కొకైన్ అనే మాదక ద్రవ్యాన్ని ఉత్పత్తి చేస్తున్నాడని అమెరికా ఆరోపించింది. నిజానికి 2022లో వామపక్ష అభ్యర్థి అధ్యక్షుడిగా ఎన్నుకోబడేదాకా కొలంబియాలోని నియంతృత్వ ప్రభుత్వానికి ఎటువంటి షరతులు లేకుండా అమెరికా మద్దతు పలికింది. అటువంటి నియంతృత్వ ప్రభుత్వ కనుసన్నల్లో మాదక ద్రవ్యాల వ్యాపారం అనేక సంవత్సరాలు నిరాటంకంగా జరిగింది.


ఆ విధంగా చారిత్రకంగా మాదక ద్రవ్య వ్యాపారాన్ని నియంత్రించటంలోగానీ, వినియోగాన్ని తగ్గించటంలో గానీ అమెరికా నిజాయితీగా వ్యవహరించలేదనేది సుస్పష్టం. అంతిమంగా మాదక ద్రవ్యాల నియంత్రణపై అమెరికన్లు అనుసరించిన అవకాశవాద విధానం విఫలమైన తరువాత తాలిబన్లు తమ దేశంలో మాదక ద్రవ్యాలకు ముడి సరుకైన గంజాయి సాగును విజయవంతంగా నియంత్రించగలిగారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు & భవనముల శాఖ
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నం.01/2023-24, తేది: 11.04.2023.
ఆర్& బి డివిజన్, ఖమ్మం పరిధిలో మన ఊరు-మన బడి, మన బస్తీ-మన బడి కార్యక్రమం (డిపాజిట్ పని) క్రింద 1 నం. పని, 2బిహెచ్‌కె మౌళికసదుపాయాల పని 1నం. మరియు ఇతర్ పని 1నం. కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరుదారులు టెండరు షెడ్యూల్సును https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. చివరి తేది 18.04.2023. తదుపరి వివరాలను 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ వద్ద చూడవచ్చును. ఫోన్ నం. 9440818085
కార్యనిర్వాహక ఇంజనీర్
(ఆర్& బి) డివిజన్: ఖమ్మం
DIPR. R.O.No.75-DP/CL/ADVT/1/2023-24

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు& భవనముల శాఖ
నిజామాబాద్ సర్కిల్, నిజామాబాద్
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నం.136-142/2022-23, తేది:10.04.2023.
ఆధారంగా '7' భవన పనుల కొరకు టెండర్లు కోరబడుచున్నవి.
టెండరుదారులు టెండరు షెడ్యూల్సు మరియు తదుపరి వివరాలను https://tender.telangana.gov.in నుండి 18.04.2023 సా॥ 5.00గం.ల తరువాత నుండి కార్యనిర్వాహక ఇంజనీర్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్లు స్వీకరించుటకు చివరి తేది 02.05.2023న లేదా ముందుగా సా.5.00గం.ల వరకు.
పర్యవేక్షక ఇంజనీర్,
(ఆర్& బి) డివిజన్: నిజామాబాద్.
DIPR. R.O.No.79-DP/CL/ADVT/1/2023-24

తెలంగాణ ప్రభుత్వం
శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానము - పాలెం
బిజ్నపల్లి మండలం- నాగర్ కర్నూల్ జిల్లా.
నెం09/ఎస్‌విఎస్‌డి/2023. తేది: 05.04.2023
కళ్యాణ మండపం & గదుల కిరాయి నిర్వహణ హక్కు మరియు భూముల కౌలు - బహిరంగ వేలములు
ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది, దేవస్థాన కళ్యాణమండపం & గదులు (12 కిరాయిల నిర్వహణ తేది: 10.05.2023 నుండి 09.05.2024 వరకు ఒక సం॥నకు లైసెన్సు హక్కు & భూముల కౌలు హక్కు తేది: 01.05.2023 నుండి 30.04.2025 రెండు సం॥ల గురించి తేది: 17.04.2023 సోమవారం ఉదయం గం.10.00 లకు బహిరంగ వేలంలు దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించబడుచున్నది. ఆసక్తిగలవారు ముందుగా రూ. 50,000/-లు డి.డి./ నగదును & రూ.20,000/- డిపాజిట్ చెల్లించి పాల్గొన వలసినదిగా కోరనైనది. వివరములకు మొబైల్ నెం. 8978769883/8464990776 సంప్రదించగలరు.
DIPR. R.O.No.322-PP/CL/ADVT/1/2023-24 చైర్మన్ & ధర్మకర్తలమండలి సం/- కార్యనిర్వహణాధికారి

తిరిగి రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిగా ట్రంప్!



డొనాల్డ్ ట్రంప్ తన బిజినెస్ అకౌంట్లను 34సార్లు తారుమారు చేశాడనే ఆరోపణలపై న్యూయార్క్ అటార్నీ జనరల్ అల్విన్ బ్రాగ్ అభిశంసించిన తరువాత బుధవారంనాడు ఫ్లోరిడా రాష్ట్రంలోని పామ్ బీచ్‌లోవున్న మార్ ఏ లాగో రిసార్ట్‌లో 25 నిముషాలపాటు ప్రసంగించి నాటకీయంగా అమెరికా రాజకీయాలలో కేంద్రకంగా మారాడు. గత కొంత కాలంగా ఎవరూ పట్టించుకోని ట్రంప్ ఇలా రాజకీయాలలో కేంద్రకంగా మారటానికి కారణం ఒక అధికారి తీసుకున్న అనాలోచిత నిర్ణయమే. ఇటువంటి ఉదాహరణ ఇటీవలి అమెరికా చరిత్రలో మనకు కనపడదు. ట్రంప్ ఉపన్యాసం ఆసాంతం అత్యంత అద్భుతంగా సాగింది. ఆయన ఇలా అన్నాడు:

మన దేశం పని అయిపోయింది. అవినీతి, నేర ప్రవర్తనతో దేశం బలహీనపడింది. ఇలా బలహీనపడిన దేశం మూర్ఖంగాను, అత్యంత ప్రమాదకరంగాను, అనవసరంగాను, స్వీయ వినాశకరమైన యుద్ధాన్ని ఉక్రెయిన్‌లో ప్రోత్సహిస్తోంది. అమెరికా క్షీణిస్తున్న దేశం. ఇది ఒక విఫల రాజ్యంగా మారింది.

తాను మాత్రమే అమెరికాను ఈ దుస్థితి నుంచి కాపాడగలనని ఆయన అన్నాడు. ప్రస్తుత అమెరికా దుస్థితికి కారణభూతమైన డెమోక్రాట్లు, ఎఫ్ బి ఐ, న్యాయ శాఖ, జార్జి సొరోస్, ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి శక్తులు కుమ్మక్కై, కుట్రపూరితంగా తనను తిరిగి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నుకోబడకుండా చూస్తున్నారని ఆయన ఆరోపించాడు. ఈ వారంలో నిర్వహించిన సర్వేల ప్రకారం రిపబ్లికన్ పార్టీ నుంచి అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడుతున్న మిగిలిన అభ్యర్థులకంటే ట్రంప్ చాలా ముందున్నాడు.

రాబోయే సంవత్సరంలో అమెరికా అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికైనా గత దశాబ్దాలుగా క్షీణిస్తున్న అమెరికా ప్రాబల్యాన్ని తిరిగి బలోపేతం చెయ్యటం అంత తేలికకాదు. ట్రంప్ దాడికి గురౌతున్న అమెరికా లిబరల్ ప్రజాస్వామ్యంలోని వ్యవస్థలు సుదీర్ఘ అధ్యక్ష ఎన్నికల ప్రచార కాలక్రమంలో మరింతగా బలహీనపడతాయి. అమెరికన్ సమాజం మరింతగా చీలిపోతుంది. డోనాల్డ్ ట్రంప్ పేర్కొన్నట్టు అమెరికా "క్షీణిస్తున్న దేశం". అయితే "అమెరికా క్షీణతను నిర్ద్వందంగా, సుస్పష్టంగా ప్రతిబింబిస్తున్నది తానే" అనే విషయాన్ని ట్రంప్ గ్రహించినట్టు లేదు!

ఫారం A
బహిరంగ ప్రకటన
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 6 క్రింద)
క్రిష్ణ ప్రీమియం కేర్ సర్వీసెస్ ఎల్ఎల్‌పి యొక్క రుణధాతలు శ్రద్ధ వహించుట కొరకు

సంబంధిత వివరాలు		
1.	కార్పొరేట్ డెటార్ పేరు	క్రిష్ణ ప్రీమియం కేర్ సర్వీసెస్ ఎల్ఎల్‌పి
2.	కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌కార్పొరేషన్ తేది	28.01.2016
3.	ఇన్‌కార్పొరేటెడ్ చేసిన/ రిజిస్టర్డుచేసిన కార్పొరేట్ డెటార్ క్రింది అధారిటీ	లిమిటెడ్ లయబిలిటీ పార్ట్‌నర్‌షిప్ చట్టం, 2008 (లిమిటెడ్ లయబిలిటీ పార్ట్‌నర్‌షిప్ (సవరణ)చట్టం, 2021చే సవరించినది)
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు నెం./ లిమిటెడ్ లియబిలిటీ గుర్తింపు నెంబరు	AAF-5769
5.	కార్పొరేట్ డెటార్ యొక్క రిజిస్టర్డు ఆఫీసు మరియు ప్రిన్సిపల్ ఆఫీసు (ఏదేనిఉన్నచో) చిరునామా	ఇ.నెం. 1-18/1, ప్రభాకర్‌నగర్ కాలనీ, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500060
6.	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేది	10.04.2023
7.	ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రక్రియ ముగింపు అంచనా తేది	06.10.2023
8.	ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	భోగ రామ్ నారాయణ Reg. No: IBBI/IPA-003/IPA/CAIN0401/2022-2023/14095
9.	బోర్డుతో నమోదుచేసుకొన్నట్లు ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	భోగ రామ్ నారాయణ, విల్లా నెం.68, మై హోమ్ అంకుర, తెల్లాపూర్ (గ్రా), ఆర్‌సి పురం (మం), సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-502032. E-mail: rammboga@gmail.com
10.	ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపుల కొరకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	ఏ-710 ఉషా ఎన్‌క్లేవ్, నవోదయ కాలనీ, శ్రీనగర్ కాలనీ ఎక్స్‌టెన్షన్, యెల్లారెడ్డిగూడ, సత్యసాయి నిగమాగమం దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500073 E-mail: krishnapremiumcareirp@gmail.com
11.	క్లెయింలు దాఖలు చేయుటకు చివరి తేది	25.04.2023
12.	ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌చే నిర్ధారించిన సెక్షన్ 21లోని సబ్-సెక్షన్ (6ఎ) యొక్క నిబంధన (బి)లో క్రెడిటార్లతరగతులు, ఏదైనా ఉన్నచో	వర్తించదు
13.	తరగతిలోని క్రెడిటర్స్ యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించుటకు గుర్తించిన ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ యొక్క పేర్లు (ప్రతి తరగతికి మూడు పేర్లు)	వర్తించదు
14.	(ఎ) సంబంధిత ఫారాలు మరియు (బి) అధీకృత ప్రతినిధుల వివరములు ఇక్కడ లభించును.	Web link: https://ibbi.gov.in/downloadform.html భౌతిక చిరునామా: పై కాలమ్ నెం. 10లో ఇచ్చినట్లుగా


ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా 10.04.2023న మెసర్స్ క్రిష్ణ ప్రీమియం కేర్ సర్వీసెస్ ఎల్ఎల్‌పి యొక్క కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనదిగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ఆదేశించింది.
మెసర్స్ క్రిష్ణ ప్రీమియం కేర్ సర్వీసెస్ ఎల్ఎల్‌పి యొక్క క్రెడిటర్లను రుజువులతో వారి క్లెయింలను 25-04-2023న లేదా ముందుగా ఎంట్రీ నెం.10లో పేర్కొన్న చిరునామాలో ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌కు దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది.
ఫైనాన్సియల్ క్రెడిటర్లు రుజువులతో వారిక్లెయింలను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే దాఖలుచేయాలి. అందరు ఇతర క్రెడిటర్లు రుజువులతోవారి క్లెయింలను నేరుగా, పోస్టుద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానంద్వారా దాఖలుచేయాలి.
ఎంట్రీ నెం.12 ఎదురుగా పేర్కొన్న లిస్ట్‌చేసినట్లుగా తరగతికి చెందిన ఫైనాన్షియల్ క్రెడిటర్, ఫారం సిఎ-లో తరగతి (వర్తించు) యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించడానికి ఎంట్రీ నెం.13కు ఎదురుగా లిస్ట్‌చేసిన ముగ్గురు ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ నుండి అధీకృత ప్రతినిధి యొక్క ఎంపికను సూచిస్తుంది.
తప్పుడు లేదా తప్పుదోవపట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి.
ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారి పేరు& సంతకం
భోగ రామ్ నారాయణ
ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్
మెసర్స్ క్రిష్ణ ప్రీమియం కేర్ సర్వీసెస్ ఎల్ఎల్‌పి
తేది: 14-04-2023
ప్రదేశం: హైదరాబాద్

ఫారం జి
కెఎస్‌కె వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు
ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానంలో మార్పులు
(ఫారం జి తేది.23.08.2021తో అనుసరించి చదవగలరు)
ఛత్తీస్‌ఘఢ్ వద్ద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రీలో ఆపరేటింగ్
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డు ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 36ఏ (1) క్రింద)

సంబంధిత వివరాలు		
1.	కార్పొరేట్ డెటార్ పేరు PAN/ CIN/ LLP నెం.తోసహా	కెఎస్‌కె వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ PAN: AADCK6247P CIN: U41000TG2009PTC062890
2.	రిజిస్టర్డు ఆఫీసు చిరునామా	8-1-293/82/ఎ/431/ఎ, రోడ్ నెం.22, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033
3.	వెబ్‌సైట్ యొక్క యూఆర్ఎల్	https://kskwater.co.in/
4.	స్థిర ఆస్తులు మెజారిటీ ఉన్న స్థలం వివరాలు	ఛత్తీస్‌ఘడ్
5.	ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల ఇన్‌స్టాల్‌చేసిన సామర్థ్యం	1. పంపింగ్ స్టేషన్ (1 ఆపరేషనల్, 2 ఇంకా కమీషన్ కాలేదు) 2. వారియన్, ఛత్తీస్‌ఘడ్‌లో బసంత్‌పూర్ నుండి కెఎస్‌కె మహానది పవర్ ప్లాంట్ వరకు పైప్‌లైన్ ప్రారంభం యొక్క 60 కిమీ.లు
6.	గత చివరి సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం& విలువ	INR 134.34 Crores
7.	ఉద్యోగులు/ కార్మికుల సంఖ్య	6
8.	రెండు సంవత్సరాల చివరిగా అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికలు (షెడ్యూళ్లతో)సహా మరిన్ని వివరాలు, రుణదాతల జాబితా, ప్రక్రియ యొక్క తదుపరి ఈవెంట్లకు సంబంధిత తేది ఇక్కడ లభించును.	తదుపరి వివరాలను అభ్యర్థనపై రిజొల్యూషన్ ప్రొఫెషనల్ నుండి పొందవచ్చును ఇ-మెయిల్: – ip.kskwipl@ibcprofessionalsolutions.com
9.	కోడ్‌లోని సెక్షన్ 25(2) (హెచ్) క్రింద రిజొల్యూషన్ దరఖాస్తులకు అర్హత ఇక్కడ లభించును	అర్హతగల రిజొల్యూషన్ దరఖాస్తులను తేది.23 ఆగస్టు, 2021నాటి వివరణాత్మక ఆసక్తి వ్యక్తీకరణలో ఆహ్వానం అనుసరించి గుర్తించారు ఇక్కడ లభించును - https://kskwater.co.in/
10.	ఆసక్తి వ్యక్తీకరణకు స్వీకరణకు చివరి తేది	చివరి తేది 7 సెప్టెంబర్, 2021 తదుపరి ఎలాంటి పొడగింపులు లేవు
11.	నిర్ణీత రిజొల్యూషన్ దరఖాస్తుదారుల ప్రొవిజనల్ జాబితా జారీ తేది	13 సెప్టెంబర్, 2021న జారీచేయబడినది
12.	ప్రొవిజనల్ లిస్ట్ అభ్యంతరాలను సమర్పించుటకు చివరి తేది	18 సెప్టెంబర్, 2021
13.	ఇఓఐ సమర్పించుటకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి	ip.kskwipl@ibcprofessionalsolutions.com
14.	రిజొల్యూషన్ ప్లాన్స్ సమర్పించుటకు చివరి తేది	15 మే, 2023 (ఇటీవలి 15 ఏప్రిల్, 2023 తేది నుండి పొడగించబడినది) (అనుమతించదగిన పొడగింపులకు లోబడి)
15.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌కు రిజొల్యూషన్ ప్లాన్ సమర్పించు విధానం	ఫారం-జి తేది.23.08.2021ను అనుసరించి నిర్ణీత రిజొల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితాలో పేరు గుర్తించబడిన అర్హ రిజొల్యూషన్ దరఖాస్తుదారులకు మాత్రమే రిజొల్యూషన్ ప్లాన్ (ఆర్ఎఫ్ ఆర్పీ) కొరకు అభ్యర్థనలో ఇచ్చిన విధానంలో రిజొల్యూషన్ ప్లాన్‌ను సమర్పించాలి.

కెఎస్‌కె వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున
సం/-
వి. వెంకటాచలం
రిజొల్యూషన్ ప్రొఫెషనల్
Reg No.: IBBI/IPA-002/IP-N00267/2017-18/10780
రిజిస్టర్డు చిరునామా: నెం. 12-13-205, స్ట్రీట్ నెం.2, తార్నాక, సికింద్రాబాద్-500017
తేది: 14-04-2023
ప్రదేశం: హైదరాబాద్

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
శుక్రవారం 14-4-2023 సమగ్ర తెలుగు దినపత్రిక www.navatelangana.com
సంపుటి : 9 సంచిక : 45 | Published from Karimnagar , Rangareddy, Hyderabad, Khammam | 10 పేజీలు వెల:



విద్యాలయాల అప్పులు

మోడీ సర్కారు తీరుపై విద్యావేత్తలు, నిపుణులు ఆగ్రహం


విద్యార్థులకు తిప్పలు

- ఫీజుల పెంపుతో స్టూడెంట్స్ నుంచి పిండుడే
- ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ స్టూడెంట్స్‌కు ఇబ్బందులు

మోడీ పాలనలో దేశంలోని ప్రభుత్వ యూనివర్సిటీలు, ఉన్నత విద్యాసంస్థల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. సరిపడ సిబ్బంది లేక ఇప్పటికే కఠిన పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఫలితంగా.. స్టూడెంట్స్ తీవ్రంగా నష్టపోతున్నారు. వారు చదువుపై దృష్టి పెట్టలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితులకు తోడు సదరు విద్యాసంస్థలు వివిధ అవసరాల కోసం తీసుకునే రుణాలు కూడా అందులో చదువుకునే విద్యార్థుల మెడకే చుట్టుకుంటున్నాయి. ఈ రుణాలను తీర్చడానికే విద్యాసంస్థలు ఫీజులను పెంచుతున్నాయి. దీంతో రుణభారం ఫీజుల రూపంలో విద్యార్థుల పైనే పడుతున్నదని విద్యావేత్తలు, నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు.



న్యూఢిల్లీ : హయ్యర్ ఎడ్యుకేషన్ ఫైనాన్సింగ్ ఏజెన్సీ (హెచ్ఈఎఫ్ఏ) 2017లో కొత్తగా ఏర్పాటు చేశారు. కెనరా బ్యాంకు, విద్యా మంత్రిత్వ శాఖ జాయింట్ వెంచర్ ఇది. ఇందులో కెనరా బ్యాంకు వాటా 90.91 శాతం కాగా.. విద్యా మంత్రిత్వ శాఖది 9.09శాతంగా ఉన్నది. అదే ఏడాది దేశంలోనే ప్రతిష్టాత్మక విద్యా సంస్థ ఐఐటీ బాంబే హెచ్ఈఎఫ్ఏ నుంచి రూ. 520 కోట్లను రుణంగా తీసుకున్నది. అయితే, సదరు విద్యాసంస్థ విద్యార్థుల చదువులకు, హాస్టళ్లకు అయ్యే ఫీజులను భారీగా పెంచింది. ఉదాహరణకు.. ఎంటెక్ కోర్సు ఫీజులను (హాస్టల్ మరియు ఇతర ఫీజులు) సెమిస్టర్‌కు రూ. 19 వేల నుంచి రూ. 26,450 కి పెంచింది. ఈ పెరుగుదల దాదాపు 40 శాతం. అలాగే, రాబోయే ఎంటెక్ విద్యార్థుల ఫీజులనురూ. 32,450కి పెంచింది. ఈ పెరుగుదల ఏకంగా 70 శాతంగా ఉన్నది. అదే విధంగా పీహెచ్‌డీ రెండో సంవత్సరం విద్యార్థుల సెమిస్టర్ ఫీజును రూ. 16,500 నుంచి రూ.23,950కి పెంచింది. ఈ పెరుగుదల 40 శాతం కంటే ఎక్కువే.. పీహెచ్‌డీ మొదటి సంవత్సరం విద్యార్థుల ఫీజును 60 శాతం కంటే పైకి పెంచడం గమనార్హం. అయితే, ఫీజుల పెంపుపై యాజమాన్యం తీసుకున్న నిర్ణయం విద్యార్థుల్లో తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించింది. దీంతో అది కాస్తా, నిరసనలు ఆందోళనలకు దారి తీసింది. పెంచిన ఫీజులకు వ్యతిరేకంగా గతేడాది జులైలో విద్యార్థులు ఐఐటీ బాంబేలో నిరసనలకు దిగారు. ఫీజులు తగ్గించాలంటూ ఉత్తరాలు రాశారు. ప్లకార్డులు, ...5లో



బీజేపీ వ్యతిరేక ఓట్లు చీలకూడదు



లౌకిక, ప్రత్యామ్నాయం కోసం చర్చలు

- ఎన్నికల తరువాత ప్రభుత్వ ఏర్పాటుకు కూటమి : ఏచూరి
- ఏచూరి, డి.రాజాతో నితీశ్ భేటీ

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాట్లు జరగాలనీ, ఎన్నికల తరువాతే ప్రభుత్వ ఏర్పాటుకు కూటమి ఏర్పడుతుందని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి స్పష్టం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే ధ్యేయమని ...5లో



అంబేద్కర్ వారసత్వాన్ని

కబ్జా కానివ్వం

రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత కార్మికవర్గానిదే

- సామాజిక న్యాయ సాధనకు సమైక్య పోరాటాలు
- జాతీయోద్యమ నినాదాలే మౌలికాంశాలు
- 'అంబేద్కర్-రాజ్యాంగం-సామాజిక న్యాయం' సెమినార్‌లో బీవీ.రాఘవులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

'రాజ్యాంగం ఉంటేనే కార్మికులకు హక్కులు ఉంటాయి. రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత కార్మికవర్గంపై ఉంది. సామాజిక న్యాయ సాధనకు సమైఖ్య పోరాటాలు నిర్వహించాలి. అంబేద్కర్ వారసులం మేమే అంటూ బీజేపీ-ఆర్ఎస్ఎస్ శక్తులు ప్రచారం చేస్తున్నాయి. ఎట్టి పరిస్థితిల్లోనూ అంబేద్కర్ వారసత్వాన్ని కబ్జా కానివ్వం. ఆయన వారసత్వాన్ని కార్మికులు పుణికిపుచ్చుకోవాలి. రాజ్యాంగంలో మౌలిక అంశాలను ప్రతిపాదించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుంది' అనిసీఐటీయూ ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బీవీ.రాఘవులు అన్నారు. అంతకుముందు లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి సీఐటీయూ రాష్ట్ర నాయకులు పూలమాలలేసి నివాళలర్పించారు. అక్కడి నుంచి బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వరకు 'వాక్ ఫర్ సోషల్ జస్టిస్' పేరుతో 10కే రన్ నిర్వహించారు. అనంతరం కార్మికోద్యమ నిర్మాత బీటీ రణదివే వర్ధంతి సందర్భంగా ఈనెల 6 నుంచి అంబేద్కర్ జయంతి అయిన 14 వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ వారోత్సవాలను నిర్వహించాలని ...2లో

విశ్వమానవుడు

అంబేద్కర్

అసమానతలు లేని సమాజం కోసం తపించిన మహోన్నతుడు

- దురాచారాలను ఎదురొడ్డిన ధీరోదాత్తుడు : సీఎం


(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్


జీవితంలో ఎన్ని ఆటంకాలెదురైనా ఆత్మన్యూనతకు, దుర్బలత్వానికి గురికాకుండా గొప్ప ఆలోచనలతో గెలుపు శిఖరాలను చేరుకున్న విశ్వమానవుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కొనియాడారు. అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం పరితపించిన మహోన్నతుడు అని ప్రశంసించారు. అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని సీఎం ఒక ప్రకటన విడుదల చేశారు. సమాజంలో నెలకొన్న అజ్ఞానాంధకారాలను చీల్చుకుంటూ జ్ఞానపు వెలుగులు విరజిమ్మిన ప్రపంచ మేధావి ఆయన అని ప్రశంసించారు. కష్టంతో కూడుకున్న ఎంతటి సుదీర్ఘ ప్రయాణమైనా చిత్తశుద్ధి, పట్టుదలతో కొనసాగిస్తే గమ్యాన్ని చేరుకోవడం ...5లో

నింగినంటిన స్మరణం

భారతరత్నావిష్కరణం

దేశంలోనే పెద్ద విగ్రహం

- ఎత్తు 125 అడుగులు,45 అడుగుల వెడల్పు
- నేడే ఆవిష్కరణ
- సర్వాంగ సుందరంగా స్మృతి వనం
- స్ఫూర్తిదాయక సన్నివేశం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ..ఈ పేరు తెలియని వారుండరు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాత. అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు. మనువాద ప్రమాదాన్ని ఆ నాడే గుర్తించి ..దాని ప్రతుల్ని దగ్ధం చేసిన దార్శనీకుడు. ఆ మహానీయుని ఆశయాలకు, ఆయన అందించిన రాజ్యాంగ విలువలకు విఘాతం ఏర్పడిన నేటి పరిస్థితుల్లో అంబేద్కర్ భావజాలానికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఈ విగ్రహావిష్కరణ ఒక స్ఫూర్తిదాయకమైన సందర్భం...5లో

మధ్యాహ్నం 2.30గంటలకు విగ్రహావిష్కరణ

డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన మనవడు ప్రకాశ్ అంబేద్కర్ హైదరాబాద్ చేరుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు సీఎం కేసీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు.. ఈ కార్యక్రమంలో శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీలు,మంత్రులు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మెన్లు, జడ్పీ చైర్మెన్లు, నగర మేయర్, ఉన్నతాధికారులు పాల్గొంటారు. సభావేదికపై నుంచి సీఎం కేసీఆర్, ప్రకాశ్ అంబేద్కర్, కొప్పుల ఈశ్వర్ ప్రసంగించనున్నారు.





సంక్షోభంలో సమాజం..

అంబేద్కర్ లక్ష్యాలను అర్థం చేసుకోవాలి

- ఇప్పటికే మనుస్మృతి విధానాలు యూపీలో అమలు : నవతెలంగాణ ఇంటర్వ్యూలో ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి

'కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ విధానాల ఫలితంగా సమాజం సంక్షోభంలో కూరుకుపోయింది. సరిగ్గా ఇలాంటి సమయంలోనే అంబేద్కర్ యాదికొస్తడు.. అందుకే ఇప్పుడు ఏ నోట విన్నా, అంబేద్కరే.. నేడు ఆయన ఆశయాలకు పాలకులు నుంచే ప్రమాదాలు పొంచి ఉన్న నేపథ్యంలో రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి, ప్రజాస్వామ్యాన్ని బతికించుకోవాలన్న నినాదాల ప్రాముఖ్యత పెరుగుతున్నది..' అని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి వివరించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నవతెలంగాణ ప్రతినిధి ఎస్ వెంకన్నకు ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులోని ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే...

ములాఖాత్

అంబేద్కర్ ఆశించిన సమాజం ఏంటి? ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ ఆచరణ అందుకు అనుగుణంగా ఉందా?

సమాజం సంక్షోభంలో ఉన్నప్పుడు.. ముందే ప్రమాదాన్ని పసిగట్టి, పరిష్కారం చూపించిన వారిని సహజంగానే ప్రజలు గుర్తుపెట్టుకుంటారు. అదే ఇప్పుడు అంబేద్కర్ విషయంలో జరుగుతున్నది. ఆయన అసమానతలు లేని సమాజం కోసం పరితపించిండు. అణగారిన తరగతుల అభ్యున్నతిని కోరుకున్నడు. ముఖ్యంగా అంటరాని తనం, వివక్షతకు వ్యతిరేకంగా జీవితాంతం పనిచేసిన దార్శనికుడు అంబేద్కర్.. అందుకే ఎప్పుడూ లేని విధంగా జేఎన్‌యూ విద్యార్థులు మొదలు..బాధిత మహిళలు, రైతులు, కార్మికులు, విద్యార్థుల వరకు సకల రంగాలు, సంఘాలు ఆయన్ను గుర్తుచేసుకుంటున్నాయి. అయితే ఆయన ఆశించిన విధంగా, నిర్దేశించిన దశ, దిశలో ప్రభుత్వాలు పాలించటం లేదు. రాజ్యాన్ని రక్షించాల్సిన ప్రభుత్వాలు..పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తున్నవి. సంస్థలను, వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నవి. "ఒక వర్గాన్ని ఇంకొక వర్గం పైకి ఉసిగొల్పే ధోరణి చాలా ప్రమాదకరం" అంటూ అంబేద్కర్ హెచ్చరించినట్టుగా ప్రస్తుతం దుర్భర పరిస్థితులు దేశంలో నెలకొని ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రజాస్వామిక హక్కుల కోసం, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటానికి సంఘటితం కావటమొక్కటే మార్గం.

ఇతర దేశాల రాజ్యాంగాల్లోంచి అక్కడ కొన్ని, ఇక్కడ కొన్ని అంశాలు పట్టుకొచ్చిన అతుకుల బొంత రాజ్యాంగమంటూ బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. దీన్ని, ఎలా చూడాలి?

భారత రాజ్యాంగం పట్ల బీజేపీ మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ 'బంచ్‌ఆఫ్ థాట్స్'లోనే రకరకాల ...5లో

సజీవుడు అంబేద్కర్!


సంపాదకీయం

ఆయన పుట్టి నూటాముప్పయి మూడేండ్లు, మరణించి ఏడు దశాబ్దాలు గడిచాయి. కానీ సామాజిక రంగంలోనూ, రాజకీయ రంగంలోనూ ఆయనింకా సజీవంగానే సంచరిస్తున్నాడు. ఈ దేశంలోని అశేష ప్రజానీకపు సమస్యలపై జీవిత పర్యంతమూ పనిచేసిన అమరుడాయన. జ్యోతిబాపూలే

> గత ఏడు దశాబ్దాలుగా అంబేద్కర్ తీవ్ర కృషి ఫలితంగా ఏర్పడిన రాజ్యాంగం ఇచ్చిన అవకాశాలతో, చదువునూ, విజ్ఞానాన్ని, బతుకు దెరువునూ కొంతలో కొంతయినా పొందిన బడుగులు నేడు ప్రశ్నించే స్థాయికి ఎదిగారు. అయితే అంబేద్కర్ ఆశించిన కుల నిర్మూలన లక్ష్యం ఇంకా చేరువకాలేదు. గత ఆరుదశాబ్దాలుగా రిజర్వేషన్లు అమలువుతున్నా దళితుల, ఆదివాసీల, వెనకబడిన తరగతుల సామాజిక పరిస్థితులు తగినంతగా మెరుగుపడలేదు.

లాంటి సామాజిక విప్లవకారుల అడుగుజాడలో మరింత వేగంగా అడుగులు వేసి, పీడితుల తాడితుల గుండెల్లో వెలుగుదీపమై నేటికీ నిలిచివున్నాడు బాబాసాహెబ్ అంబేద్కర్. నిజంగా అతనో గొప్ప మేధావి. న్యాయశాస్త్ర కోవిదుడు. భారతదేశం గర్వించదగిన నాయకుడు. మన రాజ్యాంగ రూపకల్పన చేసిన మార్గనిర్దేశకుడు.

చిన్నతనంలోనూ, చదువుకునే రోజుల్లోనూ అంబేద్కర్ అంటరానివారు అనుభవించే అవమానాలను తానూ అనుభవించాడు. ఆ అనుభవాలే ఆయనలో మరింత పట్టుదల పెంచాయి. కుల వ్యవస్థ నిర్మూలన కోసం నిరంతరం శ్రమింప జేశాయి. సాహు మహరాజ్ మొదలైనవారి సహకారంతో లండన్, కొలంబియాలలో ఆర్థిక, రాజకీయ, న్యాయశాస్త్రాలను అధ్యయనం చేసి మేధస్సుకు పదును పెట్టాడు. గాంధీజీ నాయకత్వంలో దేశంలో అంటరానితనం నిర్మూలన కోసం తీవ్రంగా కృషిచేసినప్పటికీ, ఆ సమస్యకు మూలమైన హిందూ చాతుర్వర్ణ వ్యవస్థ వర్ణాశ్రమ ధర్మాన్ని పవిత్రంగానే చూడటాన్ని అంబేద్కర్ వ్యతిరేకించాడు. 1927లోనే మనుస్మృతిని వేలాది మంది దళితుల సమక్షంలో దహనం చేశారు. అస్పృశ్యులలో చైతన్యాన్ని పెంపొందించి, వారిలో గల బానిస ప్రవృత్తిని నిర్మూలించేందుకు, మానవ హక్కుల కోసం, సమానత్వం కోసం వారు పోరాడేటట్లు నిర్విరామంగా కృషి చేశారు. ఛాందసవాదులను ధిక్కరించాడు. మహద్ చెరువులో నీరు తాగే హక్కు కోసం, దేవాలయ ప్రవేశం కోసం నాసిక్‌లో పోరాటానికి అంబేద్కర్ నాయకత్వం వహించాడు. గుడిలోకి ప్రవేశాన్ని, చెరువులో నీళ్లు తాగే స్వేచ్ఛనూ నిరాకరిస్తున్న హిందూమతంపై విశ్వాసాన్ని కోల్పోయాడు. 'మతబోధకులూ, మతావలంబకులు కేవలం దేవుడికి మనుష్యులకు ఉండే సంబంధాలను గురించి మాత్రమే ప్రస్తావిస్తారు. కానీ మనుష్యుల మధ్య ఉండవలసిన సంబంధాలను గురించి వారు చెప్పరు' అని నిలదీస్తాడు. హిందూ మతంలోని వివక్షతలను, మూఢ విశ్వాసాలను, అన్యాయా లను బహిరంగ పరచి ఎండగట్టారు. మనుధర్మ శాస్త్రాన్ని, మన రాజ్యాంగానికి మారుగా నేడు ప్రచారంలోకి తెస్తున్న హిందూత్వవాదుల కుటిల పన్నాగాలను అంబేద్కర్ స్ఫూర్తితో నేడు మనం తిప్పికొట్టాల్సివుంది.



ఇక రెండో విషయం నేటి పాలకులు ఆర్థికపరంగా, సామాజికపరంగా అంబేద్కర్ ఆలోచనలకు, రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. ఆనాడు అంబేద్కర్ 'రాష్ట్రాలు- మైనార్టీలు' అన్న రచనలో ఇలా చెబుతారు... "మౌలికమైన, కీలకమైన పరిశ్రమ లన్నింటినీ, ఇన్సూరెన్స్‌ను, సాగుకు అనుకూలంగా ఉన్న భూములను ప్రభుత్వం వశం చేసుకోవాలి. పేదరైతులకు, భూమిలేని వ్యవసాయ కార్మికులకు పంచాలి, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు నెలకొల్పాలి. సవర్ణ హిందువుల నుండి మైనార్టీలకు తగు రక్షణలను కల్పించాలని" కోరారు. అందువల్లనే ప్రముఖ దళిత మేధావి రావు సాహెబ్ కాస్బే అంబేద్కర్ గురించి చెబుతూ... 'ప్రపంచ చరిత్ర అంతా వర్గ సమాజ చరిత్రే. ఇందుకు ఇండియా మినహాయింపు ఏమీకాదు." అయితే "వర్గంలోనే కులం కూడా ఇమిడివున్నది" అని అంబేద్కర్ దేశంలోని వర్గ వ్యవస్థ మూలాన్ని గురించిన వివరణలో పేర్కొనడాన్ని కాస్బే వివరిస్తారు. అంటే బుద్ధుని "దుఃఖం" అన్నదానిని దోపిడీతో సమాన అర్థంగా భావించారు. మన దేశంలో గ్రామీణ ప్రాంతాలలోని అత్యధిక పేదలు, భూమిలేని వ్యవసాయ కార్మికులు, అస్పృశ్యకులాలుగానే ఉన్నారు. దోపిడీ పీడనకు గురవుతున్న వారూవారే. అందుకనే ఇప్పుడు దోపిడీ, కుల పీడనలకు వ్యతిరేకంగా జమిలిగా పోరాడవలసిన అవసరం ఉందని, నేడు వామపక్షాలు భావిస్తున్నాయి. ఆచరణలోను అడుగులేస్తున్నాయి.


గత ఏడు దశాబ్దాలుగా అంబేద్కర్ తీవ్ర కృషి ఫలితంగా ఏర్పడిన రాజ్యాంగం ఇచ్చిన అవకాశాలతో, చదువునూ, విజ్ఞానాన్ని, బతుకు దెరువునూ కొంతలో కొంతయినా పొందిన బడుగులు నేడు ప్రశ్నించే స్థాయికి ఎదిగారు. అయితే అంబేద్కర్ ఆశించిన కుల నిర్మూలన లక్ష్యం ఇంకా చేరువకాలేదు. గత ఆరుదశాబ్దాలుగా రిజర్వేషన్లు అమలువుతున్నా దళితుల, ఆదివాసీల, వెనకబడిన తరగతుల సామాజిక పరిస్థితులు తగినంతగా మెరుగుపడలేదు. కుల పీడనకు ఆధారంగా ఉన్న దోపిడీకి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కులనిర్మూలనా పోరాటాన్ని మిళితం చేయవలసి ఉన్నది. ఇది మనం అంబేద్కర్ జయంతి రోజున పొందాల్సిన స్ఫూర్తి.



> హిందూ రాష్ట్రం ఏర్పడితే దేశ సమైక్యతకు గొడ్డలిపెట్టు అని అంబేద్కర్ ఆనాడే చెప్పారు. కుల నిర్మూలన కోసం అంబేద్కర్ పనిచేస్తే అందుకు భిన్నంగా ఆర్ఎస్ఎస్ మతోన్మాద బీజేపీ చాతుర్వర్ణ వ్యవస్థను కోరుతున్నది. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం ఫాసిస్టు సిద్ధాంతం. వారి లక్ష్యం విభజనవాదం, హిందూ రాజ్యస్థాపన, ఏక సంస్కృతి, మధ్యయుగాల నాటి విధానాలను పునరుద్ధరణే వారి ధ్యేయం. నేడు అధికారంలో ఉన్న ఆర్ఎస్ఎస్- బీజేపీ, సంఘ్ పరివార్ శక్తులు అంబేద్కర్ భావజాలం, ఆచరణకు పెద్ద ఆటంకంగా, సవాల్‌గా మారాయి.

అంబేద్కర్ ఆశయాలను సమాధి చేస్తున్న ఆరెస్సెస్-బీజేపీ

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయ కోవిదుడు. ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త, సామాజికోద్యమ నాయకుడు. కుల నిర్మూలన కోసం ఎంతగానో కృషిచేసిన మహానుభావుడు. స్వతంత్ర భారతదేశపు మొదటి కేంద్ర న్యాయ శాఖామంత్రి, రాజ్యాంగ శిల్పి. కొలంబియా విశ్వ విద్యా లయం నుండి పీహెచ్‌డీ, లండన్ విశ్వవిద్యాలయం నుండి డీఎస్‌సీ డాక్టరేట్ పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించిన విజ్ఞాన వేత్త. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాల్లో పరిశోధనలు చేసిన మేధావి. ఆయన 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలో జన్మించారు. చిన్నతనం నుంచే కుల అసమానతలను చవిచూశారు. చదువుకోవాలన్నా, మంచినీళ్ళు తాగాలన్నా ఆయనకు కులమే అడ్డుగా నిల బడింది. ఆయన జీవితాంతం ఎన్నో అవమానాలను, అవహేళనలను ఎదుర్కొన్నారు. తన స్వ అను భవాలను దృష్టిలో పెట్టుకుని సమాజంలో వర్ణ, వర్గ బేధాలు ఉండొద్దని రాజ్యాంగాన్ని ప్రత్యేకంగా రూపొందించారు. అంబేద్కర్ విభిన్న అంశాలపై విస్తృతంగా రచనలు చేశారు. ప్రజాస్వామ్యం, అంటరానితనం, మత మార్పిడులు, బౌద్ధమతం, హిందూ మతంలోని చిక్కుముడులు, సంస్కరణలు, దళితులు, భారతదేశ చరిత్రలోని వివిధ అంశాలపై కూడా రచనలు చేశారు. కుల వ్యవస్థ రద్దు చేయడానికి కుల నిర్మూలనను ప్రతిపాదించాడు. స్వతంత్ర భారతావనిలో తొలి న్యాయ శాఖామంత్రిగా అంబేద్కర్ పనిచేశారు. కుల వ్యవస్థను సవాల్ చేసిన సామాజిక విప్లవకారుడు అంబేద్కర్. సమానత్వం, ఒక మనిషికి ఒక విలువను ఆయన ముందుకు తీసుకొచ్చారు. కుల వ్యవస్థ, అంటరానితనం, మానవ, కార్మిక, స్త్రీల హక్కుల కోసం నిరంతరం కృషి చేశారు. సమాజాన్ని సమానత్వం, హేతుబద్ధమైన పద్ధతుల్లో పునర్ వ్యవస్థీకరించాలని కోరుకున్నారు. నిచ్చెనమెట్ల సామాజిక నిర్మాణంపై ఆధారపడిన కులాన్ని ఆయన వ్యతిరేకించారు. సమానత్వం, సౌభ్రాతృత్వం ఆధారంగా సమాజాన్ని నిర్మించబడాలని ఆయన దృఢంగా విశ్వసించారు. కానీ నేడు దేశంలో జరుగు తున్నది అంబేద్కర్ ఆలోచనలకు భిన్నం. స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు దాటినా, అంబేద్కర్ ఏ వివక్షలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడారో, ఆ వివక్ష నేటికీ కొనసాగుతున్నది. జనాభాలో 70శాతం మందికి పైగా ఉన్న దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల వారు అనాగరికమైన కుల వివక్షకు, అణిచివేత, లైంగికదాడులకు గురౌతున్నారు.



పాలడుగు భాస్కర్

కుల నిర్మూలన, వివక్షపై పోరాడాలన్న అంబేద్కర్

అణగారిన వర్గాలు-ముఖ్యంగా కార్మికవర్గాలు ఆర్థిక, సామాజిక దోపిడీకి గురౌతుండటంపై అంబేద్కర్ ఆవేదన చెందారు. వైస్రాయి కార్యనిర్వాహక కౌన్సిల్‌లో 1942 జూన్ వరకు అంబేద్కర్ సభ్యుడిగా ఉన్నప్పుడు కార్మికుల ప్రయోజనాల కోసం కీలకచర్యలు ప్రతిపాదించారు. కార్మికులందరికీ సరైన వేతనాలు, పని పరిస్థితులు హక్కుగా ఉండేందుకు కృషిచేశారు. పరిశ్రమల్లో రోజుకు 12గంటల పని విధానాన్ని వ్యతిరేకించారు. పని గంటలు ఎనిమిది గంటలకు తగ్గింపు, సమాన పనికి - సమాన వేతనం చట్టాల కోసం పోరాడారు. పని గంటలపై 1942 నవంబర్ 27న ఢిల్లీలో అంబేద్కర్ అధ్యక్షతన నిర్వహించిన 4వ భారత కార్మిక సదస్సులో ఆయన తొలిసారి ప్రతిపాదించాడు. 1945 నవంబర్ 27, 28 తేదీల్లో జరిగిన 7వ భారత కార్మిక సదస్సు వారానికి 48గంటల పని విధానానికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సదస్సులో కేంద్ర, ప్రొవిన్షియల్ ప్రభుత్వాలు, యాజమాన్య సంఘాలు, కార్మిక సంఘాల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. మనదేశంలో వర్గంలోనే కులం ఇమిడి ఉందని ఆయన నమ్మారు. కుల నిర్మూలన, వివక్ష, సామాజిక న్యాయం కోసం పోరాడకుండా భారతదేశంలో వర్గ ఐక్యతను సాధించలేమన్నారు. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే మనం ఎటు వెళ్ళినా కులం దారికి ముళ్ల కంచెలా అడ్డం నిలుస్తుందని హెచ్చరించారు. రాజ్యాంగ నిర్మాణ సభకు షెడ్యూల్డ్ కులాల ఫెడరేషన్ తరఫున సమర్పించిన "రాష్ట్రాలు - మైనార్టీలు" అనే డాక్యుమెంట్‌లో అంబేద్కర్ ప్రణాళికాబద్ధ ఆర్థిక విధానాన్ని కోరారు. మౌలికమైన కీలక పరిశ్రమలు, ఇన్సూరెన్స్ ప్రభుత్వ ఆధీనంలో ఉండాలనీ, సాగుకు అనువైన భూములకు పరిహారం చెల్లించి పేద రైతులకు, భూమిలేని వ్యవసాయ కూలీలకు పంచాలన్నారు. సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు నెలకొల్పాలని, మైనార్టీలకు తగు రక్షణ కల్పించాలని కోరారు. 1937 సెప్టెంబర్‌లో మైసూరులో జరిగిన దళిత మహాసభలో అధ్యక్షోపన్యాస మిస్తూ సాంఘిక, ఆర్థిక సమానత్వం అనే లక్ష్యాల ద్వారా మాత్రమే సామాన్య మానవునికి తన అభిమతానుసారంగా స్వేచ్ఛగా పురోగమించడానికి అవకాశాలేర్పడుతాయని, ఉత్పత్తి సాధనాలు కొద్ది మంది చేతుల్లో ఉండి దోపిడీ చేయడానికి వీలున్నంత కాలం సామాన్య ప్రజలు అభివృద్ధి చెందడానికి ఏ మాత్రం అవకాశం ఉండదని ఆయన పేర్కొన్నారు. 1938లో కొంకన్ ప్రాంతంలో కౌలు రైతుల హక్కుల కోసం జరిగిన పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలో ఆయన న్యాయశాఖా మంత్రిగా ఉన్న సమయంలో హిందూ కోడ్ బిల్లు ద్వారా స్త్రీలకు ఆస్తి హక్కు కల్పించేందుకు ఆయన చేసిన కృషికి ఆనాటి నెహ్రూ ప్రభుత్వం ఆటంకాలు కల్పించడంతో 1957లో తన పదవికే రాజీనామా చేశారు.

మనువాద రాజ్యాగం అమలుకు ఆరెస్సెస్-బీజేపీ కుట్రలు

హిందూ రాష్ట్రం ఏర్పడితే దేశ సమైక్యతకు గొడ్డలిపెట్టు అని అంబేద్కర్ ఆనాడే చెప్పారు. కుల నిర్మూలన కోసం అంబేద్కర్ పనిచేస్తే అందుకు భిన్నంగా ఆర్ఎస్ఎస్ మతోన్మాద బీజేపీ చాతుర్వర్ణ వ్యవస్థను కోరుతున్నది. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం ఫాసిస్టు సిద్ధాంతం. వారి లక్ష్యం విభజనవాదం, హిందూ రాజ్యస్థాపన, ఏక సంస్కృతి, మధ్యయుగాల నాటి విధానాలను పునరుద్ధరణే వారి ధ్యేయం. నేడు అధికారంలో ఉన్న ఆర్ఎస్ఎస్- బీజేపీ, సంఘ్ పరివార్ శక్తులు అంబేద్కర్ భావజాలం, ఆచరణకు పెద్ద ఆటంకంగా, సవాల్‌గా మారాయి. ఒకే మతం అంటూ హిందూయేతర ముస్లిం - క్రిస్టియన్, మైనార్టీ మతస్తులపై దాడులు సాగిస్తున్నారు. అణగారిన కులాలకు చెందిన దళిత, గిరిజన, మహిళ, వెనుకబడిన తరగతులపై నిరంతరం దాడులు జరుగుతూనే ఉన్నాయి. కులాల పేరుతో, మతాల పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారు. తినే తిండిపై, కట్టే బట్టలపై ఆధిపత్యం చేస్తున్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని లౌకిక విలువలకు తూట్లు పొడిచి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారు. ఓట్ల కోసం, సీట్ల కోసం అంబేద్కర్‌ను తనవాడంటూ బీజేపీ స్వంతం చేసుకుంటున్నది. ప్రజల్ని నమ్మించడానికి నాటకాలాడుతున్నది. మరోవైపు అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి మూల స్తంభాలైన సమానత్వం, ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయాన్ని పునాదులతో సహా ధ్వంసం చేసేందుకు ఆర్ఎస్ఎస్-మతోన్మాద బీజేపీ బుల్డోజర్ రాజకీయాలను నడిపిస్తున్నాయి. అంబేద్కర్ కార్మిక చట్టాల కోసం పోరాడితే, అదే స్ఫూర్తితో కార్మికవర్గం పోరాడి, అనేక త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను బీజేపీ ప్రభుత్వం రద్దుచేసింది. పారిశ్రామిక వేత్తలకు, కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల్ని బానిసలుగా మార్చేందుకు నిర్ణయం తీసుకున్నది. మౌలిక వసతులు, సహజ వనరులు జాతీయం కావాలని అంబేద్కర్ కాంక్షిస్తే, బీజేపీ ప్రభుత్వం వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వరంగ సంస్థల్లో 100శాతం వాటాలను తెగనమ్ము తున్నారు. దీంతో రాజ్యాంగంలో అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీలకు కల్పించిన రిజర్వేషన్లు కనుమరుగైపోతున్నాయి. ఉద్యోగుల కష్టార్జితమైన పీఎఫ్, పెన్షన్ నిధులను ప్రయివేటు ఇన్సూరెన్స్, మ్యూచ్యువల్ ఫండ్ సంస్థలకు అప్పజెప్తు న్నారు. ఎల్ఐసిలో కోట్లరూపాయల వాటాలను ఐపిఓ ద్వారా విక్రయిస్తున్నారు.

ఆరెస్సెస్-బీజేపీ విధానాలను ప్రతిఘటించాలి...

అంబేద్కర్ విగ్రహారాధనకు వ్యతిరేకం. 'ఎక్కడా నా విగ్రహాలు పెట్టొద్దు' అనే ఆయనే హెచ్చరించారు. నేను తలపెట్టిన లక్ష్యసాధనకు, ఆశయాల అమలుకు చిత్తశుద్ధితో అంకితమవ్వాలని పిలుపునిచ్చారు. కానీ నేడు పాలక వర్గాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు సామాజిక న్యాయానికి భంగం కలిగిస్తున్నాయి. అంబేద్కర్ కోరుకున్న ప్రణాళికాబద్ధ ఆర్థిక విధాన స్థానంలో బహుళజాతి సంస్థలు, ఆదానీ, అంబానీల నమూనా ఆర్థిక వ్యవస్థ నడుస్తున్నది. అంబేద్కర్ ఆశించినట్లు భూమిలేని పేదలకు భూమి పంపిణీ చేసే కార్యక్రమాన్ని అటకెక్కించారు. కార్పొరేట్ సంస్థలకు వేల ఎకరాల భూములను కట్టబెడుతున్నారు. కార్మికుల, పేద ప్రజల జీవన ప్రమాణాలను దిగజారుస్తున్న బీజేపీ విధానాలను అర్థం చేసుకోవాలి. దానికి వ్యతిరేకంగా పేదలను, కార్మికులను సమీకరించాలి. అంబేద్కర్ ఆశయాలను సమాధి చేస్తున్న ఆర్ఎస్ఎస్, మతో న్మాద బీజేపీ విధానాలను ప్రతిఘటించేందుకుత పోరాటాలను ఉధృతం చేయాలి. అందుకు సామాజిక - వర్గ పోరాటాలను మమేకం చేయాలి. అదే అంబేద్కర్‌కి మనమిచ్చే నిజమైన నివాళి.

అంబేద్కర్ బాటలో గుజరాత్‌లో బౌద్ధం

ఏప్రిల్ 14 బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పుట్టిన రోజు. హైదరాబాద్‌లో నిర్మాణంలో ఉన్న తెలంగాణ సెక్రటేరియట్ నూతన భవన సమీపంలో అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఈరోజు ఆవిష్కరణకు సిద్ధమైంది. ఆయన పట్ల దేశ ప్రజల ప్రేమాభిమానాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ఆ రకంగా భారత రాజ్యాంగ నిర్మాతకు దక్కాల్సిన గౌరవం దక్కుతోంది. 'లైట్ ఆఫ్ ఆసియా'గా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గౌతమ బుద్ధుణ్ణి; ఆయన బోధించిన ధర్మాన్ని ప్రచారం చేసిన అశోక చక్రవర్తిని ఈ ఆధునిక కాలంలో కూడా ప్రజలు స్మరించుకుం టున్నారు. అంతేకాదు, హిందూ మతాన్ని త్యజించి ఆరులక్షల మందితో అంబేద్కర్ బౌద్ధాన్ని స్వీకరించడం కూడా ఆధునికులకు స్ఫూర్తినందిస్తోంది. తెలంగాణ టూరిజంశాఖ నాగార్జున సాగర్‌లో బుద్ధవనాన్ని ఎంతో అద్భుతంగా అభివృద్ధి చేసింది. అంతర్జాతీయ స్థాయిలో దాన్ని నిలబెట్టడానికి ఇంకా కృషి చేస్తోంది. ఇక భారతదేశం బయట జరిగే విషయాలు చెప్పు కోవాలంటే... ఉత్తర అమెరికాలో అంబేద్కర్ జయంతి ని... "డా॥బి.ఆర్. అంబేద్కర్ సమానత్వపు రోజు (DAY OF EQUALITY) గా గుర్తించి జరుపుతున్నారు. అంతేకాదు, నెల పొడవునా 'దళిత్ర చరిత్రమాసం'గా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.




డాక్టర్ దేవరాజు మహారాజు

ఈ విషయాలు ఇలా ఉంటే, ఇదే రోజు 2023 ఏప్రిల్ 14న, గుజరాత్‌లో మరో మహాద్భుతం జరుగుతోంది. గుజరాత్ రాష్ట్ర రాజధాని గాంధీనగర్‌లో యాభైవేల మంది దళితులు బౌద్ధం స్వీకరిస్తున్నారు. ఆ రాష్ట్రంలోని పలు గ్రామాల్లోంచి, పట్టణాల్లోంచి, నగరాల్లోంచి, అటవీ ప్రాంతాల్లోంచి దళితులూ, ఆదివాసీలు అక్కడి రమాకాంతా మైదానంలో సమావేశమవుతున్నారు. హిందూ మతాన్ని త్యజించి, బాబాసాహెబ్ అంబేద్కర్ నడిచిన దారిలో నడవాలని అనుకుంటున్నారు. అక్కడి దళితులు, ఆదివాసీలు, వెనకబడిన జాతుల వారు అందరూ కలిసి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించుకుంటున్నారు. దంగాపూర్ ఆదివాసీలు కుటుంబాలకు కుటుంబాలు తరలివచ్చి బుద్ధ దీక్ష తీసుకుంటున్నారు. కార్యక్రమం చూడటానికి మరికొన్ని లక్షల మంది అక్కడికి చేరుతున్నారు. ఈ కార్యక్రమాన్ని స్వయం సైనిక్ దళ్ (ఎస్ఎస్‌డి) అనే స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తోంది! ఇప్పుడు ఈ ఏప్రిల్ 14న జరగబోయే కార్యక్రమం బౌద్ధ భిక్షు ప్రజ్ఞారత్న ఆధ్వర్యంలో జరుగుతుంది. వీరు పోరుబందర్‌లోని గ్రేట్ అశోకా బౌద్ధ విహార్ నుండి వచ్చి ఆ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు. అక్కడి వారందరితో బుద్ధదీక్ష ఇప్పిస్తారు. కార్యక్రమాలు ఈ విధంగా కొనసాగితే, రాబోయే రెండేండ్లలో అంటే 2025 నాటికి ఒక కోటి మంది దీక్ష తీసుకుంటారని దీని వెనక కృషి చేస్తున్న స్వయం సైనిక్ దళ్ ఆశిస్తోంది.

ప్రభుత్వం వివిధ మతాల మధ్య విద్వేషాలు రగిలించడం మాత్రమే కాదు, హిందూ మతస్థుల మధ్య కూడా కలహాలు సృష్టిస్తోంది. బలవంతంగా హిందూత్వను ప్రజల మీద రుద్దడం వల్ల ఫలితాలు వ్యతిరేకంగా వస్తున్నాయి. హిందూ మతంలోని ఎగుడు దిగుళ్ళని, నిచ్చెన మెట్ల కుల సంస్కృతిని బలపర్చడం, మహిళల హక్కులు, మానవ హక్కులు హరించడం ఈ దేశ ప్రజలు భరించలేకపోతున్నారు. మనుధర్మ శాస్త్రాన్ని మన ప్రాచీన రాజ్యాంగం అంటూ నెత్తికెత్తుకోవడం, దేశ ద్రోహులైన గాడ్సే, సావర్కర్‌ల స్థాయి అనూహ్యంగా పెంచడం - ఈ దేశ ప్రజలకు నచ్చడం లేదు. నీతిలేని, చదువులేని ప్రబుద్ధులంతా మహా నాయకులై వెలిగిపోవడం - అధర్మమే ధర్మంగా చలామణి అవుతూ ఉండటం - ఈ దేశ ప్రజలకు కష్టంగా ఉంది. అందుకే వేల సంఖ్యలో జనం బుద్ధ మార్గాన్ని ఎంచుకుంటున్నారు. దీన్ని హిందూ దేశంగా మార్చాలని కలలు కంటున్న నేటి పాలకులకు, లక్షల మంది హిందూ మతాన్ని త్యజించడం - ఒక చెంప పెట్టుకాబోతోంది!

అధికారంలో ఉన్న వారు ఉగ్రమార్గాన్ని వెతుక్కుంటూ ఉంటే దానికి ధీటైన సమాధానం చెప్పగల సమతా మార్గాన్ని, నైతిక రుజుమార్గాన్ని సామాన్య ప్రజలు వెతుక్కుంటున్నారు. దేవుడనే రాముడి బూచీ చూపించి పాలకులు రాజకీయాలు చేస్తుంటే... అసలు దేవుడనేవాడే లేడన్న బుద్ధ మార్గాన్ని ప్రజలు ఇష్టపడుతున్నారు. శోభాయాత్రల పేరుతో పాలకులు అల్లర్లు, కల్లోలాలు ప్రోత్సహిస్తుంటే... మనసు ప్రశాంతంగా ఉంచుకుని సర్వ జనాభ్యుదయాన్ని కాంక్షించే బుద్ధమార్గాన్ని జనం కోరుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వంలోని ముఖ్య నాయకులంతా ఆ రాష్ట్రం వారే. బ్యాంకులు దోపిడీ చేసి పారిపోయిన దొంగలంతా అక్కడివారే. అలాంటి గుజరాత్ రాష్ట్రంలో సామాన్యుల ఆలోచనలు ఎలా ఉన్నాయో ఈ కార్యక్రమం తేటతెల్లం చేస్తుంది. అబద్ధాలతో అధికారంలో ఉందామనుకున్న వారికి బదులుగా - అబద్ధం ఆడరాదనీ, దొంగతనాలు చేయకూడదని చెప్పిన బుద్ధ మార్గాన్ని గుజరాత్ ప్రజలు కావాలనుకుంటున్నారు. ఇది ఎంతో ఆహ్వానించతగిన పరిణామం. మనం బతుకుదాం. మరొకరిని బతకనిద్దాం. మొత్తానికి మొత్తంగా మనిషిని బతికించుకుందాం - అనే సూత్రానికి కట్టుబడ్డ సామాన్యుల చైతన్యం చాలా గొప్పది. వెలుగు వెంట నీడలుండటం కాదు, నీడల్ని మాయం చేయగల వెలుగులు అక్కడ దేదీప్యంగా ప్రసరిస్తున్నాయి.



> అధికారంలో ఉన్న వారు ఉగ్రమార్గాన్ని వెతుక్కుంటూ ఉంటే దానికి ధీటైన సమాధానం చెప్పగల సమతా మార్గాన్ని, నైతిక రుజుమార్గాన్ని సామాన్య ప్రజలు వెతుక్కుంటున్నారు. దేవుడనే రాముడి బూచీ చూపించి పాలకులు రాజకీయాలు చేస్తుంటే... అసలు దేవుడనేవాడే లేడన్న బుద్ధ మార్గాన్ని ప్రజలు ఇష్టపడుతున్నారు. శోభాయాత్రల పేరుతో పాలకులు అల్లర్లు, కల్లోలాలు ప్రోత్సహిస్తుంటే... మనసు ప్రశాంతంగా ఉంచుకుని సర్వ జనాభ్యుదయాన్ని కాంక్షించే బుద్ధమార్గాన్ని జనం కోరుకుంటున్నారు.

హిందూమతంలోని పూజలు, భజనలు, పాపాలు, పుణ్యాలు, ఆత్మలు, పునర్జన్మలు, ఆచారాలు, సంప్రదాయాలు వీటన్నిటి కంటే ముఖ్యంగా ఉన్నతులు, నిమ్నవర్గాలు - వంటివన్నీ మూఢనమ్మకాల పుట్టలు. వీటిలో వేటికీ ఆధారాలు లేవు. నిరూపణలు లేవు. కేవలం విశ్వాసాల ఆధారంగా శతాబ్దాలుగా కొనసా గుతూ మానవుల జీవితాలు దుర్భరం చేస్తున్నాయి. అందుకే, వాటన్నింటినీ వదిలి స్వేచ్ఛాలోచనకు, మానవ వాదానికి, విశ్వ మానవ సౌభ్రాతృత్వానికి విలువనివ్వాలని స్వయం సైనిక్ దళ్ ప్రచారం చేస్తుంది. మనుషుల్ని ఎగుడు దిగుడు స్థాయిలో ఉంచి, వివక్ష చూపుతున్న హిందూ ధర్మాన్ని తిరస్కరించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం. ఆనాడు అంబేద్కర్ చేసిందే ఆదర్శంగా తీసుకుని, ఈ రోజు దేశంలో లక్షల మంది బౌద్ధం స్వీకరిస్తున్నారు. మనుషులందరిదీ ఒకే స్థాయి అని నినదిస్తున్నారు. ఎవరి జ్ఞానాన్ని వారు ఎవరి వివేకాన్ని వారు తట్టిలేపుకోవాలని, నిర్ణయం తీసుకునే ముందు బాగా ఆలోచించాలని, బుద్ధిని ఉపయోగించాలని స్వయం సైనిక్ దళ్ జనానికి బోధిస్తోంది. దీక్ష తీసుకునే విషయంలో ఎవరూ ఎవరినీ బలవంతం చేయడం లేదు. ఎవరూ ఎవరినీ ప్రభావితం చేయడం లేదు. ఎలక్షన్లలో మాదిరిగా ఎవరూ ఎవరినీ డబ్బుతో లొంగదీసుకోవడం లేదు. స్వచ్ఛందంగా ఇలాంటి పని ఆలోచనా పరులే చేస్తారు. అదీగాక, ఇది - పూజలో మంత్రాలు వల్లెవేసి మతమార్పిడి చేసేతంతు కాదు. అసలు బౌద్ధం-మతమే కాదు! అదొక జీవన విధానం!! బుద్ధుడి బోధనలు పూర్తిగా స్వీకరించి, అందుకు అనుగుణంగా తమజీవన విధానం మార్చుకుంటారు. అంతే - ఇది న్యాయ సమ్మతంగా, చట్టబద్ధంగా, మనస్ఫూర్తిగా చేయవల్సిన పని! దీక్ష తీసుకునే వారు వారి వారి కలెక్టర్ ఆఫీసుల్లో అప్లికేషన్‌లు నింపాలి. ఆ తర్వాత అందులో ప్రకటించిన వన్నీ నిజాలా కాదా - అనేది పోలీసు ఎంక్వయిరీ జరుగుతుంది. దీక్ష తీసుకున్న వారి వివరాలన్నీ గజిట్‌లో అచ్చేస్తారు. ఇదంతా అధికారికంగా జరిగే కార్యక్రమం.

ఈ స్వయం సేవక్ దళ్ ఎప్పుడు ఏర్పడింది? ఏయేం పనులు చేస్తుందో చూద్దాం... తొలుత 2006లో ఇది యాభైమందితో ఏర్పడింది. ఒకే ఆలోచనా విధానం గల మిత్రులయిన దళిత కార్యకర్తలతో మొదలైంది. ఆ సంఖ్య క్రమంగా ఊహించని రీతిలో పెరుగుతూ పోయింది. ఈ స్వయం సైనిక్ దళ్‌లో ఎవరు చేరవచ్చు? అంటే - నిచ్చెనమెట్ల సంస్కృతిని తిరస్కరించే వారంతా చేరొచ్చు. అందరికీ సమానమైన స్థాయి, హక్కులు, బాధ్యతలు కావాలనుకునే వారు చేరొచ్చు. మనుషులంతా ఒక్కటే అన్న భావన గలవారే ఈ స్వయం సైనిక్ దళ్ సభ్యులవుతారు. వీరిలో కొందరు నాయకులు, మరికొందరు కార్యకర్తలు అనే హెచ్చుతగ్గులుండవు. కలిసి మాట్లాడుకోవడానికి, చర్చించుకోవడానికి చింతన శిబిరాలు ఉంటాయి. అందులో అందరూ సమానమే. కొందరు వేదిక మీద ఉండి ఉపన్యసించడం, మరికొందరు వేదికముందుండి వినడం ఉండదు. ఏదో ఒక మైదానంలో అందరూ నేల మీద కూర్చుంటారు. ఎక్కడి వారు అక్కడే నిలబడి మాట్లాడుతారు. అందరూ సమానమనే భావన - బాధ్యత అందరిదీ అనే భావన - అక్కడ ఉన్నవారందరిలో కలుగుతుంది. స్వయం సైనిక్ దళ్ సభ్యులు ఆకుపచ్చ దుస్తులు ధరిస్తారు. ట్రాఫిక్, రవాణా, వైద్య రంగాలకు సంబంధించి ప్రాథమిక పరిజ్ఞానం కలిగి ఉంటారు. సామాన్య పౌరులకు ఏ ఇబ్బంది కలగకుండా ఇదే రోజు ఒక మహార్యాలీ కూడా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చేవారి కోసం 800ల బస్సులు, 5వేల కార్లు ఏర్పాటు చేసుకున్నారు. గాంధీనగర్ విధాన సభ ముందున్న అంబేద్కర్ విగ్రహం దగ్గర 22 ప్రతిజ్ఞలు చేస్తారు. ఈ ర్యాలీ ఉద్దేశమే మంటే... సామాన్య పౌరుల్లో చేతనత్వాన్ని కలిగించడం. బుద్ధమార్గంలోకి రావాలనుకునే వారిని ఆహ్వానించడం ఏ నిర్ణయమూ తీసుకోలేక కొట్టుమిట్టాడు తున్న వారికి ఒక ఉత్తేజాన్ని కలిగించడం. దిశానిర్దేశం చేయడం.

ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి రోజున ఇలాంటి దీక్షలు ఢిల్లీ, కోల్‌కత్తా, బెంగుళూర్, భోపాల్, ముంబాయి, హైదరాబాద్, లక్నో వంటి పెద్ద పెద్ద నగరాలలో జరపాలని స్వయం సైనిక్ దళ్ పథకాలు వేసుకుంది. రాబోయే కాలంలో బుద్ధ దీక్ష కార్యక్రమాలు దేశంలో ఇంకా పెద్ద ఎత్తున జరిగే అవకాశాలు కనబడుతున్నాయి. మోసం, దగా నిత్యకృత్యాలై జీవితాలు దుర్భరమై పోతున్న ఈ రోజుల్లో... కేవలం బౌద్ధమే నైతిక మార్గం చూపగలదని, ప్రజల మానసిక ఆరోగ్యం కాపాడగలదని, మానవ జాతిని రక్షించగలదని మానవ ప్రేమికులంతా భావిస్తున్నారు. మానవవాదు లంతా ఆశిస్తున్నారు. ఈ దేశ ప్రజలు మానవీయ విలువల పరిరక్షణ కోరుకుంటున్నారని - ఈ సంఘటన చెప్పకనే - బలంగా చెపుతోంది!!

వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త.

అభినవ బుద్ధుడా!

అభినవ బుద్ధుడా!
మానవాళి మిత్రుడా!
క్రూరకుటిల కులతత్త్వపు కోరల
పెకలించి - సకలజనులకు
సుఖశాంతుల నొసగినవాడా!

మనిషన్నవాడు చదువుకోవాలని
తానెవరన్నది తెలుసుకోవాలని
విషయం సత్ ప్రవర్తనల దిద్ది తీర్చుకోవాలని
అజ్ఞానం వదిలించుకోవాలని
ఆత్మబలం, విశ్వాసం పెంచుకొని
అద్భుత విజయాలు అందుకోవాలని
బోధించినవాడా!

చరిత్ర పొడుగున కొనసాగిన
కౌటిల్యుని అర్థశాస్త్రాలకు భిన్నంగా
కొనసాగిన బుద్ధిస్ట్ అర్థశాస్త్రజ్ఞుడా!
పెద్దపీటవేసిన అర్థశాస్త్రజ్ఞుడా
సాంఘిక విప్లవరణ దుంధుభి
మ్రోగించినవాడా!

సుపరిపాలనకు
చిన్న రాష్ట్రాలు మేలన్నావుకదా!
నవభారత రాజ్యాంగం అందించినవాడా!
కర్షక కార్మిక జనులను
మహిళలను ఉద్ధరించినవాడా!
సమతావైతాళికుడా! అభినవ బుద్ధుడా!

నీ సమున్నత వ్యక్తిత్వానికి
ఈ నీ ఉన్నత విగ్రహరూపం
చంద్రునికో నూలుపోగు
జ్ఞానభాండాగార సాగరాన్ని
మథించిన నీ విశాల హృదయానికి
ఇది గ్రంథాలయాలు చేస్తున్నవి అక్షరార్చనం
సజీవ ఆదర్శానికి నిదర్శనం
సమున్నత మేధాసంపదను
మేల్కొల్పే చైతన్య దీపం
స్వయం కృషిని ప్రబోధించే మౌన సందేశం.

- కడియం సోమన్న, 784299964



రాజ్యాంగ దీప దాత

పుట్టిన నాటి నుంచీ
పుట్టిన గడ్డకోసమే
రక్త బిందువులన్నీ
అక్షరాలుగా మార్చిన
నిజమైన దేశభక్తుడు

దేశమంటే
ఒక్క కులమే కాదని
కులాల పుట్టుకను
స్కానింగ్ చేసి చూపించిన
సామాజిక శాస్త్రవేత్త

చీకట్లో ఎటువైపు నడవాలో
తెలియని స్వతంత్ర దేశానికి
రాజ్యాంగ దీపాన్ని వెలిగించి
చేతిలో పెట్టిన మార్గదర్శి

ఈ దేశంలో పుట్టిన
ప్రతి మనిషికి సమానంగా
హక్కులను పంచి పెట్టిన
నికార్సైన మహాత్ముడు

ఆయన లేకపోతే
ఈ దేశాన్ని ఏ రాహువు
మింగేసేదో?
కింది జాతుల జీవితాలు
ఎంతగా 'తలకిందు'లయ్యేవో??

ఏ నాటికైనా
నా దేశాన్ని దేశంగా నిలబెట్టేది
ఆయన చూపుడు వేలే!

-తోకల రాజేశం, 9676761415



మన చేనేతకు చేయుతగా నిలిచి, పర్యావరణ ప్రేమికగా, మన దేశ వస్త్రాల ప్రాముఖ్యాన్ని, ప్రాభావాన్ని ప్రపంచానికి చాటుతున్న వ్యాపారవేత్త... నేటి మహిళ మేటి మహిళ అని నిరూపిస్తున్నారు **మృణాళిని శాస్త్రి**. సిక్స్ యార్డ్స్ ప్లస్ అనే సంస్థ ద్వారా చీరకు మెరుగులు దిద్ది నేటి ఆధునిక మహిళకు కూడా చీర సొబగులను నేర్పి, వారు సులభంగా చీరను కట్టుకునే ట్రిక్‌ను చెబుతున్న వీరి అంతరం నేటి మానవిలో...

చీరకు మెరుగులు దిద్దుతూ...
చేనేతకు చేయూతనిస్తూ...

మృణాళిని తల్లిదండ్రులిద్దరూ ప్రైవేట్ డాక్టర్స్. మధ్యతరగతి కుటుంబం. తల్లికి సంగీత జ్ఞానం కూడా ఉండేది. మొదటి నుంచి పుస్తకాలు బాగా చదవడమన్నా, సినిమాలు చూడడమన్నా మృణాళినికి చాలా ఇష్టం. అలాంటి అందమైన కుటుంబ వ్యవస్థలో ఆమె పెరిగారు. టాప్ స్టూడెంట్‌గా ఉండి కూడా సైన్స్‌కి బదులుగా కామర్స్ ఎంచుకున్నారు. ఇది చాలా మందిని ఆశ్చర్యపరిచినప్పటికీ ఇదే తనలో ఉన్నటువంటి కళకు, సృజనాత్మకతకు పదునుపెట్టిందంటున్నారు. అంతేకాదు తనను ఓ అడ్మినిస్ట్రేటివ్‌గా ఎదగడానికి దోహద పడిందని అన్నారు. "కష్టపడుతున్నానని అందరూ అంటున్నారు, కానీ ఈ కష్టపడే తత్వం నాకు నా తల్లిదండ్రుల నుండి వచ్చింది' అంటారు ఆమె.

సిక్స్ యార్డ్స్ ప్లస్ ఆవిర్భావం

ఏదో సాధించాలని తపన తనలో బాగా ఉండేది. బీకాం చేసి ఎంబీఏ పూర్తి చేశారు. ఫ్రెంచ్ భాషను కూడా నేర్చుకున్నారు. ఎంబీఏ పూర్తి చేశాక 16 ఏండ్లు కొన్ని ఎన్జీఓలలో పనిచేశారు. అక్కడ చేనేత కళాకారుల నేత పనితనాన్ని బాగా గమనించేవారు. చీరలపై వాళ్ళు చేస్తున్న వర్క్‌ని చూసి ఇంప్రెస్ అయ్యారు. అలా చీరనే తనకు ఆధారమయింది. ఆ చీరనే తన కెరీర్‌గా మలచుకున్నారు. అందులోంచే ఆవిర్భవించిందే సిక్స్ యార్డ్స్ ప్లస్. నేడు హైదరబాద్, శ్రీనగర్ కాలనీలో వైభవోపేతంగా కొలువుదీరి ఉంది.

కళాకారులకు గుర్తింపు కోసం...

చేనేత రంగానికి, చేనేత కార్మికులకు, కళాకారులకు గుర్తింపు రావాలి. తమకంటూ ఒక విలువ లభించాలి వాళ్ళ పనితనానికి, నైపుణ్యానికి సమాజంలో ఒక మహోన్నతమైన స్థానం లభించాలి. అలా జరగాలంటే ముందు చీర వైభవాన్ని తిరిగి తీసుకురావాలి. ఆధునిక మహిళ చీర కట్టును ఆస్వాదించగలగాలి. చీర కట్టుకోవడంలో మెళకువలు తెలుసుకోవాలి. ఆ దిశగా చేనేత కార్మికులకు తోడుగా సాగుతుంది సిక్స్ యార్డ్స్ ప్లస్. చేనేత కళాకారుల పనితనం కేవలం వారి కళ మాత్రమే కాదు. అది వాళ్ళ జీవన భృతి.

సిక్స్ యార్డ్స్ ప్లస్ ఏం చేస్తుంది..?

కేవలం 11 వేల రూపాయలతో, కొన్ని జాకెట్ ముక్కలతో మృణాళిని పూర్తి ఆత్మవిశ్వాసంతో ఈ వ్యాపారాన్ని ప్రారంభించారు. భర్త సూర్య, పిల్లలు, తల్లిదండ్రుల అందరి ప్రోద్భలంతో నిర్దిష్టమైన సమయాన్ని పెట్టుకొని అంచలంచలుగా కష్టపడుతూ ఈరోజు 12 రాష్ట్రాలలో చేనేత కళాకారులతో పని చేస్తున్నారు. అన్ని రాష్ట్రాలలో 65శాతం మహిళలు, 80శాతం రూరల్ ప్రాంత చేనేత కళాకారులు ఇందులో పనిచేయడం తనకు చాలా గర్వకారణంగా ఉందని ఆమె అంటున్నారు. తెలంగాణ ప్రాంతం నుంచి గొల్లభామ, గోవా నుంచి కుంది, బీహార్ నుంచి బావన్ బూటీ శారీస్, హంబుల్ వీవింగ్ పద్ధతిలో తక్కువ ధరలోనే హాయిగా కట్టుకునే విధంగా చీరలు రూపొందిస్తున్నారు.

చేనేత మన వారసత్వ సంపద

శ్రీనగర్ ఆఫీసులో కేవలం ఐదుగురు మాత్రమే ఉండి పని చేస్తారు. తనతో పాటుగా మరో నలుగురు ఆపరేషన్ సిస్టం, అడ్మిన్ ప్రొడక్షన్ అండ్ సేల్ వారు ఉంటారు. మిగిలిన వారంతా లూమ్స్ మీద పని చేస్తుంటారు. వారికి అవసరమైన లూమ్స్, డిజైన్స్ అందజేస్తుంటారు. ఇలా మగ్గాల పైన 300 మంది కళాకారులు చేనేత వస్త్రాలను సిక్స్ యార్డ్స్ ప్లస్ కోసం నేస్తున్నారని ఆమె చెప్పారు.

చేనేతకు చేయూతగా...

చేనేత కార్మికులకు పని కల్పించడం, సాంకేతిక విజ్ఞానాన్ని అందించి దాని ద్వారా చేనేత రంగాన్ని అభివృద్ధి చేయడం, టెక్నాలజీని చేనేతను కలపడం వల్ల మార్కెటింగ్ చేయడం చాలా సులభవుతోంది. చేనేత వస్త్రాలు ప్రజల వరకు సులభంగా అందుబాటులోకి రాగలుగుతాయి. వారి పనితనానికి తగినంత మూల్యం ఇవ్వడంలో ప్రజలకు అవగాహన ఏర్పడుతుంది. కళాకారుల నైపుణ్యానికి సరైన గుర్తింపు, వాళ్ళ జీవితానికి సరిపడినంత సంపద ఏర్పడడానికి అవకాశం కల్పిస్తోంది సిక్స్ యార్డ్స్ ప్లస్.

ఇన్‌స్టెంట్ చీరలు

"ఆధునిక అమ్మాయిలో కొందరికి చీర కట్టుకోవడం నిజంగా ఒక సవాలే. మార్కెట్లో సైజులవారిగా కుట్టినటువంటి చీరలు కొంతవరకు దొరుకుతాయి. కానీ నాకు ఇలాంటి అప్రోచ్ నచ్చదు. చీరలకు సైజులతో సంబంధం లేదు. కుట్టిన చీరలు సైజుతో సంబంధం లేకుండా ఎవ్వరైనా కేవలం అర నిమిషంలో కట్టుకునేలా అందరికోసం రూపొందించాం. రాప్, హుక్, ఫ్లిప్ ఇంతే కేవలం మూడే మూడు స్టెప్స్ అంతే..! మూడే మూడు చిటికల్లో చీర కట్టుకునే విధంగా ఇన్‌స్టెంట్ చీరను రూపొందించాను. పర్యావరణానికి హితాన్నిచ్చే కుట్టిన ఇన్‌స్టెంట్ సిక్స్ యార్డ్స్ ప్లస్ చీరలో ఒదిగిన సెలెబ్రిటీలు కూడా ఉన్నారు" అంటున్నారు మృణాళిని.

అవార్డులు గుర్తింపు

మృణాళిని తాను చేస్తున్న ఈ సృజనాత్మక వ్యాపారానికి ఎన్నో అవార్డులు అందుకున్నారు. అందులో ఇనార్బిట్ పింక్ పవర్ అవార్డ్ - 2019, షీ ద పీపుల్ టీవీ డిజిటల్ మార్కెటింగ్ అవార్డ్ - 2021, కోవిడ్ వారియర్ అవార్డ్ - 2020, స్త్రీ శక్తి అవార్డ్ - 2022 ఉన్నాయి.

వి హబ్ సహకారంతో

"వి హబ్ మా ఆశయానికి తోడుగా నిలిచింది. చేనేతకు చేయూత అయిన మా సిక్స్ యార్డ్స్ ప్లస్ ఆశయం నెరవేరడానికి మార్కెటింగ్ చేయడంలో మాకు పూర్తి సహకారాన్ని అందించారు" అంటున్నారు ఆమె. "ముదితల్ నేర్వగరాదే ముద్దార నేర్పించినన్" అంటారు. మహిళలు నేర్పే స్థాయికి ఎదిగారు. వాణిజ్య వేత్తలుగా ఎదిగి వ్యాపారరంగంలో తమదైన ముద్రను వేస్తున్నారు. తనకెంతో ఇష్టమైన చీరకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు ఇవ్వడానికి, చేనేత, కలంకారి కళాకారులకు సమాజం గుర్తించేలా తమ వంతు కృషిని అందిస్తూ మున్ముందుకు సాగుతున్నారు మృణాళిని.

- రమాదేవి కులకర్ణి, 8985613123



అవసరాలకు అనుగుణంగా

"ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిమిషానికి ఒక ట్రక్కు లోడు బట్టలను భూమిలో పాతి పెడుతున్నారు. ఎంత వ్యర్థం ఇది? అనవసరంగా ఇంత సరుకును వ్యర్థ పరుస్తున్నారు. దీని మీద అవగాహన రావాలి. వినియోగదారులకు ఎంత అవసరమో అంతే తయారు చేయాలి అనే ఆలోచన ఉండాలి. తయారు చేసేవారు, వినియోగదారులు ఇద్దరూ కూడా అవగాహన కలిగి ఉండాలి. ఎంత అవసరమో అంతవరకే చేయాలంటే డిమాండ్ ఎంతుందో అంతే సప్లై చేయాలి. అనవసరంగా గుట్టలు గుట్టలుగా వస్త్రాలను తయారు చేసి భూమిలో పాతి పెట్టడం వల్ల ఎంత ధనం, ఎంత మూలధనం నాశనం అవుతుంది. ఇది విన్నప్పుడు నేను చాలా బాధపడ్డాను. ఉత్పత్తి చేసేవారు, కొనేవారు ఇద్దరూ సంతోషంగా ఉండాలి. అంటే చేనేత వస్త్రాలకు ఆదరణ లభించాలి. బట్టలు ఎలా కొనాలి? చీరలు ఎలా వాడాలి? పాత వాటిని కూడా కొత్తవాటిగా ఎలా మలుచుకోవాలి అనే అవగాహన వినియోదారులకు కచ్చితంగా ఉండాలి" అంటారు ఆమె.



ఆ పాత మధురాలు

అమ్మ పాత చీరను కొత్తగా మలచడం, అమ్మమ్మ చీరలకు కొత్త అందాలద్ది వాటి బోర్డర్స్‌తో మళ్ళీ తిరిగి కొత్త చీరలుగా మలచడం పాత చేనేత పట్టు, మరేదైనా వస్త్రాలకు తిరిగి పెయింటింగ్స్ వేయడం, కలంకారి డిజైన్లను వాటిలో అద్ది... అమ్మ, అమ్మమ్మల చీరల జ్ఞాపకాలను ఈనాటి తరానికి అందించేలాగా తిరిగి వాటికి కొత్త కళను తీసుకొస్తాం. బీరువాలలో దాచేసిన వాటిని మళ్ళీ ఈనాటి యువతకు న్యూ లుక్‌లో కనిపించేలాగా పాత చీరలను కొత్తగా మలచడం మేము చేస్తున్నటువంటి మరో చక్కనైనటువంటి కార్యక్రమం. ఇదంతా చీరంటే ఉన్న ఇష్టం వల్ల చేస్తున్నాను. దీనినే వృత్తిగా, ప్రవృత్తిగా ఎంచుకొని ఎంతో శ్రమతో ఒక్కో అడుగు వేస్తూ ఈ రోజు ఈ స్థాయికి వచ్చి 12 రాష్ట్రాలలో ఉన్న చేనేత కళాకారులకు చేయూత నివ్వగలిగాం. వారితో కలిసి నడుస్తున్నాం. మొదట్లో కష్టానష్టాలను, ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాను. "చీరలమ్ముకుంటావా.. ఏంటి?" అంటూ కొందరు చిన్నచూపు చూశారు. ప్రతి సవాలును ఒక పరీక్షలా, నన్ను నేను ప్రూవ్ చేసుకోవడానికి నాకు వచ్చినటువంటి ఒక అవకాశంగా భావించుకుంటూ ముందుకు నడిచాను.

బీజేపీ వ్యతిరేక ఓట్లు చీలకూడదు

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. గరిష్టంగా బీజేపీ వ్యతిరేక ఓట్లు పోల్ అవ్వాలనీ, రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటుకు అంగీకరించాలని సీపీఐ(ఎం) కోరుకుంటుందని తెలిపారు. ఆయా రాష్ట్రాల్లోని పరిస్థితులను బట్టి సీట్ల కేటాయింపు జరగాలనీ, ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న చోట కాంగ్రెస్‌తో సహా అన్ని పార్టీలు అవసరమైన రాజీలు చేసుకోవాలని సూచించారు. ప్రతిపక్షాల ఐక్య ఉద్యమాన్ని వేగవంతం చేసేందుకు బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ గురువారం నాడిక్కడ సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరితో పాటు ఇతర నేతలను కలిశారు. సమావేశానంతరం సీతారాం ఏచూరి విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షాల ఐక్యత కోసం ప్రయత్నాలు ఊపందుకున్నాయనీ, లౌకిక ప్రత్యామ్నాయం కోసం చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రాజకీయ పరిస్థితులు ఉన్నాయని, ఆయా రాష్ట్రాల పరిస్థితులకనుగుణంగా సీపీఐ(ఎం) రాజకీయ పొత్తుపై నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. అధికారాన్ని నిలబెట్టుకోవడానికి బీజేపీ గరిష్టంగా మత విభజనను సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ప్రజల జీవన సమస్యల పరిష్కారానికి బీజేపీ ప్రభుత్వం వద్ద ఎలాంటి ప్రణాళిక లేదని, బతుకుదెరువు కష్టాల నుంచి దృష్టి మరల్చి విభజనను సద్వినియోగం చేసుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. అయితే దీనికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఏకతాటిపై నిలబడాలని, ఇలాంటి కార్యక్రమాలకు సీపీఐ(ఎం) ముందుంటుందని తెలిపారు.ప్రతిపక్షాల ఓట్లను ఏకీకృతం చేయడం వల్ల కేవలం 37 శాతం ఓట్లు వచ్చిన పార్టీ (బీజేపీ) అధికారంలోకి వచ్చే పరిస్థితి రాదని అన్నారు. ప్రతిపక్షాల ఐక్యత ఇప్పుడు గణనీయంగా ఊపందుకున్నదనీ, వామపక్ష, లౌకిక, ప్రజాస్వామ్య పార్టీల ఐక్యతతోనే బీజేపీని ఓడించవచ్చని పేర్కొన్నారు. 1996, 1998, 2004 మాదిరిగానే ఎన్నికల తరువాతే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే కూటమి ఏర్పడుతుందని స్పష్టం చేశారు. త్వరలో ప్రతిపక్ష పార్టీల సమావేశం నిర్వహించి వ్యూహాలు రచించనున్నట్లు తెలిపారు. రాజ్యాంగాన్ని, దేశాన్ని పరిరక్షించేందుకు, ప్రజల జీవనోపాధిని కాపాడుకునేందు బీజేపీని ఓడించాలని పిలుపు నిచ్చారు. కేరళలో కాంగ్రెస్, తమ పార్టీ ప్రత్యర్థులనీ, బీజేపీ అక్కడ ప్రధాన పోటీలో లేదని ఒక ప్రశ్నకు బదులిచ్చారు.

అనంతరం సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజాతో కూడా నితీశ్ సమావేశమయ్యారు. ప్రతిపక్షాల మధ్య రాజకీయంగా ఏకాభిప్రాయం కుదిరిన తరువాతే మిగతా విషయాలపై నిర్ణయం తీసుకుంటామని కూడా రాజా స్పష్టం చేశారు.. "ఆర్ఎస్ఎస్-బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్ష ఐక్యతపై చర్చించాం. దేశం గందరగోళంలో ఉంది. సమాజంలోని అన్ని వర్గాలు బీజేపీ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా గళం విప్పుతున్నాయి. లౌకిక, ప్రజాస్వామ్య శక్తుల ఐక్యతగో ప్రజాస్వామ్యాన్ని, ప్రజలను రక్షించడం తప్పనిసరి" అని అన్నారు. నితీశ్ కుమార్ ఐక్య ప్రయత్నాలకు ఆమ్ ఆద్మీ పార్టీ కూడా పూర్తి మద్దతునిస్తుందని హామీ ఇచ్చింది. కేంద్ర ఏజెన్సీల వేటలో మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా జైలు పాలైన తరువాత కేజ్రీవాల్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అంతకుముందు, ప్రతిపక్షాల ఐక్య ప్రయత్నాలకు దూరంగా ఉండటమే ఆప్ విధానంగా ఉండేది. ఒడిశాలో బీజేపీ విధ్వంసక ప్రయోగాలను ప్రారంభించినందున బీజేడీ కూడా ప్రతిపక్ష కూటమిలో చేరవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మూడు రోజుల ఢిల్లీ పర్యటనలో ఉన్న నితీశ్ కుమార్ శుక్రవారం ఎస్పీ నేత అఖిలేశ్ యాదవ్‌తో భేటీ కానున్నారు.

మత విభజనకు బీజేపీ పదును

- ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో కాషాయ పార్టీ చర్యలు
- బీజేపీ వ్యతిరేక శక్తులు ఏకం కావాలి
- వచ్చే ఏడాది ఎన్నికల తర్వాత కూటమికి ఒక రూపం : సీతారాం ఏచూరి

న్యూఢిల్లీ : దేశంలో 2024 సాధారణ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో బీజేపీ మత విభజన రాజకీయాలకు పదును పెడుతున్నదని సీపీఐ(ఎం) జనరల్ సెక్రెటరీ సీతారాం ఏచూరి ఆరోపించారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో రామ నవమి వేడుకల్లో భాగంగా పలు వర్గాల ప్రజల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయని ఆయన చెప్పారు. " 2024 (లోక్‌సభ ఎన్నికలు) సమీపిస్తున్నందున, ఎన్నికలు, రాజకీయ సమీకరణ కోసం మత విభజనకు పదును పెట్టడం బీజేపీకి ప్రధానంశంగా మారింది" అని ఒక పత్రికా సమావేశంలో ఏచూరి అన్నారు. ప్రస్తుతం ఘర్షణలు చోటు చేసుకున్న అనేక ప్రాంతాల్లో గతంలో రామనవమి వేడుకల సందర్భంలో ఎన్నడూ అల్లర్లు జరగలేదని తెలిపారు. బీజేపీ వ్యతిరేక శక్తులు ఏకం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

వచ్చే ఏడాది సాధారణ ఎన్నికల తర్వాత వాస్తవ బీజేపీ వ్యతిరేక కూటమికి ఒక రూపం ఏర్పడుతుందన్నారు. ఈ కూటమి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే స్థానంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ప్రతి రాష్ట్రానికి ప్రత్యేక రాజకీయ కూటమి ఉంటుందనీ, అయితే బీజేపీ వ్యతిరేక శక్తుల సమూహాన్ని పెంచుకోవాలన్నదే ఆలోచన అని ఏచూరి చెప్పారు. 1996, 2004లో రెండు సందర్భాల్లో కూటములు ఎన్నికల తర్వాతే ఏర్పడ్డాయని తెలిపారు. పశ్చిమ బెంగాల్, కేరళ, త్రిపుర వంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో పోటీ పడినప్పటికీ.. 2004లో కేంద్రంలో మన్మోహన్‌సింగ్ ప్రభుత్వానికి సీపీఐ(ఎం) మద్దతిచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అన్ని లౌకిక, ప్రజస్వామిక ప్రతిపక్షపార్టీలతో చర్చలు కొనసాగించాలని సీపీఐ(ఎం) నిర్ణయించిందని ఏచూరి తెలిపారు. " రాబోయే 2024 ఎన్నికల్లో ప్రతి రాష్ట్రంలో దేశభక్తి, లౌకిక ప్రతిపక్ష శక్తులను పెంచడానికి ఈ ప్రయత్నం ఉంటుంది. తద్వారా ప్రతిపక్షంలో విభజనను బీజేపీ అనుకూలంగా మార్చుకోలేదు" అని ఆయన అన్నారు.

బీజేపీ వ్యతిరేక శక్తిగా పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ విశ్వసనీయత ఎప్పుడూ ప్రశ్నార్థకంగానే ఉన్నదని తెలిపారు. రాజకీయాలు అంటే కేవలం నంబర్ల గురించి కాదనీ, స్థిరమైన మిత్రుడు ఎవరన్న కోణంలో దానిని చూడాలన్నారు. లెఫ్ట్, కాంగ్రెస్, ఇతర లౌకిక శక్తులను ఒంటరి చేయడమే తృణమూల్, బీజేపీల ఉద్దేశమైతే, భవిష్యత్తులో వారిద్దరు కలిసి ఏమి చేస్తారన్నదే ఇక్కడ అసలు విషయమని తెలిపారు. ఇటీవల భారత ముస్లింలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలు విచిత్రంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఆమె వాదన పూర్తిగా ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.

దేశంలో మోడీ పాలనలో గత ఎనిమిదేండ్లకు పైగా వాస్తవ వేతానాలు స్తబ్దుగా ఉన్నాయని చెప్పారు. ద్రవ్యోల్బణం పెరుగుదలతో ఒకవేళ వాస్తవ వేతనాలు స్తబ్దుగా ఉంటే ప్రజల వినియోగం తగ్గిందనీ, దానర్థం పేదరిక స్థాయిలు పెరుగుతున్నాయని ఏచూరి ఆందోళన వ్యక్తం చేశారు. గత పదేండ్లలో మెరుస్తున్న భారత్, బాధపడుతున్న భారత్ అనే రెండు భారత్‌లు ఏర్పడ్డాయనీ, ధనవంతులు ధనవంతులుగా.. పేదలు పేదలుగానే ఉంటున్నారని ఆయన తెలిపారు. కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ), గవర్నర్ వ్యవస్థ వంటివి దుర్వినియోగం అవుతున్నాయని ఏచూరి ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ నాశనమవుతున్నదని తెలిపారు.



నింగినంటిన స్మరణం భారతరత్నావిష్కరణం

(మొదటిపేజీ తరువాయి)

విగ్రహ విశేషాలు..

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం (ఏప్రిల్ 14న) ఆవిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ట్యాంక్‌బండ్ సమీపంలోని ఎన్టీఆర్ గార్డెన్ పక్కనున్న 11 ఎకరాల విస్తీర్ణంలో ఆయన విగ్రహాన్ని భారీఎత్తున ఏర్పాటు చేయాలని ప్రభుత్వం 2016లో నిర్ణయించింది. దాని రూపకల్పన బాధ్యతను కేపీసీ ప్రయివేటు లిమిటెడ్ నిర్మాణ సంస్థకు అప్పగించింది. ప్రధాన శిల్పిగా పద్మభూషణ్ రామ్ వన్‌జీ సుతార్ వ్యవహరించారు. ఆయన కుమారుడు అనిల్ సుతార్ కూడా ఆ ప్రక్రియలో పాలుపంచుకున్నారు. విగ్రహం తయారీకి 353 టన్నుల ఉక్కు, 112 టన్నుల కాంస్యాన్ని ఉపయోగించారు. ఎండలకు,వానలకు సైతం చెక్కుచెదరకుండా ఎక్కువ కాలం మన్నిక కలిగి ఉండే విధంగా విగ్రహాన్ని అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో నిర్మించారు. విగ్రహం కింది భాగం (బేస్‌మెంట్) ఢిల్లీలోని ప్రస్తుత పార్లమెంటును పోలి ఉంటుంది. విగ్రహం ఎత్తు 125 అడుగులు కాగా, బేస్‌మెంట్ ఎత్తు 50 అడుగులు. విగ్రహం బరువు 465 టన్నులు. వెడల్పు 45 అడుగులు. ప్రాంగణ విస్తీర్ణం విశాలమైన 11 ఎకరాలతో ఉంది. విగ్రహం చుట్టుపక్కల 2.93 ఎకరాల విస్తీర్ణం పచ్చటి మొక్కలతో, గడ్డి మైదానంతో ఆహ్లాదకరంగా ఉండబోతున్నది. విగ్రహం నిర్మాణం ఖర్చు రూ.145 కోట్లు. రాష్ట్ర ప్రభుత్వమే ఈ వ్యయాన్ని భరించింది. విగ్రహం సమీపంలో 27,556 చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు అంతస్తుల విశాల భవనాన్ని నిర్మించారు. ఈ భవనంలో అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించిన మ్యూజియం, గ్రంథాలయం, ఆయన రచనలు ఉంటాయి. సభలు సమావేశాలు నిర్వహించుకోవటానికి ఒక కాన్ఫరెన్స్ హాల్‌ను కూడా ఏర్పాటు చేశారు.

స్మృతివనంలో..

మరో వైపు అంబేద్కర్ విగ్రహంతోపాటు స్మృతివనాన్ని సైతం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. విగ్రహం చుట్టూ రాక్ గార్డెన్, ల్యాండ్ స్కేప్ ఏరియా, ప్లాంటేషన్, మెయిన్ ద్వారం, ర్యాంప్, వాటర్ ఫౌంటెయిన్, శాండ్ స్టోన్ ఆర్ట్ వర్క్స్, జీఆర్సీ, ఫాల్స్ సీలింగ్, లిఫ్ట్, పార్లమెంట్ బిల్డింగ్ ఆకృతిలో బేస్ మెంట్, మెయిన్ బిల్డింగ్ లోపల ఆడియో, విజువల్ కాన్ఫరెన్స్ హాల్, మ్యూజియం, లైబ్రరీతోపాటు విగ్రహం వద్దకు చేరుకునేందుకు మెట్లదారి వంటివి ఉన్నాయి. అంబేద్కర్ జీవితానికి సంబంధించిన అన్ని విశేషాలను ఇక్కడ తెలుసుకోవచ్చు.

ఏడాది అనుకుంటే.. ఏడేళ్లు పట్టింది!

2016లో అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా హైదారాబాద్ నగరంలో 125 అడుగులతో కూడిన ఈ ప్రతిష్టాత్మక నిర్మాణాన్ని చేపట్టాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. అదే ఏడాది ఏప్రిల్ 14 (అంబేద్కర్ జయంతి)న ఎన్టీఆర్ గార్డెన్ సమీపంలో శంకుస్థాపన చేశారు. 2017 ఏప్రిల్ 14లోపు విగ్రహ నిర్మాణం పూర్తి కావాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఏడాదిలోపే పని పూర్తి చేయాలనుకున్నప్పటికీ వివిధ కారణాలతో ఆలస్యమవుతూ వచ్చింది. విగ్రహ నిర్మాణం, స్మృతివనం పూర్తి స్థాయిలో ఏర్పాటయ్యేందుకు ఏకంగా ఏడేళ్ల సమయం పట్టింది. చివరకు అన్ని పనులు పూర్తి చేసుకుని శుక్రవారం ఆవిష్కరణ జరుపుకోనున్నది.

విశ్వమానవుడు అంబేద్కర్

(మొదటిపేజీ తరువాయి)

ఖాయమనీ, జీవితంలో ఎదురయ్యే అడ్డంకులను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలనే తాత్వికతకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితమే నిదర్శనమని పేర్కొన్నారు. వర్ణం, కులం పేరుతో వివక్షను, అంటరానితనం అనే సామాజిక దురాచారాన్ని చిన్నతనం నుంచే ఎదుర్కొన్నా.. ఏనాడూ వెనకడుగు వేయని ధీరోదాత్తుడు అని కొనియాడారు. సమస్త శాస్త్రాలను ఔపోసన పట్టిన అంబేద్కర్.. ప్రజాస్వామ్యం, వర్ణ నిర్మూలన, అంటరానితనం, మతమార్పిడులు, స్త్రీల హక్కులు, మతం, ఆర్థిక సంస్కరణలు, చరిత్ర, ఆర్థికవ్యవస్థ తో పాటు అనేక అంశాలపై చేసిన రచనలు, ప్రసంగాలు, విమర్శలు యావత్ ప్రపంచాన్ని ఆలోచింపచేశాయని వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగానికి రూపమిచ్చిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. నేడు దేశంలో అణగారిన వర్గాలు అనుభవిస్తున్న ఫలాలు అంబేద్కర్ తన మేధస్సుతో మదించి సమకూర్చినవేనని తెలిపారు. ప్రపంచంలోనే మరెక్కడా లేని విధంగా హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ మహా విగ్రహాన్ని ఆయన జయంతి రోజున ప్రతిష్టించడం తెలంగాణ రాష్ట్రానికే కాకుండా యావత్ దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మూలమైన రాజ్యాంగంలో ఆర్టికల్ 3ను పొందుపరిచిన తెలంగాణ బాంధవుడు అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల కొనసాగింపులో భాగంగా దేశంలోనే మరెక్కడా లేని విధంగా రాష్ట్ర నూతన సచివాలయానికి 'డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం' అనే పేరు పెట్టి ఆయన్ను స్మరించుకుంటున్నామని తెలిపారు. అన్ని పథకాలతో పాటు సామాజిక వివక్షకు గురవుతున్న ఎస్సీ సామాజిక తరగతుల అభ్యున్నతికి ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. దళితుల కోసం గురుకుల పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్య, షెడ్యూల్డ్ కులాలు, తెగల ప్రత్యేక ప్రగతి నిధి, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ ద్వారా 20 లక్షల రూపాయల ఆర్థిక సాయం, ఎస్సీలకు నైపుణ్య శిక్షణ, ఎస్సీ పారిశ్రామికవేత్తలకు రాయితీలు, దళితులను ఎంటర్ ప్రెన్యూర్లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో టీఎస్‌ప్రైడ్, దళితులకు మూడెకరాల భూ పంపిణీ, ఎస్సీలకు 101 యూనిట్ల వరకు ఉచిత్ విద్యుత్ వంటి ఎన్నో పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించారు. దళితుల జీవితాల్లో గుణాత్మక మార్పే లక్ష్యంగా తీసుకొచ్చిన దళితబంధు పథకం దేశ చరిత్రలోనే విప్లవాత్మక పథకంగా మారిందని తెలిపారు. తెలంగాణలోని దళిత సమాజం భారతదేశానికే ఆదర్శంగా నిలవబోతున్నదని స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆశయాలను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తున్నదని తెలిపారు. తెలంగాణ స్ఫూర్తితో దేశంలో దళిత సకల జనుల సంక్షేమానికి తమ కృషి కొనసాగుతూనే ఉంటుందని సీఎం పునరుద్ఘాటించారు.

సంక్షోభంలో సమాజం..

(మొదటిపేజీ తరువాయి)

ఆలోచనలు చేసింది. వీహెచ్‌పీ నిర్వహించిన ధర్మసంసద్ భారత రాజ్యాంగం హిందువులకు వ్యతిరేకంగా ఉన్నదనీ, దాని స్థానంలో హిందూ రాజ్యాంగాన్ని రూపొందించుకోవాలని తీర్మానించింది. మనుస్మృతిలో గొప్ప సమతా ధర్మమున్నదనీ, భారత రాజ్యాంగం కన్నా అదెంతో ఉన్నతమైందని ప్రకటించింది. ఈ రకంగా మొదటి నుంచీ రాజ్యాంగం పట్ల బీజేపీ వ్యతిరేక వైఖరితోనే ఉంది. వాజ్‌పాయ్ కాలంలో రాజ్యాంగ సమీక్షకు జస్టిస్ వెంకటాచలమయ్య నేతృత్వంలో ఒక కమిటీ వేశారు. రాజ్యాంగాన్ని మార్చటానికి ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా ఉందని గుర్తించాకే ఆ ప్రయత్నాన్ని వాయిదా వేసుకున్నారు. కానీ ఎప్పటికైనా రాజ్యాంగాన్ని మార్చటం వాళ్ల లక్ష్యం.తమ మతోన్మాదంలోకి దళితులను కూడా లాగటానికి అంబేద్కర్ మాటలను సందర్భ శుద్ధి లేకుండా ఉటంకిస్తూ సంఘ్ పరివార్ శక్తులు ఆయన్ని కూడా వాడుకోవటానికి ప్రయత్నిస్తున్నాయి.

ప్రస్తుతం మనుస్మృతి బాటలో బీజేపీ నడుస్తున్నదన్న విమర్శ ఉన్నది ఇది సహేతుకమైన విమర్శేనా?

నిజమే..రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కులు ఒకటొకటిగా రాలిపోతున్నాయి. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం నలిగిపోతున్నది. పౌరులు ఏ దుస్తులు వేసుకోవాలి, ఏ భాష మాట్లాడాలి, ఏమేం చదవాలి, ఏమేం చదవకూడదు, ఏం తినాలి, ఏం తినకూడదు అనేది కూడా మనువాదులు నిర్ణయించే పాడుకాలం వచ్చింది. మనుస్మృతి విధానాలు ఇప్పటికే ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో అమల్లో ఉన్నాయి. లైంగిక దాడులు చేసినా, హత్యలు చేసినా, కులం పేరుతో వెలివేసినా అడగటానికి వీలు లేదు. ఇది మన ఖర్మ అని సరిపెట్టుకోవాలంటున్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం తదితర అంశాలకు వారి రాజ్యాంగంలో చోటుండదు. ప్రజాస్వామ్యం, లౌకిక విలువలకు తావుండదు. వీటిని ధ్వసం చేయటమే ప్రస్తుతం బీజేపీ కర్తవ్యంగా ఉంది. ఈ నేపథ్యంలో అంబేద్కర్ ఆలోచనలను, రాజ్యాగ విలువలను రక్షించుకునేందుకు కృషి చేయాల్సిన బాధ్యత ఉంది.

విద్యాలయాల అప్పులు విద్యార్థులకు తిప్పలు

(మొదటిపేజీ తరువాయి)

ర్యాలీలతో క్యాంపస్‌ను హోరెత్తించారు. ఫీజుల పెంపుపై యాజమాన్యం తీరు గురించి సోషల్ మీడియాలో తీవ్ర ప్రచారం చేశారు. పెంచిన ఫీజులను విద్యాసంస్థ వెనక్కి తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. అయితే, విద్యార్థుల నిరసనలకు స్పందించామని చెప్పుకోవడానికి యాజమాన్యం ఆగస్టు మొదటి వారంలో కేవలం మెస్ ఫీజులను తగ్గించింది. అయితే, ఈ మెస్ ఫీజుల తగ్గింపుతో తమకు ఒరిగేది ఏమీ ఉండదనీ, పెంచిన సెమిస్టర్, ఇతర ఫీజులను తగ్గించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. సంస్థ యాజమాన్యం ఫీజులను పెంచే నిర్ణయం ఏమాత్రమూ సరికాదని, ఇది తమ లాంటి విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, హెచ్ఈఎఫ్ఏ ఏర్పాటే సరికాదని కొందరు విద్యావేత్తలు, నిపుణులు వాదించారు. దీని ఏర్పాటుతో కేంద్రం విద్యాసంస్థల కార్యకలాపాల్లోకి చొరబడేయత్నం చేస్తున్నదని ఆరోపించారు. ఇందుకు ఐఐటీ బాంబేనే ఒక ఉదాహరణ అంటూ వారు తెలిపారు. దేశంలోని పలు ప్రతిష్టాత్మక ప్రభుత్వ యూనివర్సిటీల్లో ఇవే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ముఖ్యంగా, ప్రభుత్వ విద్యాసంస్థలకు వచ్చేవారిలో అధికంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఆర్థికంగా వెనబడిన వర్గాల విద్యార్థులే ఉంటారనీ, యూనివర్సిటీల రుణాల భారం వారిపైనే పడుతున్నదని విద్యావేత్తలు, నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రలోని మోడీ సర్కారు ఇలాంటి నిర్ణయాలను వెనక్కి తీసుకొని, విద్యార్థులపై భారం పడకుండా చూడాలని వారు

చెంతనే డ్యాం... అయినా 'గుక్క'కు చేరని నీరు

- పది రోజులుగా రాని నల్లా నీరు
- విలవిల్లాడుతున్న గ్రామస్థులు
- పట్టించుకోని పంచాయతీ సిబ్బంది
- గ్రామ పంచాయతీ ఎదుట గ్రామస్థుల ఆందోళన
- ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వేడుకోలు

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా ఉంది తిమ్మాపూర్ మండలం వచ్చునూరు గ్రామస్తుల పరిస్థితి. చెంతనే మానేరు డ్యాం ఉన్నప్పటికీ ... తాగునీటికి కనీసం గుక్కెడు నీరు లేక విలవిల్లాడుతున్నారు. గత పది రోజులుగా నల్లా నీరు విడవకపోవడం, వీధి లైట్లు వెలగకపోవడం, గ్రామాన్ని శుభ్రపరచక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఖాళీ బిందెలతో గురువారం గ్రామ పంచాయతీ ఎదుట మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు. వచ్చునూరు గ్రామంలో నెలకొన్న సమస్యలు, పరిస్థితులపై 'నవతెలంగాణ' ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-తిమ్మాపూర్:

తిమ్మాపూర్ మండలంలోని లోయర్ మానేరు డ్యామ్ ముంపు గ్రామంలో వచ్చునూరు గ్రామం ఒకటి. గ్రామ జనాభా సుమారు 15 వందల మంది. గ్రామ పంచాయతీలో ఒక పంపు డ్రైవర్, ఒక ఎలక్ట్రీషియన్, ఒక సఫాయి కార్మికురాలు పని చేస్తున్నారు. గ్రామస్తులకు తాగునీరు అందించేందుకు రెండు బావులు, 4 పైప్ లైన్లు, ఒక మోటారు ఉన్నాయి. అయితే గత నాలుగు రోజులుగా గ్రామంలో నల్లా నీళ్ల రాకపోవడం, వీధి లైట్లు వెలగపోవడం, గ్రామంలో చెత్తా చెదారం పేరుకుపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చివరికి గురువారం ఆందోళన బాట పట్టారు. మహిళలు ఖాళీ బిందెలతో గ్రామ పంచాయతీ ఎదుట నిరసనకు దిగారు. గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, అధికారులు తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

జీతాలు ఇవ్వకపోవడమే కారణమా...?



గ్రామ పంచాయతీ కార్యాలయం

గ్రామంలో పనిచేసే గ్రామ పంచాయతీ సిబ్బంది పంపు డ్రైవర్, ఎలక్ట్రీషియన్, సఫాయి కార్మికురాలికి సంవత్సర కాలంగా పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ జీతాలు ఇవ్వడం లేదని, అందుకే వారు సరిగా పని చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రతి నెలలో పదిరోజుల పాటు...

ప్రతి నెలలో పది రోజుల పాటు నల్లా నీళ్లు ఇవ్వరని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎండాకాలం కావడంతో ఉదయం పూట వంట, ఇంటి పనులు పూర్తి చేసుకుని కూలి, పొలం పనులకు వెళదామనుకుంటే నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మానేరు రిజర్వాయర్‌కు ఆనుకొని ఉన్న గ్రామానికి నీళ్ల అందించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు.

తమకు సంవత్సరకాలంగా జీతాలు రావడం లేదని పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా తమ సమస్యలు పట్టించుకోవడం లేదని గ్రామ పంచాయతీ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని జీతాలు అందించాలని కోరుతున్నారు.

కలెక్టర్ చొరవ తీసుకోవాలి

యు.శ్రీనివాస్ - సీఐటీయూ జిల్లా అధ్యక్షులు


ఖాళీ బిందెలతో ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

వచ్చునూర్ గ్రామంలో నెలకొన్న సమస్యలపై కలెక్టర్ చొరవ తీసుకుని పరిష్కరించాలి. ప్రతి నెలలో 10 రోజుల పాటు నీళ్ల ఇవ్వకపోవడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నీళ్ల లేక బంధువులు, పిల్లలు గ్రామానికి రావడానికి ఇబ్బంది పడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో ప్రజలు చేసే ఆందోళన, పోరాటాలకు ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యత వహించాల్సి ఉంటుంది.


యు.శ్రీనివాస్

సీఐటీయూ పాదయాత్ర



పాదయాత్ర నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-కరీంనగర్: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కరీంనగర్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కళాభారతి నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ..అంబేద్కర్ జయంతి సందర్భంగా సామాజిక న్యాయం, భారత రాజ్యాంగం పరిరక్షణ కోసం, కుల వివక్షత నిర్మూలన కోసం, మనుషులంతా సమానం, అంటరానితనం నిర్మూలన కోసం, ప్రభుత్వ రంగాల పరిరక్షణ కోసం, కనీస వేతనాలు అమలు కోసం, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, రిజర్వేషన్ల సాధన కోసం ఈ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను విస్మరించి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక రాజ్యాంగ సంస్థలను తమ గుత్తాధిపత్యంలోకి తీసుకొని ప్రశ్నించేవాడిని దేశద్రోహులుగా, బీజేపీని మాత్రమే ఈ దేశంలో ఉండే విధంగా అనేక మందిని నిర్బంధిస్తుందన్నారు. మాట్లాడే స్వేచ్ఛ లేకుండా నియంతగా వ్యవహరిస్తుందన్నారు. దీన్ని సీఐటీయూ తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ పాదయాత్ర నిర్వహించామని తెలిపారు. రాబోయే రోజుల్లో కార్మిక హక్కుల సాధన కోసమే కాకుండా సామాజిక అణిచివేతలపై, కుల వివక్ష నిర్మూలన కోసం, అంటరానితనం నిర్మూలన కోసం, సమానత్వం కోసం సీఐటీయూ పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గీట్ల ముకుంద రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుడికందుల సత్యం, శ్రీనివాస్, జనగాం రాజమల్లు, జిల్లా సహాయ కార్యదర్శి పున్నం రవి, జిల్లా కోశాధికారి రాజేశం, జిల్లా కమిటీ సభ్యులు జేఎల్ నరసింహారెడ్డి, కదిరే రమేష్, నగర కన్వీనర్ పుల్లెల మల్లయ్య, నాయకులు విద్యాసాగర్ రావు, శ్రీనివాస్, తూముల కుమార స్వామి, జగదీష్, మల్లారెడ్డి, సారయ్య, ఎల్లయ్య, తిరుమలయ్య, ప్రభాకర్ రెడ్డి, చక్రపాణి, కాల్వ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనుల పరిశీలన

నవతెలంగాణ-చొప్పదండి: చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ నుండి ఝాన్సీ స్కూల్ వరకు రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. ఈ పనులను చొప్పదండి మున్సిపల్ కౌన్సిల్ ఫోరం అధ్యక్షులు మాదూరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఎండి అజ్జు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజల ఇబ్బందులు గమనించి మరమ్మతు పనులు చేయిస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.


పనులను పరిశీలిస్తున్న ప్రజా ప్రతినిధులు

స్వయంపాలనలో పల్లెల్లో అభివృద్ధి పరుగులు

మండుటెండల్లో
మత్తడి దుంకుతున్న చెరువులు
పల్లె ప్రగతిలో మారిన గ్రామ స్వరూపాలు
ఇచ్చిన హామీలతో పాటు..ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తున్నాం..
రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ-కరీంనగర్ రూరల్ :

పల్లె ప్రగతితో గ్రామాల స్వరూపాలే మారిపోయాయని, స్వయంపాలనలో పల్లెలు అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం బహదూర్ ఖాన్ పేట, నగునూరు గ్రామాల్లో మంత్రి గంగుల గురువారం పర్యటించారు. గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగులకు.. గ్రామస్తులు, బీఆర్ఎస్ శ్రేణులు గజమాలను అలంకరించి ఘన స్వాగతం పలికారు. తొలుత 10 లక్షలతో నిర్మించనున్న రెడ్డి సంక్షేమ సంఘం ఫంక్షన్ హాల్‌కు కొబ్బరి కాయ కొట్టి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం అక్కడి నుండి దర్గా వద్దకు చేరుకుని 3.68 లక్షలతో తాహెర్ కొండాపూర్ నుండి బల్కంపేట వరకు నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అక్కడి నుండి నేరుగా గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణ స్థలం వద్దకు చేరుకుని 5 లక్షలతో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పనులు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని, అవసరమైతే మరిన్ని నిధులను అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నగునూర్‌లో తొలుత 40 లక్షల ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని అలపించారు. అనంతరం పక్కనే నూతనంగా నిర్మించిన మహిళా సంఘం భవనాన్ని, ఆ తర్వాత గౌడ సంఘం భవనాలను ప్రారంభించారు. అక్కడి నుండి పోచమ్మ ఆలయం వద్దకు చేరుకొని పొచమ్మకుంట నుండి ఆర్అండ్‌బి రోడ్డు వరకు 2 కోట్ల 44 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పక్కనే నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇప్పుడు కొన్ని పనులకు మాత్రమే శంకుస్థాపన చేశానని... మిగిలిన పనులపై మరోసారి సమీక్షించుకుని నిధులు కేటాయించి పనులను పూర్తి చేస్తానని హామి ఇచ్చారు. నేను మీ బిడ్డనని... మీరు ఆశీర్వదించి నా చేతులను బలోపేతం చేస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. గతంలో దరఖాస్తు ఇచ్చి దండం పెట్టినా పట్టించుకున్న పాపాన పోలేదని, కానీ నేను మీ వాడిగా ఇచ్చిన హామీలతో పాటు... ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తున్నానన్నారు. గతంలో రైతన్నలు సాగు, తాగు నీటి కోసం అరిగోస పడ్డారని, సీఎం కేసీఆర్ ముందుచూపుతో కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టి సాగు నీటి ఇబ్బందులు తొలగించడంతో మండుటెండల్లో సైతం చెరువులు మత్తడి దుంకుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, జెడ్పీటీసీ పురమల్ల లలిత శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి గంగుల కమలాకర్

నేడు అంబేద్కర్ మనవడి రాక

నవతెలంగాణ-హుజురాబాద్:

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం ఏడు గంటలకు అంబేద్కర్ మనుమడు ప్రకాష్ యశ్వంత్ అంబేద్కర్ హుజురాబాద్‌కు రానున్నాడు. నేడు అంబేద్కర్ జయంతి సందర్భంగా బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించనున్నారు.



ఆత్మీయ సమ్మేళనాల పేరిట ప్రజల ప్రాణాలు తీస్తారా?

బీఎస్పీ నేతల విమర్శ

నవతెలంగాణ-గంగాధర : ఆత్మీయ సమ్మేళనాల పేరిట బీఆర్ఎస్ నేతలు ప్రజల ప్రాణాలు తీస్తున్నారంటూ బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఇంచార్జి కొంకటి శేఖర్, అసెంబ్లీ అధ్యక్షుడు నల్లాల రాజేందర్ విమర్శించారు. గంగాధర మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.. ఏప్రిల్ 12వ తేదీన చీమలపాడులో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంతో ఇరువురు ప్రాణాలు కోల్పోగా, పలువురు అంగవికలులు అయ్యారన్నారు. బీఆర్ఎస్ నాయకుల నిర్లక్ష్యం, మితిమీరిన అత్యుత్సాహం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపించారు. తొమ్మిదేళ్ల పాలనలో పేదలకు న్యాయం చేయపోగా, వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే దురుద్దేశ్యంతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. అమాయక ప్రజలు, పేదలంతా ఆత్మీయ సమ్మేళనాలకు దూరంగా ఉండాలని, అధికార పార్టీ బెదిరింపులు, బుజ్జగింపులకు లొంగి ప్రాణాలు తీసుకోవద్దని కోరారు. మరణించిన కుటుంబాలకు రూ. కోటి, ఒకరికి ఉద్యోగం, గాయపడ్డ వారికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేపై హత్యానేరం కింద క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆత్మీయ సమ్మేళనాలు రద్దు చేయాలని, విచ్చలవిడి మద్యం పంపిణీ, అనుమతి లేని బాణ సంచాల ప్రయోగాన్ని అరికట్టాలని అన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కార్యదర్శి శనిగరపు నరేష్, గంగాధర మండల అధ్యక్షుడు పొత్తూరి సురేష్, ఉపాధ్యక్షులు బంధారకంటి సమేల్, దేవేందర్ పాల్గొన్నారు.


విలేకర్లతో మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

అల్ఫోర్స్ విద్యార్థికి 'యువిక' కార్యక్రమానికి ఆహ్వానం

నవతెలంగాణ-కరీంనగర్:

విద్యార్థులకు సాంకేతిక అవగాహన కల్పించాలని, సృజనాత్మకత పెంపొదించి సమాజంలో ఉత్తమంగా రాణించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్‌లోని స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్-టెక్నో స్కూల్‌లో పాఠశాలకు చెందిన విద్యార్థికి ప్రతిష్టాత్మక యువిక-2023 కార్యక్రమానికి ఆహ్వానం రావడం పట్ల ప్రత్యేక అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి విధిగా కొత్త విషయాలను నేర్చుకోవడానికి ఆసక్తి ప్రదర్శించాలన్నారు. ప్రతి విద్యార్థి దృఢ సంకల్పంతో ముందుకు పయనించి అద్భుతాలను ఆవిష్కరించాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా ముందుకు కొనసాగాలని కోరారు. ఇటీవల పాఠశాలకు చెందిన దేవష్ (9వ తరగతి) అత్యుత్తమంగా భారత అంతరిక్ష సంస్థ ఇస్రో నిర్వహించిన ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో అసమాన ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా త్వరలో శ్రీహరి కోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో నిర్వహింపబడే 2 వారాల శిక్షణ సదస్సులో పాల్గొనటానికి ఆహ్వానం వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా నుంచి ఏకైక విద్యార్థి అని సంతోషం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లాకు వన్నె తేవడం పట్ల జిల్లా విద్యాధికారి సిహెచ్‌వీఎస్ జనార్ధన రావు, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, తదితర అధికారులు అభినందించారని తెలిపారు. అనంతరం విద్యార్థినికి పుష్పగుచ్ఛం అందజేసి భవిష్యత్తులో గొప్ప విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థిని అభినందిస్తున్న నరేందర్ రెడ్డి

BEFORE THE CHIT ARBITRATOR /
DEPUTY REGISTRAR OF CHITS,
AT : : KARIMNAGAR
A.R.B. NO. 397 OF 2022
Between
SHRIRAM CHITS PVT. LTD, Branch;Metpally
.....Disputant
AND
Padakanti Krishnaveni & OTHERS
......Opponents
TO
2. Janga Srihari, S/o.Mondaiah, Age: 39 years, Occ: Junior Asisstant, Emp.No. 1544504, O/o MPDO, Ibrahimpatnam, Dist. Karimnagar, R/o H.No.3-3-50/A,Boiwada, Dist.Karimnagar.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 27-04-2023** for your appearance. On that day you have you appear in person **at 11-00 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

BEFORE THE CHIT ARBITRATOR /
DEPUTY REGISTRAR OF CHITS,
AT : : KARIMNAGAR
A.R.B. NO. 395 OF 2022
Between
SHRIRAM CHITS PVT. LTD, Branch.Metpally.
.....Disputant
AND
Avunoori Anjaiah, & OTHERS
......Opponents
TO
1. Avunoori Anjaiah, S/o.Rama Lingam, Age: 62 Yrs, Occ : Retired Employee, R/o H.No.5-6-92/F, Kapuwada, Dist.Karimnagar.
2. Uppula Srinivas, S/o.Kanakaiah, Age: 35 years, Occ: Typist, Emp.No.1548122, O/o Superintendent of Irrigation Department, Karimnagar, R/o H.No.B-66, LMD Colony, Mdl.Thimmapoor, Dist. Karimnagar.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 27-04-2023** for your appearance. On that day you have you appear in person **at 11-00 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

BEFORE THE CHIT ARBITRATOR /
DEPUTY REGISTRAR OF CHITS,
AT : : KARIMNAGAR
A.R.B. NO. 619 OF 2022
Between
SHRIRAM CHITS PVT. LTD, Branch;Godavarikhani.
.....Disputant
AND
Rajesh Madishetty, & OTHERS
......Opponents
TO
2. Kakkirala Suman, S/o.Kishan, Age: 39 years, Occ: Branch Manager, Emp.No. 698379, O/o Andhra Bank, Chelgal, Dist. Jagitial, R/o Harihara Nagar, Road No.3, Kothayaswada, Dist. Karimnagar.
3. Banoth Rajesh, S/o.Kishan, Age: 30 years, Occ: Clerk, Emp.No. 768055, O/o Andhra Bank, R/o H.No.1-4, Raikal, Dist. Jagitial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 27-04-2023** for your appearance. On that day you have you appear in person **at 11-00 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

BEFORE THE CHIT ARBITRATOR /
DEPUTY REGISTRAR OF CHITS,
AT : : KARIMNAGAR
A.R.B. NO. 266 OF 2022
Between
SHRIRAM CHITS PVT. LTD, Branch;Karimnagar I.
.....Disputant
AND
Singarapu Naresh Kumar & OTHERS
......Opponents
TO
3. Mudike Renuka, D/o.Rajaiah, Age: 29 years, Occ: PET, Emp.No.1844316, O/o ZPHS, Ramavaram, Mdl.Husnabad, Dist. Siddipet, R/o H.No.2-95/1, Vil.Choutapalle, Mdl.Husnabad, Dist. Siddipet.
5. Singarapu Raju, S/o. Anjaiah, Age: 28 years, Occ: Hospital Asisstant, Emp.No. 24329801529, O/o The South Central Railway, Secundrabad, R/o H.No.1-74/13/11, Vil.Chekkapalli, Mdl. Vemulawada, Dist. Rajanna Sircilla.
6. Gangadhara Shankaraiah, S/o. Rajaiah, Age: 38 years, Occ: Civil Contractor, R/o H.No.2-87/2, Vil. Ananthapalle, Mdl. Boinipally, Dist. Rajanna Sircilla.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 27-04-2023** for your appearance. On that day you have you appear in person **at 11-00 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

BEFORE THE CHIT ARBITRATOR /
DEPUTY REGISTRAR OF CHITS,
AT : : KARIMNAGAR
A.R.B. NO. 399 OF 2022
Between
SHRIRAM CHITS PVT. LTD, Branch;Metpally.
.....Disputant
AND
Bandari Krupal, & OTHERS
......Opponents
TO
1. Bandari Krupal, S/o.Rajalingam, Occ: Vyshnavi Medicals, R/o H.No.1-3-402/2, Chaitanyapuri, Mdl.Metpally, Dist. Jagitial.
2. Nandarapu Ravinder, S/o.Linganna, Age: 53 years, Occ: Record Asisstant, Emp.No. 1339224, O/o Govt.High School, Khanapoor, H.No.5-11-51/71/6, Nirmal, Dist. Nirmal.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 27-04-2023** for your appearance. On that day you have you appear in person **at 11-00 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

BEFORE THE CHIT ARBITRATOR /
DEPUTY REGISTRAR OF CHITS,
AT : : KARIMNAGAR
A.R.B. NO. 401 OF 2022
Between
SHRIRAM CHITS PVT. LTD, Branch;Karimnagar-I.
.....Disputant
AND
Kallepally Kumar, & OTHERS
......Opponents
TO
2. Bandi Ravikumar, S/o.Kondaiah, Age: 46 years, Occ:Junior Assistant, Emp.No. 2126461, O/o Chief Engineer Kaleshwaram Project, LMD Coloney, Dist. Karimnagar, R/o H.No.9-9-280, Ramnagar, Dist. Karimnagar.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 27-04-2023** for your appearance. On that day you have you appear in person **at 11-00 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

BEFORE THE CHIT ARBITRATOR /
DEPUTY REGISTRAR OF CHITS,
AT : : KARIMNAGAR
A.R.B. NO. 400 OF 2022
Between
SHRIRAM CHITS PVT. LTD, Branch;Karimnagar I.
.....Disputant
AND
Ramancha Parsharamulu, & OTHERS
......Opponents
TO
3. Ambala Mounika, D/o.Upender, Age: 28 years, Occ: Asst Executive Engineer, Dy.Excutive Engineer, RWS & MB Intra, Metpally R/o H.No.3-32, Vallabhapur Karimnagar.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 27-04-2023** for your appearance. On that day you have you appear in person **at 11-00 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

BEFORE THE CHIT ARBITRATOR /
DEPUTY REGISTRAR OF CHITS,
AT : : KARIMNAGAR
A.R.B. NO. 623 OF 2022
Between
SHRIRAM CHITS PVT. LTD, Branch;Godavarikhani.
.....Disputant
AND
Jakkula Sai Kumar, & OTHERS
......Opponents
TO
3. Bonkoori Sudhakar, S/o.Pochaiah, Age: 54 years, Occ: EP Fitter, Emp.No. 01475240, O/o The SCCL Limited, Godavarikhani, R/o H.No.2-1-356, Ambedkar Nagar, Dist. Peddapalli.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 27-04-2023** for your appearance. On that day you have you appear in person **at 11-00 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

BEFORE THE CHIT ARBITRATOR /
DEPUTY REGISTRAR OF CHITS,
AT : : KARIMNAGAR
A.R.B. NO. 634 OF 2022
Between
SHRIRAM CHITS PVT. LTD, Branch;Sircilla.
.....Disputant
AND
Kodam Gangadhar, & OTHERS
......Opponents
TO
4. pathuri Ganesh Reddy, S/o.Raji Reddy, Age: 40 years, Occ: Senior Asisstant, Emp.No.1547091, O/o Nagara Panchayath, Vemulawada, Dist. Rajanna Sircilla, R/o H.No.8-3-205/2/2, Bhagath Nagar, Dist. Karimnagar.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 27-04-2023** for your appearance. On that day you have you appear in person **at 11-00 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

BEFORE THE CHIT ARBITRATOR /
DEPUTY REGISTRAR OF CHITS,
AT : : KARIMNAGAR
A.R.B. NO. 271 OF 2022
Between
SHRIRAM CHITS PVT. LTD, Branch;Godavarikhani.
.....Disputant
AND
Gajaboina Rajamouli, & OTHERS
......Opponents
TO
3.Pusala Anjaneyulu, S/o.Kanakaiah, Age: 37 years, Occ: General Mazdoor, Emp.No. 01012628, O/o The SCCL Limited, GDK 11 A Incline, Godavarikhani, Dist. Peddapalli.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 27-04-2023** for your appearance. On that day you have you appear in person **at 11-00 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

BEFORE THE CHIT ARBITRATOR /
DEPUTY REGISTRAR OF CHITS,
AT : : KARIMNAGAR
A.R.B. NO. 156 OF 2022
Between
SHRIRAM CHITS PVT. LTD, Branch;Karimnagar I.
.....Disputant
AND
Mohammed Salauddin, & OTHERS
......Opponents
TO
4. Gundala Raju, S/o. Shankaraiah, Age: 43 years, Occ: Postal Asisstant, Emp.No. 10164865, O/o Post Master, Dist. Peddapally, R/o H.No.2-63, Arepally, Dist. Karimnagar.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 27-04-2023** for your appearance. On that day you have you appear in person **at 11-00 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

మత సామరస్యానికి ప్రతీక 'ఇఫ్తార్ విందు'

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-రాయికల్

మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు జరుపుకుంటున్నారని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. గురువారం రాయికల్ పట్టణంలోని షాదీ ఖానాలో కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ హాజరయ్యారు. పండుగలు మత సామరస్యానికి ప్రతీకగా



జరుపుకోవడం స్నేహ భావాన్ని పెం పొంది స్తాయని అన్నారు. ఈ కార్యక్ర మంలో మైనార్టీ అధ్యక్షులు మున్ను, నాయకులు రవీందర్ రావు, గోపి రాజారెడ్డి, దివాకర్, మ్యాకల రమేష్, మైనార్టీ సోదరులు ఇంతియాజ్, షంషీర్, ముజాఫర్, షాకీర్, మసూద్, డాక్టర్ అస్లాం,మత పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వం

నవతెలంగాణ-కొడిమ్యాల



మాట్లాడుతున్న మైనార్టీలు

ఓట్ల కోసమే తెలంగాణ ప్రభుత్వం మైనార్టీలను వాడుకుటుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వచ్చే సరికి మైనార్టీలకు ఎలాంటి లబ్ది చేకూరడం లేదని కొడిమ్యాల మైనార్టీ నాయకులు అన్నారు. గురు వారం మండల పరిషత్ కార్యాల యంలో మైనార్టీలకు సంబం ధించిన 3 సబ్సిడీ యూనిట్లను డ్రా తీశారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు మాట్లాడుతూ.. కేవలం మూడు యూనిట్స్ మాత్రమే ఇచ్చి మేము మైనారిటీ ప్రజలకు అండగా ఉంటామని తెలుపడం హాస్యా స్పదంగా ఉందని మైనార్టీ నాయకులు ఎండీ అక్బర్ అన్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రభుత్వం నుంచి మైనార్టీలకు అధిక యూనిట్లను తీసుకురావడంలో పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో యూసఫ్, ఆసిమ్, ముస్లిం మైనారిటీ సభ్యులు పాల్గొన్నారు.

సామాజిక వారోత్సవాల్లో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-జగిత్యాల

బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక వారోత్సవాల్లో భాగంగా బీజేపీ జిల్లా నాయకులు మోతే చెరువును శుద్ధి చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లాశాఖ అధ్యక్షులు మొరపెల్లి సత్యనారాయణరావు, అసెంబ్లీ కన్వీనర్ చిలు కమ్రి మదన్ మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్య నారాయణ, పట్టణశాఖ అధ్యక్షులు వీరభత్తిని అనిల్‌కుమార్, జగి త్యాల రూరల్‌శాఖ అధ్యక్షులు నలువాల తిరుపతి, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఆముద రాజు పాల్గొన్నారు.

భద్రత కోసమే సీసీ కెమెరాలు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ఆలయాల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతోగానో ఉపయోగపడుతాయని జగిత్యాల రూరల్ ఎంపీపీ పాలేపు రాజేంద్రప్రసాద్, పొలాస ఆలయ చైర్మన్ మర్రిపెల్లి కొండాల్ రావులు అన్నారు. జగిత్యాలరూరల్ మండలం పొలాస పౌలాస్తేశ్వర స్వామి ఆలయంలో గురువారం సీసీ కెమెరాలను ఆలయ చైర్మన్ మర్రిపెల్లి కొండాల్‌రావుతో కలిసి ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పొలాసలోని పౌలాస్తేశ్వర స్వామి ఆలయానికి ఎంతో ప్రాశాస్త్యం ఉందని, ఆలయాన్ని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సహకారంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆలయాలే లక్ష్యంగా దొంగతనాలు జరుగుతున్నాయని, దొంగల బారి నుంచి ఆలయాన్ని రక్షించు కునేందుకే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వేణుగోపాల్, వైస్ చైర్మన్ రంగు రాజయ్య, ధర్మకర్తలు గుండేటి బేబీ రాణిరాజు, పుట్ట నాగరాజు, ఆలయ సిబ్బంది కోంద్ర రవి, పూజారులు గోవర్ధన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పీఎన్‌ఆర్ గార్డెన్‌లో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-మేడిపల్లి



పాల్గొన్న మైనార్టీలు

మేడిపల్లి మండల కేంద్రం లోని పీఎస్‌ఆర్ గార్డెన్‌లో ఎంపీటీసీ మకిలి దాసు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో భాగంగా ఉపవాస దీక్షలో భాగంగా ఇఫ్తార్ విందును ముస్లిం సోదరులకు ఏర్పాటు చేయడం జరిగిందని మేడిపల్లి ఎంపీటీసీ మకిలి దాస్ తెలిపారు. శాంతి, ప్రేమ, ఆప్యాయత, అనురాగంగా ఉపవాస దీక్షలో భాగంగా రంజాన్ మాసంలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు హైమత్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్‌కు సన్మానం

నవతెలంగాణ- మేడిపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గత నెల 17 నుంచి ఏప్రిల్ 13 వరకు కొండాపూర్ గ్రామంలో శిబిరం నిర్వహించారు. 2991 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా కంటి అద్దాలను అందజేశారు. డాక్టర్లు ప్రవీణ్ చంద్ర, డాక్టర్ వనజ, సూపర్‌వైజర్ పద్మాలత, సత్యవతి, హెల్త్ సిబ్బందికి శాలువతో కొండాపూర్ గ్రామ సర్పంచ్ దావనపల్లి అభిలాష్ సన్మానించారు.

శిక్షణా తరగతులు

నవతెలంగాణ-జగిత్యాల



శిక్షణ ఇస్తున్న అధికారులు

జాతీయ జీవనోపాధుల మిషన్‌కి సంబంధించిన లోకోస్ ఆప్‌లో మహిళ సంఘాలు, మహిళ సభ్యుల వివరాలు, గ్రామ సమాఖ్య వివరాలను నమోదు చేసే ప్రక్రియపై మండల సెర్ప్ సిబ్బందికి గురువారం శిక్షణా తరగతులు నిర్వహించారు. జిల్లా సెర్ప్ అదనపు ప్రాజెక్టు సంచాలకులు శ్రీకర్ సుదీర్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాలకు సంబంధించి మహిళ సంఘాల వివరాలు ఒకే ఆప్‌లో నమోదు చేసే ప్రక్రియను చేయడం జరుగు తుందన్నారు. సభ్యురాలి ఆధార్, పాన్‌కార్డు, బ్యాంక్‌ఖాతా, జాబ్ కార్డు, ఇన్సూరెన్స్, చిరునామా, సభ్యురాలి ఫొటోతో పూర్తి స్థాయిలో, అలాగే ఆ స్వశక్తి సంఘం, గ్రామ సంఘం, మండల సమాఖ్య వివరాలను కూడా లోకోస్ అప్‌లో నమోదు చేయనున్నట్టు తెలిపారు. మండల స్థాయిలో ఏపీఎంలు క్లస్టర్ స్థాయిలో సీసీల పర్యవేక్షణలో వీవోఏలు ప్రతి సంఘం, ప్రతి సభ్యురాలి వివరాలను తమ మొబైల్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ ఆనందరావు, మండల ఏపీఎం వి.గంగాధర్, డీఎంజీలు, శిక్షకులు కె.దేవయ్య, ఎం. దాస్, ఎస్.సంతోష్, సీసీలు రవీందర్, విద్యాసాగర్, గంగారాం, సంతోష్, సిబ్బంది పద్మ సురేందర్, వీవోఏలు జల, రమ,మమత, మాధవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఆలయాలను కొనసాగించాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-మల్లాపూర్

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలందరూ మహనీయుల ఆశయాలు కొనసాగించాలని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ జిల్లా కన్వీనర్ కాయితి శంకర్ అన్నారు. గురువారం మండలంలోని కుస్తాపూర్‌లో యువజన సంఘాల నాయకులతో కలిసి జయంతి ఉత్సవ కమిటీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 14న జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగే అంబేద్కర్ జయంతి ఉత్సవ వేడుకలకు హాజరై విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి మెట్టుదాస్, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల బియ్యం పక్కదారి

- రైస్ మిల్లర్లకు తర్లుతున్న రేషన్
- మామూలుగా వ్యవహరిస్తున్న అధికారులు
- గ్రామాల వారీగా అక్రమ నిల్వలు
- రేషన్ డీలర్లే నేరుగా లబ్ధిదారుల నుంచి కొనుగోలు

నవతెలంగాణ వెల్గటూర్





ప్రజా పంపిణీ వ్యవస్థ పక్కదారి పడుతోంది. పేదల బియ్యం మళ్లీ దారిమళ్లుతున్నాయి. ప్రభుత్వ చౌకధరల దుకాణాల్లో ఈ-పాస్ ద్వారా బియ్యం పంపిణీ జరుగుతుండడంతో బియ్యం బకాసురులు కొత్త పంథాను ఎంచుకున్నారు. లబ్ధిదారులకు డబ్బు ఆశ చూపి బియ్యాన్ని వారినుంచే తన్నుకు పోతున్నారు. పేదలతో పాటు మధ్య తరగతి వారు కూడా ఆహార భద్రత కార్డుల లబ్ధిదారులుగా ఉండడం అక్రమార్కులకు మరింత కలసి వస్తోంది. కార్డుపై తీసు కున్న బియ్యాన్ని కేజీకి రూ.10 చొప్పున కొంటున్నారు. అక్ర మార్కులు ఇంటింటికీ తిరుగుతూ బియ్యం కొనుగోళ్లకు తెరలేపారు.

జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని 30 గ్రామ పంచాయతీలకు ప్రతినెల మొదటి వారంలో గ్రామాలకు రాయితీ బియ్యం వస్తాయి. ఈ బియ్యం వచ్చిందే మొదలు దళారులు ఆటోల్లో గ్రామాలకు తిరిగి కొనుగోలు చేసి, బొలెరో వాహనాలలో తీసుకువెళ్లి మండలంలోని రైస్ మిల్లులాకే అమ్మి సొమ్ము చేసు కుంటున్నారు.

అధికారుల ప్రోద్బలంతోనే..!

మండలంలోని రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు అందినప్పటికీ అక్రమ దందాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది అంటే అధికారుల ప్రోద్బలం స్పష్టంగా కనిపిస్తుంది. మండలంలో ముగ్గురు దళారుల నుంచి ముడుపులు తీసుకుని అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికంగా ఆరోపణలు విని పిస్తున్నాయి.

పగలు, రాత్రి తేడా లేకుండా బియ్యం పెద్ద మొత్తంలో తరలుతున్న పట్టిం చుకోవడం లేదు. దళారులకు మండల అధికారులకు సంబంధాలు ఉండడంతో ఏ గ్రామంలో ఎంత బియ్యం ఉంద నేవి పక్క సమాచారంతో వాహనంలో తరలిస్తున్నారు. మండలంలో ఎప్పుడు దాడులు నిర్వహించిన జిల్లా అధికా రులు తప్ప మండల అధికారులకు సమాచారం ఇచ్చిన అటువైపు తొంగి చూడకుండా ఉండడంతో పాటు, పట్టుబడక పోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

రోజు టన్నుల్లో తర్లుతున్న బియ్యం

ప్రతి నెల మొదటి రెండు వారాలు మండలంలో పంపిణీ అయ్యే వేల టన్నుల బియ్యం దళారులు అక్రమంగా తరలిస్తున్నారు. గ్రామాల వారిగా ఎన్ని క్వింటాళ్లు ఉన్నాయని పక్క సమాచారంతో అక్రమార్కులు యథేచ్ఛగా వాహనాల్లో తరలిస్తున్నారు. ప్రతి నెల సంబంధిత అధికారులు ముడు పులు అక్రమార్కులకు సహకరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

నేరుగా రేషన్ డీలర్లే దళారులు

మండలంలోని కొంతమంది రేషన్ డీలర్లు కూడా దళారులుగా వ్యవహరిస్తున్నారు. నేరుగా లబ్ది దారుల నుంచి రూ.12 కొనుగోలు చేసి రైస్ మిల్లర్లతోపాటు, గ్రామాల్లో తిరిగే దళారులకు అమ్ము కుంటున్నారు.

ఓ ఇంట్లో నిల్వ ఉంచిన బియ్యం పట్టివేత..

మండలంలోని కప్పరావుపేట కాకుల గుట్ట కాలనీలోని ఓ ఇంట్లో నిలువ ఉంచిన సుమారు 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని డీటీసీఎస్ అధికారి శ్రీనివాస్, ఎఫ్ఐ ఆనంద్‌లు గురువారం పట్టుకున్నారు. అధికారి తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వ రాయితీ బియ్యం ఓ ఇంట్లో నిలువ చేసినట్లు పక్క సమాచారం మేరకు ఆ ఇంటికి వెళ్లి పరిశీలించగా రేషన్ బియ్యం నిల్వ ఉన్నట్లు గుర్తించి దళారికి ఫోన్ చేసినా స్పందించక పోవడంతో ఇంటి తాళం పగల గొట్టి లోపల ఉన్న సుమారు 21 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేసి డీసీఎంలో ధర్మ పురిలోని ఎంఎస్‌ఓ పాయింట్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. దళారి వెంకటేష్ పైన 6-ఎ క్రింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇదే వ్యాపారంగా మార్చుకోని దందా కొనసాగినట్లు తెలిపారు.

నెలకు వచ్చే జీతాల కన్నా.. కమిషన్‌లో ఎక్కువ

అధికారులకు ప్రతినెల వచ్చే జీతాల కన్నా దళారుల నుంచి వచ్చే ముడుపులే ఎక్కువ అందు తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. అక్రమ రేషన్ బియ్యం దందా పెద్ద ఎత్తున జరుగుతోంది అర్థం చేసుకోవచ్చు. ఇంత అవినీతి జరుగుతున్న ఏమి తెలియనట్టు మండల అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

జీపీ కార్యదర్శుల సేవలు ఎనలేనివి

ఎంపీపీ జాజాల భీమేశ్వరి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, కార్యదర్శులు

గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల సేవలు ఎనలేని వని ఎంపీపీ జాజాల భీమేశ్వరి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం లో 17 గ్రామాల గ్రామ పంచాయతీ కార్యదర్శులు సమావేశం ఏర్పాటు చేసుకొని విజయవంతంగా నాలుగు సంవత్సరాల కాలం గడిచిపోవడంతో కేక్‌కట్ చేసి గడిచిన రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులు ఈ నాలుగు సంవత్సరాలు కఠోర దీక్షతో నిరంతరం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పంచాయతీ కార్యదర్శులను అభినందించారు. అనంతరం ప్రతి కార్యదర్శికి సాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కటుకం ప్రభు, ఎంపీ ఓ కృపాకర్, నాయకులు జగన్‌రావు, సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్ బాబు, జూనియర్ అసిస్టెంట్ సాయిరాం, టైపిస్ట్ తునికి నాగరాణి, ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు నరేష్, అశోక్, స్వామి, వేణు, పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్స్ వేసవి సెలవుల్లో పూర్తి చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ నాయకులు డిమాండ్
- ఘనంగా టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావం

నవతెలంగాణ-మెట్‌పల్లి



మెట్‌పల్లి: పాల్గొన్న ఉపాధ్యాయులు

తెలంగాణలోని ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్‌లను ఎండా కాలం సెలవుల్లో పూర్తి చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుకోవెల శ్యామ్ సుందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ పదో ఆవిర్భావ దినోత్సవాన్ని మెట్‌పల్లి డివిజన్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. రెండున్నర లక్షల ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలకు గొడ్డలి పెట్టుగా మారిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు .మోడల్ స్కూల్స్, మహాత్మాజ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలల్లో 317 జీవోను అమలుపరిచి బదిలీలు చేపట్టాలని కోరారు. కేజీబీవీ టీఆర్‌ఎస్ ఉపాధ్యాయులకు పే స్కిల్స్ వెంటనే అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి తులసి ఆగమయ్య, నాయ కులు పిట్టల రాజేందర్ ,చిన్న అంజయ్య, జయ భారతి, దస్తారి శివకృష్ణ, తుం బురి జగన్మోహన్, లోకిని కిష్టయ్య, పులి రమేష్ పాల్గొన్నారు.



కోరుట్ల: పాల్గొన్న ఉపాధ్యాయులు

కోరుట్ల :కోరుట్ల పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ మండల, జిల్లా అధ్యక్షుడు యూటీఎఫ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్ మాట్లాడుతూ.. కరోనా లాంటి కష్ట కాలంలో రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటూ సహాయం చేయడం, ఆర్టీసీ సమ్మె సమయంలో తోటి ఉద్యోగులకు అండగా నిలిచినట్టు తెలిపారు. సంఘం ఐక్య పోరాటాల ద్వారా బదిలీలు పదోన్నతులు ప్రారంభించడం, 317 జీవో సమయంలో భాధ్యతయుతా పాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సిరిపురం శ్రీనివాస్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి,మాసం చిరంజీవి, మధుసూదన్, శ్యామకోర శ్రీనివాస్, శేఖర్ బాబు, ఒజ్జా శ్రీనివాస్, కోంద్రు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల16న మోడల్ స్కూల్స్‌లో ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-మల్యాల : తెలంగాణలోని ఆదర్శ పాఠశాలల్లో 2023-24 సంవత్సరానికి గాను ప్రవేశాలకు సంబంధించిన ప్రవేశ పరీక్ష ఈనెల 16న తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ నూకపల్లిలో జరగనున్నట్టు నూకపల్లి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డీ.సరితాదేవి తెలిపారు. పాఠశాలల్లో ఆరో తరగతి ప్రవేశాలకు సంబంధించిన పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వారకు నిర్వహించనున్నారని తెలిపారు. ఏడు నుంచి పదో తరగతి వరకు మిగిలిన సీట్లకు సంబంధించిన ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు నిర్వహించనున్నారని తెలిపారు. హాల్ టికెట్లను వెబ్‌సైట్ హెచ్‌టీటీపీ://తెలంగాణఎంఎస్.సీజీజీ.జీఓవీ.ఇన్ ద్వారా పొందాలని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

గోదాముల నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-రాయికల్

రాయికల్ మండలంలోని భూపతిపూర్, అల్లిపూర్, రామాజీపేట్, ఇటిక్యాల్, ఆలూరు గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న గోదాముల నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని రూ.64 లక్షల నిధులతో నిర్మించనున్న కేడీసీసీ భవన నిర్మాణా పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగిత్యాల నియోజకవర్గంలో ప్రతి పాక్స్‌కి దాదాపు 2 కోట్ల వరకు రుణాలు అందించడం జరిగిందన్నారు. గతంలో 20 వేల ఎకరాలలో పంట విస్తీర్ణం ఉంటే నేడు 63 వేల ఎకరాలలో పంట సాగు అవుతుంది అని వివరించారు. ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న 127 పాక్స్ సొసైటీలను అభివృద్ధి వైపు నడపడం రవీందర్‌రావు పట్టుదలకి నిదర్శనం అన్నారు. తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల చైర్మన్ రవీందర్‌రావు కొండురు రవీందర్ రావు మాట్లాడుతూ... సహకార సంఘాలు భాగుంటేనే రైతులు బాగుంటారని కేంద్ర సహకార బ్యాంక్ సహకారంతో గోదాంల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దావ వసంత, గ్రంథాలయ చైర్మెన్ డాక్టర్‌చంద్రశేఖర్‌గౌడ్ ,జిల్లా సహకార సంఘాల చైర్మెన్ శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ మోర హన్మాండ్లు, ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జడ్పీటీసీ అశ్విని జాదవ్,సింగిల్ విండో చైర్మన్లు ఏనుగు మల్లారెడ్డి,రాజలింగం, ఏనుగు ముత్యంరెడ్డి, రాజారెడ్డి, సర్పంచులు జక్కుల చంద్రశేఖర్,సామల్ల లావణ్య వేణు, బెజ్జంకి రమాదేవి, ఎంపీటీసీలు సోమిరెడ్డి సురేందర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మీరు -నేను కార్యక్రమంలో భాగంగా కొత్తపేట్, ఓడ్డెరకాలనీ గ్రామం లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు. వార్డులను కాలినడకన సందర్శించి ప్రభుత్వ పథకాలు,వైద్య సేవలు, విద్యవ్యవసాయం, పరిశుభ్రత, తాగునీరు,విద్యుత్తు వంటి పలు పథకాలు సేవలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జడ్పీటీసీ అశ్విని జాదవ్,ఎంపీడీవో గంగుల సంతోష కుమార్, సర్పంచులు బత్తిని రాజేశం, మన్నెగుండ్ల వెంకమ్మ నరసయ్య, ఎంపీటీసీ మందుల శ్రీనివాస్, నాగయ్య చైర్మన్ ప్రవీణ్,మండల పార్టీ అధ్యక్షులు కొల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్, అధికారులు పాల్గొన్నారు.

మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడిగా శ్రీకాంత్

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండల పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గురుడు శ్రీకాంత్, జనరల్ సెక్రటరీగా కామురి రాణి, కోశాధికారి కడకుంట్ల వినయ్‌కుమార్, లేఖకులు మండల సరితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అందరూ ఐక్యంగా ఉండి రెగ్యులేషన్ కోసం ముందుకు వెళ్తామని కార్యదర్శులు ప్రకటించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన శ్రీకాంత్‌ను ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్ రావు దంపతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభు, రాంప్రసాద్, సాయిరాం, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మల్లాపూర్



పంపిణీ చేస్తున్న సరుకులు

మండల కేంద్రంలో మల్లాపూర్ మండల లైయన్స్ క్లబ్ అధ్యక్షుడు కనక సంజీవ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదినాన్ని పురస్కరించుకొని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాబోయే రోజులలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. లయన్స్ క్లబ్ 320జీలో మల్లాపూర్ మండలాన్ని మొదటి స్థానంలో ఉంచేందుకు కృషి చేస్తామని అన్నారు. లయన్స్ క్లబ్ ఆర్‌సి శివశ్రీనివాస్, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు రుద్ర రాంప్రసాద్ సభ్యులు ముత్యాల రమేష్ పాల్గొన్నారు.

యాసంగి పంట ప్రతి గింజనూ కొంటాం

- వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

నవతెలంగాణ-కథలాపూర్

యాసంగి పంటలోని ప్రతి గింజనూ కొంటాం అని వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు అన్నారు. మండలంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. రూ. 3.50 కోట్ల పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ.. రూ.2కోట్లలతో 33/11కేవీ కథలాపూర్ ఎస్ ఎస్‌లో సిస్టమ్ పటిష్టత పని ప్రారంభోత్సవం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.కథలాపూర్, సిరికొండ, దూలూర్, దూం పేట, పోసానిపేట గ్రామాలకు లబ్ధి చేకూరుతుంది అన్నారు. తరువాత సిరికొండలో రూ.20 లక్షలతో నిర్మించే సీహెచ్‌సీ సెంటర్‌కు 1.30 లక్షలతో బొమ్మేన వద్ద నిర్మించిన హై లెవల్ బ్రిడ్జిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు భారతదేశంలోనే నాణ్యమైన ఉచిత కరెంట్ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీపీ జవ్వాజి రేవతి, జెడ్‌పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండారపు సౌజన్య- గంగాధర్, గడ్డం భూమారెడ్డి, పాక్స్ చైర్మన్లు, సర్పంచులు, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల ఉపకరణాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-జగిత్యాల

అంగవైకల్యం కలిగిన వికలాంగుల సౌకర్యార్థం సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునీకరించిన ఉపకరణాలతో పాటు సాంప్రదాయ కరమైన ఉపకరణాలను 2022-2023 సంవత్సరంలో ఇవ్వడానికి వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ బాష గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2022-23 సంవత్సరానికి గాను శారీరక వైకల్యం కలిగివున్న ఉన్నత విద్య నభ్యశించే, ఉన్నత విద్య కల్గి ఉన్న నిరుద్యోగుల వికలాంగుల సౌకర్యార్థం ఒకొక్కటి లక్ష 15 వేల రూపాయల విలువగల 15 రెట్రో ఫిట్టెడ్ త్రిచక్ర వాహనాలు, కండరాల బలహీనత, వెన్నెముక దెబ్బతిన్నా వికలాంగులకు 11 బ్యాటరీ ఆధారం వీల్ చైర్‌లు, ఉన్నత విద్యనభ్యసించే వికలాంగులకు పీహెచ్డీ చదువుతున్న శారీరక వైకల్యం కలిగివున్న వారికి 7 లాప్ టాప్‌లు, 01 డైసీ ఎంపీ 3 ప్లేయర్లు. ఉన్నత విద్యను అభ్యసించే బదిర వారికి 19 స్మార్ట్ ఫోన్లతో పాటు సాంప్ర దాయక ఉపకరణాలైన వీల్చైర్లు, ట్రై సైకిల్‌లు, చెవిటి మిషన్‌లు, కాలిపర్లు, సంక కర్రలు లాంటివి జగిత్యాల జిల్లాలకు మంజూరు చేసి ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు. అర్హులైన వికలాంగులు www.tsobmms.cag.gov.in పోర్టల్ ద్వారా ఈ నెల 11-04-2023 నుండి 25-04-2023 లోగా దరఖాస్తు చేసు కోవాలని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు.

నిత్యవసర సరుకులు అందజేత

నవతెలంగాణ-మెట్‌పల్లి



నిత్యావసర వస్తువులు అందిస్తున్న జిల్లా సహాయక సభ్యులు.

మెట్‌పల్లి పట్టణానికి చెందిన సోమిడిసాగర్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతని భార్యపిల్లల దయనియా పరి స్థితిని తెలుసుకొన్న జగిత్యాల జిల్లా సహాయక సభ్యులు గురువారం వారి కుంటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, వేయి నగదు అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రూప్ సభ్యులు బైరి రాజ్ కుమార్,నత్తి రాము, దేశెట్టి రాజశేఖర్, మైలారపు గౌతం, పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-మెట్‌పల్లి



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని రూ.75 లక్షలతో మహిళా సమాఖ్య భవన పునఃనిర్మాణ పనులను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు గురువారం ప్రారంభించారు, పనులను త్వరి తగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన టీఎంసీ బెజ్జంకి రాజయ్య చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రణవేని సుజాత సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లులు ఆర్పీలు, మున్సిపల్ కమిషనర్, పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలు మరువలేనివి

ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శంకర్, నాయకులు

మహనీయుల త్యాగాలు మరువలేనివని, నేడు జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగే అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితిశంకర్ అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కంపత్రాన్ని ఆయన వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి మెట్టు దాస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జవ్వాజి రాకేష్, తలారి నవీన్, బక్కూరి నరేష్, సోమిడి రాజకుమార్ ,లక్కం వినయ్ ,లక్కం ప్రసాద్, బక్కి లక్ష్మి, దేవమ్మ పాల్గొన్నారు.

ఆర్గానిక్ ద్వారా పంటలు పండించాలి

నవతెలంగాణ-కోరుట్ల

మండలంలోని సంగెం గ్రామంలో వ్యవసాయ విద్యార్థులు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. వ్యవసాయ పరిశోధన డాక్టర్ మాట్లాడుతూ.. పంటలు ఆర్గానిక్ ద్వారా పంటలు పండించి వాటిని తిని ఆరోగ్యంగా ఉండాలని, వ్యక్తి బరువుకు తగ్గ భోజనం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతుబంధు అధ్యక్షుడు సుధవెని భూమయ్య, సర్పంచ్ చెప్యాల నర్సయ్య, సింగిల్ విండో డైరెక్టర్ జక్కని గణేష్, ప్రజలు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పునులు ప్రారంభం

నవతెలంగాణ-జగిత్యాల



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

జగిత్యాల పట్టణంలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బాలికల పాంశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్)లో దాదాపు రూ.4కోట్లతో మౌలిక సదుపాయాలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయకుమార్, ఎమ్మెల్సీ రమణ, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్, ఎంఈఓ గాయిత్రి, స్కూల్ కమిటీ చైర్మన్‌లు, పట్టణ కౌన్సిలర్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

వేములవాడ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

నంది కమాన్, మూలవాగు బండ్, గుడి చెరువు మినీ ట్యాంక్ బండ్‌లను సుందరంగా తీర్చిదిద్దాలి

త్వరలోనే అందుబాటులోకి నూతన గ్రంథాలయం

క్షేత్ర పర్యటనలో సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి


పనులపై మున్సిపల్ అధికారులను అరా తీస్తున్న కలెక్టర్

నవతెలంగాణ - వేములవాడ

వేములవాడ పట్టణ పరిధిలో ప్రగతిలో ఉన్న పనుల్లో వేగం పెంచి, పట్టణ ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావాలని సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన వేములవాడ పట్టణంలో మున్సిపల్, రెవెన్యూ, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి పట్టణంలో ప్రగతిలో ఉన్న పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. మొదటగా నంది కమాన్ జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలించారు. రూ.1కోటితో ఏర్పాటు చేస్తున్న గోపురం పనులను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రూ.75 లక్షలతో చేపడుతున్న డివైడర్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, గ్రీనరీ సుందరీకరణ పనులను త్వరగా ప్రారంభించి, మే నెలాఖర్లోగా పూర్తి చేయాలని అన్నారు. అనంతరం రూ.కోటీ 98లక్షలతో చేపడుతున్న మూలవాగు బండ్ సుందరీకరణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పట్టణ ప్రజలు వాకింగ్ చేయడానికి, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు వీలుగా బ్రిడ్జి నుండి వైకుంఠధామం వైపు 330 మీటర్ల మేర నిర్మిస్తున్న బండ్ సుందరీకరణ పనులను ఈ నెలాఖర్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

తదనంతరం శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం నుండి జగిత్యాల బస్టాండ్ వరకు, తెలంగాణ తల్లి చౌరస్తా నుండి కోరుట్ల బస్టాండ్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని రహదారులు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ లు నిర్మించాలని దీనికోసం రూ.9కోట్లా 50లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. వేములవాడ గుడి చెరువు మినీ ట్యాంక్ బండ్‌ను పరిశీలించి, సుందరీకరణ, అభివృద్ధి పనుల గురించి ఇరిగేషన్, టూరిజం అధికారులతో కలెక్టర్ చర్చించారు. సుమారు రూ.13 కోట్లతో ఇరిగేషన్, టూరిజం శాఖలు సంయుక్తంగా ఈ బండ్‌ను అభివృద్ధి చేస్తాయని తెలిపారు. ఒకవైపు 800 మీటర్ల మేర 45 మీటర్ల వెడల్పుతో, మరొకవైపు 600 మీటర్ల మేర 30 మీటర్ల వెడల్పుతో బండ్ నిర్మాణం చేయనున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. త్వరగా పనులు ప్రారంభించి, జూన్ 2 వ తేదీలోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొదటగా ఇరిగేషన్ అధికారులు స్నానఘట్టాలు నిర్మించిన అనంతరం టూరిజం అధికారులు సుందరీకరణ పనులు చేపట్టనున్నారు. తదనంతరం కలెక్టర్ తహశీల్దార్ కార్యాలయ సమీపంలో పాఠకుల కోసం నిర్మిస్తున్న గ్రంథాలయం పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సుమారు రూ. 1 కోటి 45 లక్షలతో చేపడుతున్న ఈ గ్రంథాలయ భవన నిర్మాణ పనులను జూన్ 2 వ తేదీలోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మన బస్తీ - మన బడి కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.29లక్షలతో, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో రూ.79లక్షలతో పనులు చేపడుతున్నట్లు అధికారులు వివరించారు. ప్లే గ్రౌండ్, ప్లే ఐటమ్స్, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, అదనపు తరగతి గదులు, విద్యార్థుల కోసం అన్ని మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించి పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు.

చివరగా రూ. 94 లక్షల కోరుట్ల బస్టాండ్ నుండి మల్లారం జంక్షన్ వరకు రూ.కోటీ 43లక్షలతో కోరుట్ల బస్టాండ్ నుండి భీమేశ్వర గార్డెన్స్ వరకు చేపడుతున్న ఫుట్‌పాత్ పనులను కలెక్టర్ పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఈఈ అమరేందర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ సూర్యప్రకాశ్, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, తహశీల్దార్ రాజు, తదితరులు ఉన్నారు.

కర్రలు కాదు మొక్కలే.. !

- నిర్వహణ లేమితో ఎండిపోయిన మొక్కలు

- కొరవడిన అధికారుల పర్యవేక్షణ



నవతెలంగాణ - ముత్తారం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరితహారం పేరుతో కోట్లు వెచ్చించగా ప్రతి సంవత్సరం గ్రామపంచాయతీలు విరివిగా మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. కాని నాటిన మొక్కలను గాలికి వదిలేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంఘటన ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో గల పంప్‌హౌస్ ఎదురుగా కనిపిస్తుంది. ఇక్కడ హరితహారంలో భాగంగా ఆర్భాటంగా నాటిన మొక్కలు నేడు కనుమరుగయ్యాయి. మొక్కలు చనిపోయి కర్రలుగా దర్శనమిస్తున్నాయి. నాటిన మొక్కలను పరిరక్షించాల్సిన అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆ దిశగా చర్యలు చేపట్టలేదని ఆరోపణలు వస్తున్నాయి. నాటారు వెళ్లారు అన్న రీతిలో వ్యవహరించడంతో ఆ మొక్కలకు సరైన నీరు, రక్షణ లేక ఎండిపోయి కర్రలుగా మారాయి. అధికారులు స్పందించి చనిపోయిన వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటి వాటికి రక్షణ కల్పించాలని గ్రామ స్తులు, పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.



సామాజిక న్యాయం కోసం సీఐటీయూ పాదయాత్ర

పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ముత్యంరావు

నవతెలంగాణ - పెద్దపల్లి

సామాజిక న్యాయ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్దపల్లి బస్టాండ్ వద్ద బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టరేట్ వరకు ఐదు కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు సామాజిక సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణ, రిజర్వేషన్ల పరిరక్షణ, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం, ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, సామాజిక న్యాయం, మతసామరస్యం, ఫెడరలిజం వంటి రాజ్యాంగంలో ఉన్న మూల స్తంభాల రక్షణ కోసం సీఐటీయూ నిరంతరం పోరాడుతున్నదని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి నేడు తీవ్ర సవాళ్లు ఎదుర్కొంటున్నయని అన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగంలోని అనేకసవరణలకు పూనుకున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే రాజ్యాంగాన్ని, సామాజిక న్యాయాన్ని కాపాడుకుందాం, మనువాదాన్ని మట్టుపెడదాం, కుల వివక్షతను అంతం చేద్దాం, మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులను ప్రతిఘటిద్దాం, కార్మిక వర్గ ఐక్యతను కాపాడుకుందాం అనే అంశాలపై ఈ పాదయాత్ర నిర్వహించినట్టు చెప్పారు. బీజేపీ ప్రభుత్వం వేల సంవత్సరాలు నాటి బూజు పట్టిన మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని ప్రయత్నం చేస్తున్నది, మతం పేరుతో, దేశభక్తి ముసుగులో, ప్రజలు, కార్మికుల్లో చిచ్చు పెడుతున్నది. దళితులు, గిరిజనులు, మహిళలపై, మైనారిటీలపై విచ్చలవిడి దాడులు చేస్తున్నదన్నారు. జాతీయ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా తన తాబేదారులకు కట్టబెడుతున్నది, దీంతో ప్రభుత్వ రంగాన్ని మొత్తం ప్రైవేటుపరం చేయడం ద్వారా దళిత, గిరిజన, బలహీన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లకు బిజెపి ప్రభుత్వం గండి కొడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన విద్యా విధానం పేరుతో మనువాద సిద్ధాంతాన్ని విద్యా విధానంలోకి చెప్పించి అమలు చేస్తున్నది, అణగారిన పేదలను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నదని, గోరక్షణ ముసుగులో దేశంలో దళితులు, మైనార్టీలపై దాడులు చేస్తున్నదని అన్నారు. కార్మిక హక్కులు, చట్టాలు, సౌకర్యాలను నిర్వీర్యం చేస్తూ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చి, కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చేస్తున్నది. ఈ దుర్మార్గ విధానాలను ప్రతికటిస్తున్న ప్రజలు, కార్మికులు ఐక్యం కాకుండా మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని విమర్శించారు. సమాజంలో అన్ని రకాల పీడన, దోపిడీల నుండి సంపూర్ణ విముక్తి కొరకు సీఐటీయూ నిరంతరం కృషి చేస్తుందని, అందులో భాగంగా సామాజిక సమస్యలపై సమరశీల ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు దేశంలో నేలకొన్న ప్రమాదకర పరిస్థితులను కార్మికవర్గం, ప్రజలు అర్థం చేసుకొని మనువాదానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శులు జి.జ్యోతి, తాండ్ర అంజయ్య, నాయకులు ఎండి.కాజా, లక్ష్మారెడ్డి, నాగయ్య, దేవేందర్, రామ్మూర్తి, మల్లేష్, నాగమణి, సమ్మక్క, సునీత, శంకర్, నరేష్, రాజేశం, శారద, శ్రావణ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

యువ వడ్రంగి కళా నైపుణ్యం..

టేకు కర్రపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రం

నవతెలంగాణ - గంభీరావుపేట :


అంబేద్కర్ ప్రతిమను చూపిస్తున్న చేపూరి సంతోష్‌చారి

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన చేపూరి సంతోష్‌చారి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై అభిమానంతో ప్రపంచ మేధావి అయిన ఆ మహనీయుడి ప్రతిమను కర్రతో చెక్కాడు. వత్తిరీత్య వడ్రంగి అయిన సంతోష్‌చారి అంబేద్కర్‌పై ఉన్న మక్కువతో అతని ప్రతిమను తయారు చేయాలని సంకల్పించాడు. దాదాపు పది రోజులపాటు కష్టపడి సమయం దొరికినప్పుడల్లా అంబేద్కర్ ప్రతిమను తీర్చిదిద్దాడు. స్వరాష్ట్రంలోనే రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు చేతివృత్తుల వారికి, వడ్రంగులకు, అన్ని విధాల అండగా ఉండడమే కాకుండా తగిన గుర్తింపు, గౌరవాన్ని ఇస్తున్నదన్నారు. హైదరాబాద్‌లోని సచివాలయం దగ్గర ప్రజా ప్రతినిధులు, అధికారులకు దిశా నిర్దేశనం చేసేలా ప్రపంచంలోనే అతిపెద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం రేపు ప్రారంభించడం సంతోషకరమైన విషయమన్నారు.

అగ్నిప్రమాదాల నియంత్రణకు అన్ని జాగ్రత్తలు పాటించాలి

పెద్దపల్లి అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్

నవతెలంగాణ - పెద్దపల్లి

అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని పెద్దపల్లి అగ్నిమాపక స్టేషన్ అధికారి దేవనంది శ్రీనివాస్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి అగ్నిమాపక స్టేషన్ పరిధిలో అగ్ని ప్రమాదాల నియంత్రణకు పలు ఆసుపత్రులు, పాఠశాలలు, ముఖ్యమైన వాణిజ్య సంస్థలలో తనిఖీలు నిర్వహించి అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా గురువారం పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని కమాన్ రోడ్డులో శ్రీ రాజరాజేశ్వరీ ఆసుపత్రిలో తనిఖీ నిర్వహించి ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఏర్పాటు చేసిన జాగ్రత్తలను పరిశీలించారు. అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన పరికరాలు నిబంధన మేరకు ఆసుపత్రిలో అందుబాటులో ఉంచుకోవా లని, అగ్ని ప్రమాదాల నేపథ్యంలో వాటిని వినియోగించాల్సిన తీరుపై సిబ్బందికి అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి స్టేషన్ అగ్ని మాపక సిబ్బంది ఎండి సిరాజుద్దిన్, జి.శ్రీనివాస్, బి.శ్రవణ్ కుమార్, పి.నరెందర్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం

మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

నవతెలంగాణ - మంథని


మంథని : నివాళ్లర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు


యైటింక్లైన్ కాలనీ : నివాళ్లర్పిస్తున్న నాయకులు

మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ శాసనసభాపతి కీర్తిశేషులు దుద్దిళ్ల శ్రీపాదరావు ఉమ్మడి రాష్ట్రంలోనే అనేక సేవలు అందించరని, ఆయన సేవలు చిరస్మరణీయంగా మిగిలిపోయాయని మంథని ఎమ్మెల్యే, ఏఐసిసి కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం శ్రీపాదరావు 24వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని శ్రీపాద చౌక్, రావుల చెరువు కట్టలో ఆయన విగ్రహాలకు ఎమ్మెల్యే, నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీధర్‌బాబు మాట్లాడారు. ఎల్లప్పుడూ అభివృద్ధి, సంక్షేమం వైపు పని చేసే నాయకుడు శ్రీపాదరావు అన్నారు. కొంతమంది అవగాహన లేని వ్యక్తులు కుహనా మాటలు మాట్లాడతారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సెగ్గం రాజేష్, అజీమ్ ఖాన్, శశి భూషణ్ కాచే, ఓడ్నాల శ్రీనివాస్, ఇనుముల సతీష్, వేరవేని లింగయ్య యాదవ్, మంథని సత్యం, ఎరుకల ప్రవీణ్, వేల్పుల పోచం, బూడిద శంకర్, మంథని శ్రీనివాస్, నూకల బానయ్య, బండారి ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - జూలపల్లి


ముత్తారం : నివాళ్లర్పిస్తున్న నాయకులు

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జూలపల్లి మండలంలో దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళ్లర్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మానుమండ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోరేపు సంపత్, నాయకులు ఏదుల్లా కనకయ్య, వేల్పుల లింగయ్య ,కొట్టే సంజీవ్ ,ఇంజపురి లింగస్వామి, నేరువట్ల రమేష్, అమరగాని సాయి పాల్గొన్నారు.

నవతెలంగాణ - యైటింక్లైన్ కాలనీ

8వ కాలనీలో గురువారం ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీపాదరావు విగ్రహనికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మరెళ్ళి రాజిరెడ్డి, ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షుడు అక్బర్ అలీ, సర్పంచ్ చాట్ల సదానందం, శనిగరం తిరుపతి, రేశవేని కేశవులు, యాదగిరి తిరుపతి, గడ్డం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ముత్తారం

ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో శ్రీపాదరావు వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ నేత, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు హాజరై శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎంపిటిసి దొడ్డ గీతారాణి, నాయకులు మద్దెల రాజయ్య, బియ్యని శివకుమార్, గాదం శ్రీనివాస్, సమ్మయ్య దాసరి చంద్రమౌళి, తదితరులున్నారు.

సామాజిక ఉద్యమాలకు కార్మికవర్గం అండగా నిలవాలి

సీఐటీయూ పెద్దపల్లి జిల్లా కోశాధికారి రామాచారి

నవతెలంగాణ - గోదావరిఖని:


విరాళాలు సేకరిస్తున్న నాయకులు

సామాజిక ఉద్యమాలకు కార్మికవర్గం అండగా నిలవాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి రామాచారి కోరారు. సామాజిక ఉద్యమాలకు అండగా నిలవడానికి కార్మిక వర్గం వంతు ఆర్థిక సాయం అందించాలని సీఐటీయూ రాష్ట్రవ్యాప్తంగా సామాజిక ఉద్యమనిధి సేకరించాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు రామగుండం కుందనపల్లి ఐఓసిఎల్, హెచ్‌పిసిఎల్ డిపోల వద్ద సామాజిక ఉద్యమ నిధిని గురువారం సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు, గిరిజనులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులు, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడే ప్రజా సంఘాలకు అండగా నిలవాలని, కార్మిక వర్గ ఐక్యత చాటుకోవాలని, కులం పేరుతో, మతం పేరుతో ఐక్యతను విచ్ఛిన్నం చేసే మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతూ సామాజిక న్యాయాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, నాయకులు తుంగపిండి మల్లేష్, మార్తా పోచం తదితరులున్నారు.

రేషన్ షాప్‌ల ద్వారా 12రకాల సరుకులు అందించాలి

- గ్రామ గ్రామాన పోరు యాత్ర

- పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు కోడిపుంజుల లక్ష్మి, సిపిఐఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న

నవతెలంగాణ - గోదావరిఖని:



మాట్లాడుతున్న నాయకులు

రేషన్ షాప్‌ల ద్వారా నిత్యవసర సరుకులు 12 రకాలు ప్రభుత్వం అందించాలని గ్రామ గ్రామాన పోరు యాత్ర నిర్వహించనున్నట్టు పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు కోడిపుంజుల లక్ష్మి, సిపిఐఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న తెలిపారు. అంతర్గాం మండలంలోని ఎక్లాస్‌పూర్, పొట్యాల గ్రామాల్లో సర్వే నిర్వహించి గ్రూప్ మీటింగ్‌ను గురువారం ఏర్పాటు చేశారు. పేద ప్రజలు కుటుంబం గడవలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వడం లేదు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు నిత్యవసర సరుకులు మొత్తం రేషన్ షాపుల ద్వారా ఉచితంగా ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాపంథా డివిజన్ నాయకులు తీగుట్ల రాములు, మండల నాయకులు దేవేందర్, మొండన్న, కనకయ్య, రాజయ్య లక్ష్మి, తీగుట్ల దేవేందర్, తిరుమల, విజయ, సుజాత, యశోధ తదితరులున్నారు.

ఎల్ఆర్ఎస్‌కు నమోదు చేసుకున్న వారు సంప్రదించండి

నవతెలంగాణ-గోదావరిఖని : గతంలో ఖాళీ స్థలాల క్రమబద్దీకరణకై ప్రభుత్వం జారీ చేసిన లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) 2020కు రూ.1000చెల్లించి నమోదు చేసుకున్నవారు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని పట్టణ ప్రణాళికా విభాగంలో సంప్రదించాలని మున్సిపల్ కమిషనర్ బి.సుమన్ రావు కోరారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 7061ఖాళీ స్థలాల యజమానులు ఈ పథకానికి ధరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. స్థలానికి సంబంధించి డాక్యుమెంట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ధృవీకరిస్తామని తెలిపారు. తదుపరి పూర్తి రుసుము చెల్లిస్తే ఎల్ఆర్ఎస్ పథకం కింద స్థలాన్ని క్రమబద్దీకరించి ధృవీకరణ పత్రం జారీ చేస్తామన్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభం

నవతెలంగాణ - వీర్నపల్లి



వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో ఉపాధి హామీ పనులను గురువారం సర్పంచ్ పిట్ల రజిత, ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు మల్లారపు అరుణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హన్మన్‌కుంటలో రూ.7లక్షలు, కొరందలకుంటలో 7లక్షలు పూడిక తీతకు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏపీఓ శ్రీహరి, టీఏ నాగరాజు, కార్యదర్శి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయ ఉద్యోగులు, సిబ్బందికి వైద్య పరీక్షలు


ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ - వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఓపెన్ స్లాబ్‌లో గురువారం రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం, యశోద హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆలయ ఉద్యోగులకు, సిబ్బందికి ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ క్యాంపును ఏఈఓ ప్రతాప నవీన్, ఆలయ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్ర శేఖర్ ప్రారంభించారు. 172 మంది రెగ్యులర్, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొని జిఆర్‌బిఎస్, ఈసిజి, బిపి, 2డి ఎకో వంటి పలు రకాల పరీక్షలు ఉచితంగా చేసుకున్నట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీనివాస్ శివ, రాజేందర్, రాంకిషన్, వంశీ, నరసయ్యతో పాటుగా యశోద హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ ప్రణతి, డాక్టర్ పృథ్వీ, డాక్టర్ సందీప్, డిజిఎం సత్యారెడ్డి, హరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-గోదావరిఖని : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిరహించాలని రామగుండం నియోజకవర్గ ఎస్సీ మోర్చా నాయకులు అడ్డూరి రాజేష్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేస్తూ, పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం నగర కమిషనర్ బి.సుమన్‌రావుకు వినతిపత్రం ఇచ్చారు.

ముదిరాజ్ సంఘ అధ్యక్షుడిగా దేశ్పాండే ఆంజనేయులు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ పరిధిలోని 16 గ్రామాల ముదిరాజ్ కుల సంఘ సభ్యుల సమక్షంలో గురువారం మండల కేంద్రానికి చెందిన దేశ్పాండే ఆంజనేయులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముదిరాజ్ కుల సంఘ భవనంలో సంఘ సభ్యులు చర్చించుకుని అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎలవేణి రాజయ్య ఉత్తర్ల గంగయ్య, పడిగా నారాయణ, ప్రధాన కార్యదర్శిగా రెండ్ల రవీందర్, కార్యదర్శిగా కనకట్ల తిరుపతి, కోశాధికారిగా బొమ్మన వేణి సత్యం, కోశాధికారిగా ఇమ్మడి రామచంద్రం, కార్యవర్గ సభ్యులుగా జిన్నబాబు, ఉత్తర్ల దేవయ్య, పిట్ల శ్రీనివాస్, సాయిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


ఎన్నికైన నూతన కార్యవర్గం

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

నవతెలంగాణ - ముత్తారం

ముత్తారం మండలంలో కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు తీగల సత్యనారాయణ ఒక ప్రకటన పేర్కొన్నారు. వరి కోతలు మొదలయ్యాయని, రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ముందస్తు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

కుటుంబ కలహాలత వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ - ధర్మారం


రమేష్ మృతదేహం

మండలంలోని రచ్చపల్లి గ్రామానికి చెందిన బొమ్మరవెని రమేష్(37) కుటుంబ కలహాలతో గురువారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై ఎం.శ్రీనివాస్ తెలిపారు. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. రమేష్ తన ఇంటిలో ఎవరూ లేని సమయంలో తన ఇంటిలోని ఇనుప బొంగుకి చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రమేష్ తన భార్య, పిల్లలను తిట్టికొట్టగా వారు ఇంటిలో నుండి వెళ్లి పోయినందుకు జీవితంపై విరక్తిచెంది ఆత్మహత్య చేసుకున్నాడని అతని తమ్ముడు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

ప్రమాదవశాత్తు మానేరు కాలువలో పడి బాలుడు మృతి

నవతెలంగాణ - గంభీరావుపేట : ప్రమాదవశాత్తు మానేరు కాలువలో పడి బాలుడు మృతిచెందిన ఘటన గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కొత్తపల్లి గ్రామానికి చెందిన మేడ నవీన్, రేణుక దంపతులకు ఇద్దరు సంతానం. కుమారుడు నిఖిల్, కూతురు సాహిత్య ఉన్నారు. రోజు మాదిరిగానే స్కూల్ వెళ్లిన మేడ నిఖిల్ (8) గురువారం సాయంత్రం ప్రమాదవశాత్తు మానేరు కాలువలో పడి మృతిచెందాడు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న నిఖిల్ పొలం వద్దకు వచ్చి ప్రమాదవశాత్తు మానేరు కాలువలో పడి మత్యువాతకు గురైనట్లు తెలుస్తుంది. తండ్రి మేడ నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై మహేష్ తెలిపారు.


మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబ సభ్యులు

దళిత రత్న అవార్డుకు ఖని నాయకుల ఎంపిక

నవతెలంగాణ - గోదావరిఖని



రాష్ట్ర ప్రభుత్వం భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంత్యుత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ జయంతోత్సవాల కమిటీ ఆధ్వర్యంలో అందచేసే ప్రతిష్టాత్మకమైన దళితరత్న అవార్డులకు గోదావరిఖని పట్టణానికి చెందిన ముగ్గురు దళిత నాయకులను ఎంపిక చేసింది. బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సిఫార్సుల లేఖమేరకు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్న సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంపల్లి సతీష్‌ను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎంపిక చేశారు. బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఈనెల 14న హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసే అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో మంత్రుల చేత అవార్డులు అందుకోనున్నారు.

ముగిసిన ఇండక్షన్ ట్రైనింగ్ తరగతులు

నవతెలంగాణ - గోదావరిఖని:



మాట్లాడుతున్న జిఎం చింతల శ్రీనివాస్

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని సాంకేతిక శిక్షణా కేంద్రంలో 52 మంది అసిస్టెంట్ ఫోర్మన్ ట్రైనీస్ (మెకానికల్స్)కు గత 12 రోజులుగా నిర్వహించబడిన ఇండక్షన్ ట్రైనింగ్ తరగతులు గురువారంతో ముగిశాయి. ఈ ఇండక్షన్ ట్రైనింగ్ ముగింపు కార్యక్రమానికి జిఎం హెచ్ఆర్‌డి బిహెచ్.వెంకటేశ్వర్ రావు, ఆర్జీ 1 జిఎం సిహెచ్.శ్రీనివాస రావు పాల్గొని అసిస్టెంట్ ఫోర్మన్ ట్రైనీస్‌ని ఉద్దేశించి ప్రసంగించారు. ట్రైనింగ్ యొక్క ఆవశ్యకత, సూపర్ వైజర్స్ యొక్క బాధ్యతలు, పనిలోవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవివరించారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం ఎం.రామోహన్, ఆర్జీ 1 ఇంజనీర్ ఎస్‌వి.రామమూర్తి, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, టిసిసి మెనేజర్ వెంకట రమణ, టిటిసి అధికారులు, స్టాఫ్ పాల్గొన్నారు.

మహిళా కార్మికులకు 'షీ' టీం అవగాహన



నవతెలంగాణ - గోదావరిఖని క్రైం:

సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం వద్ద గల గ్రౌండ్‌లో గురువారం మహిళా కాంట్రాక్టు కార్మికులకు పెద్దపల్లి 'షీ'టీం ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు. 'షీ' టీం ఇన్‌చార్జి ఎస్ఐ విక్టర్, ఎఎస్ఐ పి.మల్లారెడ్డి మహిళా కార్మికులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా మహిళలకు జరిగే మోసాలు, దాడులపై వివరిస్తూ ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే 'షీ' టీంను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ సురేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో గీత కార్మికుడి మృతి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామంలో కల్లు గీత కార్మికుడు కదిరే ఎల్లయ్య(49) గురువారం కల్లు గీస్తుండగా గుండెపోటు వచ్చి కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం ఎల్లారెడ్డిపేట మండలంలో దుమాల గ్రామానికి చెందిన కదిరే ఎల్లయ్య గీత వృత్తిని నమ్ముకుని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గురువారం ఉదయం యథావిధిగా కల్లు గీస్తున్న క్రమంలో ఒకసారిగా కుప్పకూలాడు. వెంటనే తోటి గౌడ సభ్యులు మండలంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకురాగా అప్పటికే అతడు గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య వనజ, ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని స్థానిక గౌడ కులస్థులు కోరారు.

రహదారిపై బైటాయింపు కేసులో కోర్టుకు హాజరైన సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ - సిరిసిల్ల : సిరిసిల్ల టెక్స్టైల్ పార్కులో 2018 సంవత్సరంలో పవర్లూమ్ కార్మికుల కూలి పెంపుకోసం సీఐటీయూ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన సమ్మె పోరాటంలో భాగంగా పార్క్ గేటు ముందు సిరిసిల్ల - సిద్దిపేట ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున కార్మికులతో దాదాపు రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిందని నెపంతో కూలి పెంపు కోసం బైటాయించిన సీఐటీయూ నాయకులు 10 మందిపై కేసులు నమోదు చేశారు. ఈ కేసు సిరిసిల్ల కోర్టులో నాలుగు సంవత్సరాల నుండి పలుమార్లు వాయిదా పడుతుంది. కాగా గురువారం పిలుపు రావడంతో నాయకులు కోర్టులో హాజరయ్యారు. తదుపరి విచారణ 2023 ఆగస్టు 9కి వాయిదా వేసినట్టు నాయకులు తెలిపారు. హాజరైన వారిలో నాయకులు కోడం రమణ, కూచన శంకర్, అక్కల శ్రీనివాస్, అన్నదాత గంగాధర్, అల్వాల గణేష్, పులి నరేష్, వెల్ది కనకయ్య, సొల్ల దేవయ్య, గోవిందు నాగయ్య, కూచన శ్రీనివాస్ ఉన్నారు.


కోర్టుకు హాజరైన సీఐటీయూ నాయకులు, కార్మికులు

మనువాదాన్ని పాతిపెడదాం.. మతోన్మాద శక్తులను ప్రతిఘటిద్దాం

సీఐటీయూ ఆధ్వర్యంలో వేములవాడ నుండి సిరిసిల్ల కలెక్టరేట్ వరకు పాదయాత్ర

నవతెలంగాణ - సిరిసిల్ల

మనువాదాన్ని పాతిపెడదామని.. మతోన్మాద శక్తులను ప్రతిఘటిద్దామని.. కార్మికవర్గ ఐక్యతను చాటుదాం అనే నినాదంతో చేపడుతున్న సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా గురువారం వాక్ ఫర్ సోషల్ జస్టిస్ సామాజిక న్యాయం కోసం పాదయాత్రలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లాలోని ధార్మిక క్షేత్రమైన వేములవాడ నుండి కార్మిక క్షేత్రం సిరిసిల్ల కలెక్టరేట్ వరకు నాయకులు, కార్మికులు పాదయాత్ర చేశారు. కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగుమంటి ఎల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు మూషం రమేష్, ఐద్వా జిల్లా కార్యదర్శి జువాజి విమల మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం.. మతోన్మాద శక్తులను ప్రతిఘటించి కార్మికవర్గ ఐక్యతను చాటుదామని నినాదాలతో సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా పాదయాత్ర చేసినట్టు తెలిపారు. దేశంలో దళితులు, గిరిజనులు, మహిళలు, మైనారిటీలపై దాడులు, అత్యాచారాలు, కుల దురహంకార హత్యలు కుల వివక్షలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశభక్తి ముసుగులో ప్రజలు, కార్మికుల్లో చిచ్చుపెడుతుందని విమర్శించారు. జాతీయ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు అప్పచెప్పుతున్నారని ఆగ్రహం వ్యకం చేశారు. ప్రభుత్వ రంగాన్ని మొత్తం ప్రైవేటుపరం చేస్తూ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లకు బీజేపీ ప్రభుత్వం గండికొడుతుందని అన్నారు. నూతన విద్యా విధానం పేరుతో మనవాద సిద్ధాంతాన్ని విద్యా విధానంలోకి రప్పించి అమలు చేయాలని చూస్తుందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ.. ఈ విధానాలను ప్రతిఘటిస్తున్న ప్రజలు, కార్మికులను ఐక్యం కాకుండా మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ బీజేపీ పాలనను కొనసాగిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఈ పాలకుల విధానాల నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం కార్మిక వర్గ ఐక్యతను చాటుతూ ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మోర అజయ్, అన్నదాస్ గణేష్, గురజాల శ్రీధర్, సామల కవిత, ఒగ్గు గణేష్, మాసం సురేష్, సందెల తిరుపతి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముక్తికాంత అశోక్, తదితరులు పాల్గొన్నారు.


వేములవాడ నుండి పాదయాత్రగా వస్తున్న సీఐటీయూ నాయకులు


కలెక్టరేట్ వద్ద వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు కార్యక్రమానికి వెళ్లేందుకు పెద్దపల్లి జిల్లా నుండి 16 బస్సులు

అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ

నవతెలంగాణ - పెద్దపల్లి

హైదరాబాద్‌లో ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా 125అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్దపల్లి జిల్లా నుంచి 16బస్సులలో ప్రజలు బయలుదేరి వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ తెలిపారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు జిల్లా నుంచి హాజరయ్యే ప్రజల కోసం చేస్తున్న ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. శుక్రవారం ఉదయం జిల్లాలోని పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాల నుండి 6 బస్సుల చొప్పున, మంథని 3, ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల నుండి ఒక బస్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల కేంద్రం నుంచి ఉదయం 7గంటలకు బస్సులు బయలుదేరి హైదరాబాద్ చేరుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొని తిరిగి వచ్చే వరకు ప్రయాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి బస్సులో ఇద్దరు డ్రైవర్లను, ఒక లైజనింగ్ అధికారిని, పోలీస్ అధికారిని, అసిస్టెంట్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలో తహసీల్దార్ బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు, బస్సులో వాటర్ బాటిల్స్, స్నాక్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి బస్సులో 50 మంది వరకు ప్రజలు ఉంటారని, వారందరికి ఎంట్రీ పాసులు లైజనింగ్ అధికారి అందించాలని తెలిపారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు లంచ్, డిన్నర్‌లో నాణ్యమైన భోజన సదుపాయం కల్పిస్తామని, దేశంలోనే ఎత్తైన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ప్రజలు తరలింపు కోసం పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జెడ్పీ సీఈఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్‌లు సుమన్‌రావు, రాజశేఖర్, ఎంపిఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వరి కొయ్యలు నేలలో కలియదున్నాలి

పెద్దపల్లి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి

నవతెలంగాణ- పెద్దపల్లి

వరి పంట కోత అనంతరం పంట అవశేషాలకు నిప్పు పెట్టడం వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని పెద్దపల్లి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. గతంలో వరి పంట కోత అనంతరం వరి గడ్డిని కోసి గడ్డి వాములుగా దాచుకొని పశువులకు మేతగా వాడుకునేవారని, కూలీల కొరత, హార్వెస్టర్ వినియోగం పెరిగాక పైపైనే వరి గడ్డిని కోయడం వలన గడ్డి కట్టలు కట్టేందుకు పనికి రాక, అలానే వదిలి వేసి తర్వాతి పంట వేసుకునేందుకు పంట అవశేషాలను కాలుస్తున్నారన్నారు. ఈ చర్యతో పర్యావరణానికి పెను ప్రమాదం అని అన్నారు. పంట అవశేషాలు తగలబెట్టడం వల్ల ఉత్పత్తి అయ్యే వేడి భూమిలోకి దాదాపు ఒక సెంటీమీటర్ లోతు వరకు వ్యాపించడం వలన భూమి ఉష్ణోగ్రత 33.8 డిగ్రీల నుండి 42.2 డిగ్రీల వరకు పెరిగి, భూమిపై ఉండే పొరలలో తేమ ఆవిరైపోవడంతో పాటు, ఉపయోగకరమైన బ్యాక్టీరియా శిలీంద్రాలు నశించిపోయి భూమి సారం, సేంద్రియ నాణ్యత దెబ్బతింటుంది తెలిపారు. వరి కొయ్యలు నేలలో కలియ దున్నడం వల్ల ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుందని, మొక్కలకు 2 శాతం యూరియా, 4శాతం పాస్ఫరస్ అదనంగా లభిస్తుందని, సేంద్రియ ఎరువుగా ఉపయోగపడి, సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడులు ఐదు నుంచి పది శాతం పెరుగుతాయన్నారు. ఒకసారి కొయ్య కాళ్ళను కాల్చితే వ్యవసాయం 20 ఏళ్లు వెనుకబడినట్లేనని, మట్టిలో కోటాను కోట్ల సూక్ష్మ జీవులు ఉంటాయని, పంటలకు మేలు చేసే మిత్ర పురుగులు కూడా కొయ్యకాళ్ళను తగలబెట్టినప్పుడు చనిపోతాయని తెలిపారు. రోటవేటర్‌తో దున్నడం వల్ల కొయ్య కాళ్ళను చిన్న చిన్న ముక్కలుగా పౌడర్‌గా మార్చవచ్చని, తర్వాత రెండు బస్తాల సూపర్ వేసి దున్నితే భూమి సారవంతంగా మారుతుందని, దీనివల్ల 10ట్రాక్టర్ల మట్టి వేసినట్లు అవుతుందని, ఎకరాకు భూసారం పెరిగి పంట దిగుబడి పెరుగుతుందని ఆయన తెలిపారు. పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల కలిగే నష్టాల పై అవగాహన కలిగి వరి కొయ్యలు నేలలో కలియ దున్నే పద్ధతి అవలంభించాలని సూచించారు.

బీపీ మండల్ పోరాట స్ఫూర్తిని చాటి చెప్పాలి

పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ - మంథని



బీసీ సమాజహితం కోసం బీసీ కమిషన్ చైర్మన్‌గా బీపీ మండల్ చేసిన పోరాట స్ఫూర్తిని చాటి చెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. బీసీ రిజర్వేషన్‌ల ఆద్యుడు బీపీ మండల్ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జెడ్పీ చైర్మన్ మాట్లాడారు. బీపీ మండల్ ఆశయాలను నెరవేర్చడానికి బీసీలంతా ఒక్కటి కావాలని, ఆ దిశగానే తాను అడుగులు వేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రు నాగయ్య, శంకర్ లాల్, ఏగోలపు శంకర్‌గౌడ్, బత్తుల సత్యనారాయణ, గర్రెపల్లి సత్యనారాయణ, నక్క శంకర్ పాల్గొన్నారు.

ఉన్నత విద్యపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ - తంగళ్ళపల్లి



వారం రోజులుగా కళాశాలలో విద్యార్థులకు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం విద్యార్థులకు ఇంగ్లీష్, కంప్యూటర్ సైన్స్, పొలిటికల్ సైన్స్, మైక్రో బయాలజీ, కెమిస్ట్రీ, గణిత విభాగంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. అలాగే అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, పాటల పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు.

దోసలగూడెంలో క్షయ వ్యాధిపై అవగాహనా శిబిరం

నవతెలంగాణ - గంభీరావుపేట



క్షయ వ్యాధి అనుమానితులు ఎప్పటికప్పుడు పరీక్షలు చేసుకోవాలని వైద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం క్షయ వ్యాధి అవగాహన క్యాంప్‌ను దోసలగూడెం ఉప ఆరోగ్యకేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. షుగర్, క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకున్నవారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఉందన్నారు. రెండు వారాలు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడంవున్న వారు తెమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ క్యాంపులో 50 మందిపైగా టిబి స్క్రీనింగ్ చేశామని, 20 మంది అనుమానితుల నుండి నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించమన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు. అలాగే నిక్షయ్ పోషన్ ద్వారా నెలకి రూ.500 పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్ఓ రమేష్, టి.బి సూపర్వైజర్ మహిపాల్, ఏఎన్ఎంలు రోజారమణి, రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటికి తెలుగుదేశం పార్టీ

నవతెలంగాణ - సిరిసిల్ల


మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని చేపట్టినట్టు పార్టీ కరీంనగర్ పార్లమెంట్ చేనేత విభాగం అధ్యక్షుడు మనోజ్ అన్నారు. గురువారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ బలోపేతం దిశగా వెళుతుందన్నారు. ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ప్రజలు పార్టీని అక్కున చేర్చుకుంటున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి జిల్లాలో మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర కమిటీకి సూచించినట్లు చెప్పారు. త్వరలోనే రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు ఎండి ఆయుబ్ ఖాన్, నాయకులు పరమాల మల్లేశం యాదవ్, పంజా బాలరాజు, ప్రసాద్, ఏళ్ల బాలకృష్ణ, బూర రామచంద్రం, పండుగ స్వామి, బింగి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

కనగర్తిలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ - ఓదెల



ఓదెల మండలం కనగర్తి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కునారపు రేణుకాదేవి, ఎంపిటిసి ఆరెల్లి సరోజనమొండయ్య, నాయకుడు ఆకుల మహేందర్, సర్పంచ్ కోట దామోదర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కావటి రాజు యాదవ్, హరిపురం సర్పంచ్ గుండేటి మధు, నాయకులు రావుల స్వామి, అంబాల కుమార్, మణికంఠ, రాజేశం, రమణారెడ్డి, సదయ్య, సమ్మయ్య, చేరాలు, మల్లయ్య మధు, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ - సిరిసిల్ల

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) పదో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం సిరిసిల్ల కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాలలో పతాకావిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్‌గౌడ్ మాట్లాడుతూ అనేక ఐక్య ఉద్యమాల రూపశిల్పి టీఎస్ యూటీఎఫ్ అని అన్నారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీలో ప్రధాన భూమిక పోషిస్తుందని, ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతూ ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం కృషిచేస్తుందని తెలిపారు. విద్యారంగంలో అన్ని విభాగాల్లో ఉన్న ఏకైక సంఘం టీఎస్ యూటీఎఫ్ మాత్రమే అని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు లేక విద్య వ్యవస్థ గాడిదప్పిందని, ఈ వేసవి సెలవుల్లో ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రక్రియ చేపట్టాలని, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి రమేష్, జిల్లా కోశాధికారి పర్కాల రవీందర్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వంగ మల్లేశం, జిల్లా కార్యదర్శి ఆడెపు శివకుమార్, కొత్వాల్ ప్రవీణ్, పాముల స్వామి, జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ ఎలగొండ రవి, బాధ్యులు శంకర్, నారాయణ, శ్రీనివాస్, వెంకటేశం, శ్రీనివాస్, నసీరుద్దీన్, హరీష్, సత్యకుమారి, రమాదేవి పాల్గొన్నారు.


టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

దివ్యాంగుడికి హోప్ ఫర్ స్పందన సాయం

నవతెలంగాణ - బోయినిపల్లి



బోయినిపల్లి మండల కొదురుపాక గ్రామంలో దివ్యాంగుడు కత్తెరపాక వీరయ్యకు ప్రవాస భారతీయుల స్వచ్ఛంద సేవాసంస్థ హోప్ ఫర్ స్పందన ఉపాధ్యక్షుడు లక్ష్మీనరసింహం కోట, న్యూజెర్సీకి చెందిన సంస్థ సభ్యులు సత్యసాయి శింగరాజు ఆర్థిక సహకారంతో ఉపాధి కల్పించారు. ఒక లక్షా 30వేల రూపాయల వ్యయంతో కిరాణా దుకాణం ఏర్పాటు చేసి స్వయం ఉపాధి కల్పించారు. సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం వీరయ్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సాయం అందిస్తున్న హోప్ ఫర్ స్పందన సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్, స్థానిక కోఆర్డినేటర్ కత్తెరపాక సుధాకర్, సంస్థ సమన్వయకర్త, బిడియల్ విన్నర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు రఘు, కత్తెరపాక సుధాకర్, జెరిపోతుల మహేష్, రోమాల రమేష్, గజ్జెల నవీన్ కుమార్, దయ్యాల మహేష్ పాల్గొన్నారు.

పేద కుటుంబానికి బియ్యం వితరణ

నవతెలంగాణ - ముస్తాబాద్



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త దూలం పరుశరాములుగౌడ్ ఇటీవల గుండెపోటుతో చనిపోయాడు. ఆయన కుటుంబానికి రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి చీటీ ఉమేష్‌రావు గురువారం బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర రాములుగౌడ్, మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి, నాయకులు అగుల్ల రాజేశం, దీటి నరసింహులు, మచ్చ కొండయ్య, తలారి నరసింహులు, చాగల రాజయ్య, బాలయ్య పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ - మంథని



ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా మంథని రావుల చెరువు కట్టలో చలివేంద్రాన్ని గురువారం ఏఐసీసీ కార్యదర్శి, స్థానిక ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సెగ్గం రాజేష్, శశి భూషణ్ కాచే, ఇనుముల సతీష్, మంథని సత్యం, బొబ్బిలి శ్రీధర్, వేల్పుల పోచం, బండారి ప్రసాద్, పెండ్రు రమాసురేష్‌రెడ్డి, నిహారిక, మంథని వేణు, ఇందారపు అనిల్, కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

సీపీఆర్‌తో ప్రాణాలను రక్షించవచ్చు

- పెద్దపల్లి జిలా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్


అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ కృపాబాయి

నవతెలంగాణ - గోదావరిఖని:

సీపీఆర్‌తో ప్రాణాలను రక్షించ వచ్చని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో జిల్లా డిప్యూటీ డిఎంహెచ్‌వో కృపాబాయి ఆధ్వర్యంలో వైద్య బృందం సిపిఆర్ చేయడంపై గురువారం శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల గుండెపోటు మరణాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సీపీఆర్‌పై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అకస్మాత్తుగా గుండెపోటుకు గురై పడిపోయిన వారికి సీపీఆర్ చేయడం ద్వారా బతికే అవకాశాలు మెరుగవుతాయన్నారు. నిరక్షరాస్యులు కూడా శిక్షణతో సీపీఆర్ చేయవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ కమిషనర్ నారాయణరావు, ఎస్ఇ చిన్నారావు, మెప్మాడి ఎంసి రజనీ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా ప్రదర్శన

నవతెలంగాణ-గోదావరిఖని

రామగుండం పట్టణ సమాఖ్య, ధన శ్రీ పట్టణ సమాఖ్యల నూతన కార్యావర్గాన్ని ఎన్నుకునేందుకు నిర్వహించే ఎన్నికల ప్రక్రియలో భాగంగా అర్హులైన ఓటర్ల జాబితా తయారు చేసి గురువారం నుండి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రదర్శిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కుమార్ దీపక్ తెలిపారు. రామగుండం పట్టణ సమాఖ్యలో 53 స్లమ్ సమాఖ్యలు, ధనశ్రీ పట్టణ సమాఖ్యలో 43 స్లమ్ సమాఖ్యలు నిబంధనల ప్రకారం తమ సమాఖ్య వార్షిక రిటర్నులను జిల్లా సహకార కార్యాలయంలో సమర్పించి అర్హత పొందినందున వారిని ఓటర్లుగా గుర్తించి జాబితా రూపొందించినట్లు తెలిపారు. ఈ జాబితాపై ఇతర స్లమ్ సమాఖ్యలకు అభ్యంతరాలున్నట్లయితే ఈ నెల 18 లోగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని మెప్మా విభాగంలో లిఖిత పూర్వకంగా సమర్పించాలని ఆయన కోరారు.

దీన స్థితిలో ప్రైవేటు ఉపాధ్యాయుడు

అనారోగ్యం పాలై మంచానికే పరిమితం
ఆపన్నహస్తానికి వేడుకలు..

నవతెలంగాణ - మంథని

మంథని పట్టణానికి చెందిన ప్రయివేటు ఉపాధ్యాయుడు మారుపాక చంద్రశేఖర్ ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్నాడు. మారుపాక చంద్రశేఖర్ ఎంఏ ఇంగ్లీష్, సోషియాలజీ చదివి 17సంవత్సరాల నుండి వివిధ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తు జీవనం కొనసాగించాడు. ఇంగ్లీషులో మంచి ప్రావీణ్యం, పట్టుదలతో చదువుకున్న విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించేవారు. తన తండ్రి మారుపాక పురుషోత్తం రిటైర్డ్ ఉద్యోగి. ఇటీవల అనారోగ్యం పాలై మరణించారు. కుటుంబం ఆర్థికంగా దీన స్థితిలో కొట్టుమిట్టాడుతుంది. చంద్రశేఖర్ 2013లో మానసిక రుగ్మతతో డిప్రెషన్ వ్యాధికి లోనయ్యాడు. దీనికి తోడు థైరాయిడ్ వ్యాధి కూడా ఉంది. అప్పటి నుండి ప్రైవేట్ పాఠశాలలో, కళాశాలలో పాఠాలు చెప్పుతూ వచ్చిన జీతంతోనే వైద్య ఖర్చులకు పెట్టుకుంటూ జీవనాన్ని సాగిస్తూ కుటుంబాన్ని నెట్టుకొచ్చాడు. దీనికి తోడు ఈ మధ్యనే కంటి చూపు, ఇతర వ్యాధులు చుట్టుముట్టాయి. దీంతో పాఠశాలలకు వెళ్లలేక అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లోనే వ్యాధులతో బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నాడు. తన ఇల్లు కూడా శిథిలావస్తలో ఉంది. ఆరు నెలల నుండి తీవ్ర అనారోగ్యంపాలై మంచానికే పరిమితమయ్యాడు. ఈ సందర్భంగా విలేకరులు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి పలు విషయాలను అడిగి తెలుసుకోగా తన గోడును వెల్లబోసుకున్నాడు. మానవత దృక్పథం కలిగిన దాతలు తమ కుటుంబ, ఆరోగ్య పరిస్థితులను దృష్టిలోని పెట్టుకొని ఆర్థిక రూపంగా సహాయం అందించాలని వేడుకున్నాడు. తన ఆరోగ్యం బాగుపడితే చాలు తన కాళ్ల మీద తాను నిలబడగలనని ధీమా వ్యక్తం చేశాడు. దాతలు ముందుకు వచ్చి తన ఫోన్ నెంబర్ 9912335346కు డబ్బులు పంపి ఆదుకోవాలని మారుపాక చంద్రశేఖర్ కోరుతున్నారు.


చంద్రశేఖర్


ఉపాధ్యాయుడి ఇల్లు

మంత్రి కేటీఆర్ మాటలు చెప్పడమే కాని ఆచరణలో శూన్యం

కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాల్‌రెడ్డి

నవతెలంగాణ - ముస్తాబాద్

మంత్రి కేటీఆర్ ఆత్మీయ సమ్మేళనంలో చెప్పిన మాటలు కోటలు దాటాయని.. ఆచరణలో మాత్రం శూన్యంగా ఉన్నాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలకు సర్కారు సంక్షేమ పథకాలు సక్రమంగా అందడం లేదని ఆరోపించారు. ఆయనవెంట ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, నాయకులు రవి, బుర్ర రాములు గౌడ్, ఆగుళ్ల రాజేశం, ధీటి నర్సింలు, మాదాసు అనిల్, గుడ్ల బాలరాజు, ముక్క నర్సింలు, ఫయాజ్ పాల్గొన్నారు.

'నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి'

నవతెలంగాణ - గంభీరావుపేట

అకాల వర్షంతో నష్టపోయిన పంటలకు ప్రభుత్వం ఇస్తామన్న నష్టపరిహారం రైతులకు వెంటనే ఇవ్వాలని బీజేపీ మండల కార్యదర్శి మహేష్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడారు. ఇప్పటికే వరి కోతలు ప్రారంభ దశకు చేరుకున్నా సర్వే చేసి నష్టపరిహారం అందిస్తామని చెప్పిన మాటలకే పరిమితం చేయడం ఏంటని ప్రశ్నించారు. ఆయనవెంట నాయకులు వాజిద్, పర్శరాంగౌడ్, రాజిరెడ్డి, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, రాము, శ్రీనివాస్ యాదవ్, రేపాక రాజు, బాబు, తిరుపతి పాల్గొన్నారు.

రచ్చపల్లిలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ - మంథని



రచ్చపల్లి గ్రామంలో 15రోజుల నుండి ప్రజలు విష జ్వరాల బారిన పడి ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వ డాక్టర్ శంకరాదేవికి సర్పంచ్ కనవెన శ్రీనివాస్ తెలుపగా, గురువారం రచ్చపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో హెచ్‌బి టెస్ట్, షుగర్, మలేరియా, బిపి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ హెల్త్ క్యాంపులో డాక్టర్ శంకరాదేవి, సర్పంచ్ కనవెన శ్రీనివాస్, పంచాయితీ సెక్రటరీ హరీష్, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కు పంపిణీ

నవతెలంగాణ - ఓదెల



ఓదెల మండలం కనగర్తి గ్రామంలో గురువారం కళ్యాణలక్ష్మి చెక్కును మోగిలి వనితకు ఆమె ఇంటికి వెళ్లి ఎంపీపీ రేణుకాదేవి, బీఆర్ఎస్ మండల నాయకులు అందజేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగొని శ్రీకాంత్‌గౌడ్, నాయకులు ఆకుల మహేందర్, రైతు బంధు మండల కోఆర్డినేటర్ కావటి రాజు యాదవ్, సర్పంచులు గుండేటి మధు యాదవ్, కోట దామోదర్‌రెడ్డి, ఎంపీటీసీ అరెల్లి మొండయ్యగౌడ్, కందుల సదాశివ్, రావుల స్వామి, మణికంఠ పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో రెండు ఇండ్లు దగ్ధం


దగ్ధమవుతున్న రెండు ఇండ్లు

నవతెలంగాణ - తంగళ్ళపల్లి

షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఇండుల పూర్తిగా కాలిపోయాయి. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బాబాజీ కాలనీలో మేకల బిక్షపతి, మేకల మురళికి చెందిన ఇండుల గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో షార్ట్ సర్క్యూట్ జరిగి పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇండ్ల నుండి పొగ రావడంతో స్థానికులు గమనించి సిరిసిల్ల అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో వారు వచ్చి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. ఇండ్లు పూర్తిగా దగ్ధం అయిన తర్వాతనే మంటలు అదుపులోకి వచ్చాయి. త్వరలో వారి ఇండ్లలో పెండ్లి కోసం దాచుకున్న డబ్బులు, బంగారం, వస్తువులు, సామగి పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయని బాధితులు తెలిపారు. కాగా బాధితులకు స్థానిక ఎంపీటీసీ కోడి అంతయ్య 50 కేజీల బియ్యం అందజేశారు.

రైడర్స్‌తో రైజర్స్ ఢీ

- కోల్‌కత, హైదరాబాద్ పోరు నేడు
- ఆరెంజ్ ఆర్మీకి మరో కఠిన సవాల్



రసెల్‌ను ఆపగలరా..! : సన్‌రైజర్స్ కోచ్ లారాతో ఆండ్రీ రసెల్

నవతెలంగాణ-కోల్‌కత

రెండు మ్యాచులు.. రెండు 200 ప్లస్ స్కోర్లు. ఓ మ్యాచ్‌లో ఆ స్కోరు కాపాడుకుంటే.. మరో మ్యాచ్‌లో ఛేదించారు. సీజన్ తొలి మ్యాచ్ వైఫల్యం అనంతరం కోల్‌కత నైట్‌రైడర్స్ శిబిరంలో నైరాశ్యం ఆవహించగా.. నెగ్గిన రెండు మ్యాచుల్లోనూ అనూహ్య ప్రదర్శనలు నమోదయ్యాయి. శార్దుల్ ఠాకూర్ మెరుపులే అద్భుతం అనుకుంటే.. రింకూ సింగ్ అద్భుతానికి మించిన ప్రదర్శన చేశాడు. అతడి సంచలన ముగింపు క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించింది. మరోవైపు, తొలి రెండు మ్యాచుల్లో పేలవ ప్రదర్శనతో పరాజయాలు చవిచూసిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. మూడో మ్యాచ్‌లో మెరిసింది. బౌలర్లు అదరగొట్టడంతో తొలి విజయం ఖాతాలో వేసుకుంది. అటు కోల్‌కత, ఇటు హైదరాబాద్ విజయోత్సాహంలో కనిపిస్తున్నాయి. అసమాన ప్రదర్శనలతో కోల్‌కత జోరుమీదుంది. సఫారీ క్రికెటర్ల చేరితో సన్‌రైజర్స్ శిబిరం సైతం ఉత్సాహంగా కనిపిస్తుంది. దీంతో నేడు రైడర్స్, రైజర్స్ పోరులో ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి.

ఆ ఇద్దరు కీలకం! : పంజాబ్ కింగ్స్‌తో స్వల్ప లక్ష్యాన్ని సన్‌రైజర్స్ ఛేదించింది. కానీ టాప్ ఆర్డర్ నుంచి ఆశించిన దూకుడు కనిపించలేదు. మూడు మ్యాచుల్లో మూడు ఓపెనింగ్ కాంబినేషను ప్రయోగించిన సన్‌రైజర్స్ నేడు ఏం చేస్తుందో ఆసక్తికరం. ఇంగ్లాండ్ యువ కెరటం హ్యారీ బ్రూక్, కెప్టెన్ ఎడెన్ మార్క్‌రామ్‌లు హైదరాబాద్‌కు అత్యంత కీలకం. ధనాధన్ క్రికెట్ ఆడటంలో బ్రూక్ దిట్ట. కానీ భారత పిచ్‌లపై అతడు లయ అందుకోలేకపోతున్నాడు. బ్రూక్ ఫామ్‌లోకి వస్తే సన్‌రైజర్స్ బ్యాటింగ్ కష్టాలు తీరినట్టే. కెప్టెన్ ఎడెన్ మార్క్‌రామ్ పంజాబ్‌తో మ్యాచ్‌లో ఆకట్టుకున్నాడు. రాహుల్ త్రిపాఠికి చక్కటి సహకారం అందించాడు. చివర్లో చూడచక్కని బౌండరీలతో అలరించాడు. మయాంక్ అగర్వాల్, వాషింగ్టన్ సుందర్, భువనేశ్వర్ కుమార్‌లు అంచనాలను అందుకోవటం లేదు. స్పిన్నర్ మయాంక్ మార్కండె పంజాబ్‌పై నాలుగు వికెట్లు పడగొట్టాడు. నేడు నైట్‌రైడర్స్‌తో మ్యాచ్‌లోనూ మార్కండె మాయజాలంపై ఆరెంజ్ ఆర్మీ భారీ ఆశలు పెట్టుకుంది. మార్కో జాన్సెన్, నటరాజన్ కొత్త బంతితో కీలకం కానున్నారు. హెన్రిచ్ క్లాసెన్‌ను తుది జట్టులోకి తీసుకోవటంతో బ్యాటింగ్ లైనప్ మరింత బలోపేతం కానుంది.



ఇక మొదలెడదామా.. !: ప్రాక్టీస్‌లో మార్క్‌రామ్, బ్రూక్ చిట్‌చాట్

ఐపీఎల్‌లో నేడు
హైదరాబాద్ X కోల్‌కత
వేదిక : కోల్‌కత, సమయం : రా: 7.30
స్టార్‌స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రసారం

ఎదురుందా? : రెండు వరుస సంచలన విజయాల ఊపులో ఉన్న కోల్‌కత నైట్‌రైడర్స్‌ను నిలువరించటం హైదరాబాద్ సన్‌రైజర్స్‌కు కఠిన సవాల్. కీలక ఆటగాళ్లు తేలిపోతున్నా.. జట్టులోని ఇతర ఆటగాళ్లు అసాధారణ ప్రదర్శనలతో రెచ్చిపోవటంతో నైట్‌రైడర్స్‌కు ఎదురులేకుండా పోయింది!. ఆ ప్రదర్శనల స్ఫూర్తి ఇతర ఆటగాళ్లలోనూ స్పష్టంగా కనిపిస్తుంది. సొంతగడ్డపై ఆడుతున్న అదనపు అనుకూలత కోల్‌కతకు ఉంది. వెంకటేశ్ అయ్యర్, రెహ్మానుల్లా గుర్బాజ్, నితీశ్ రానా ఫామ్‌లో ఉన్నారు. ఆండ్రీ రసెల్ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయాల్సి ఉంది. శార్దుల్ ఠాకూర్, రింకూ సింగ్‌లు ప్రత్యర్థుల ప్రణాళికల్లో ఇక నుంచి కీలకం కానున్నారు. సునీల్ నరైన్, ఫెర్గుసన్, వరుణ్ చక్రవర్తికి తోడు మిస్టరీ స్పిన్నర్ సుయాశ్ శర్మ బౌలింగ్ విభాగాన్ని నడిపించనున్నారు.

అంపైర్ల నిర్ణయాలు గందరగోళం

- బంతి మార్పుపై అశ్విన్ విమర్శలు
- 25 శాతం జరిమానా విధించిన రిఫరీ



చెన్నై : రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్‌కింగ్స్ మ్యాచ్‌లో అంపైర్ల నిర్ణయాలపై రాయల్స్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ విమర్శలు గుప్పించారు. చెన్నై సూపర్‌కింగ్స్ ఇన్నింగ్స్ మధ్యలో మంచు కారణంగా బంతి తడిగా ఉందనే కారణంతో అంపైర్లు మరో బంతిని తీసుకున్నారు. దీనిపై అశ్విన్ తీవ్ర అభ్యంతరం తెలిపాడు. ఫీల్డింగ్ జట్టు ఫిర్యాదు చేయకుండా అంపైర్లు బంతి మార్చటం గందరగోళంలో పడేసిందని విమర్శించాడు. ' అంపైర్లు తమంతట తామే బంతిని మార్చటం ఆశ్చర్యానికి గురి చేసింది. ఇది గతంలో ఎన్నడూ జరుగలేదు. ఆ నిర్ణయం నన్ను గందరగోళంలో పడేసింది. అది మంచికైనా, చెడుకైనా కొంచెంత సమతుల్యత అవసరం. బౌలింగ్ జట్టు నుంచి బంతిపై ఏ ఫిర్యాదు లేదు. అంపైర్లు తమకు తాముగా బంతిని మార్చారు. బంతిని ఎందుకు మార్చారని అడుగగా.. మేము (అంపైర్లు) మార్చవచ్చని బదులిచ్చారు. అయితే, ప్రతి మ్యాచ్‌లో మంచు కురిసిన ప్రతిసారి బంతిని మార్చాలి. ఐపీఎల్‌లో ప్రతి మ్యాచ్‌కు ఇది వర్తించాలి. అంపైర్లు ఏదైనా చేయవచ్చు కానీ అది ప్రామాణికంగా ఉండాలని' అశ్విన్ అన్నాడు. కాగా, ఐపీఎల్, ఐసీసీ నిబంధనల ప్రకారం అంపైర్లకు బంతిని మార్చు చేసే అధికారం ఉంటుంది.

ఇక మ్యాచ్‌లో జరిగిన సంఘటనలపై అధికారులను, ఆటగాళ్లను, ఇతరులపై బహిరంగ విమర్శలు చేసినందుకు రవిచంద్రన్ అశ్విన్‌కు మ్యాచ్ రిఫరీ జరిమానా విధించాడు. మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించారు. రిఫరీ జరిమానాను అశ్విన్ అంగీకరించాడు. దీంతో ఈ విషయంలో ఎటువంటి అప్పీల్‌కు అవకాశం ఉండదు.

మోకాలి గాయంతోనే..!

- ఐపీఎల్‌లో ఆడుతున్న ఎం.ఎస్ ధోని
- సూపర్‌కింగ్స్ కోచ్ ఫ్లెమింగ్ వెల్లడి



చెన్నై : వికెట్ల మధ్య పరుగులో ఎం.ఎస్ ధోని అత్యుత్తమం. డెత్ ఓవర్లలో ఆ వేగం అందుకోవటం నాన్‌స్ట్రయికర్‌కు కష్టంతో కూడుకున్న పని. రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో ధోని పరుగుపై వ్యాఖ్యాత మాథ్యూ హెడెన్ సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. రెండు సిక్సర్లతో మ్యాచ్‌ను చివరి బంతి వరకు తీసుకొచ్చిన ధోని.. మూడో బంతికి సింగిల్‌తో జడేజాకు స్ట్రయిక్ ఇచ్చాడు. నిజానికి ధోని ఇక్కడ రెండు పరుగులు తీసుకునేవాడు. కానీ, ఆ పని చేయలేదు. అందుకు గల కారణాన్ని సూపర్‌కింగ్స్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మ్యాచ్ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో వెల్లడించాడు. ' ధోని మోకాలి నొప్పితో బాధపడుతున్నాడు. ఆ సంగతి అతడి కదలికల్లో గమనించవచ్చు. మోకాలి నొప్పితో అతడు పరుగు తీసేందుకు ఇబ్బంది పడుతున్నాడు. అయినా, రాయల్స్‌తో మ్యాచ్‌లో ధోని గొప్ప ప్రదర్శన చేశాడు. అతడి ఫిట్‌నెస్ స్థాయి ఎల్లప్పుడూ ప్రొఫెషనల్' అని ఫ్లెమింగ్ కితాబిచ్చాడు.

బెన్ స్టోక్స్, దీపక్ చాహర్, శిసింద మంగళ.. ఇలా వరుసగా ఆటగాళ్లు గాయాలతో బెంచ్‌కు పరిమితం కావటం చెన్నై సూపర్‌కింగ్స్ యాజమాన్యానికి ఆందోళన కలిగిస్తోంది. గాయాలతో ఒకట్రెండు వారాలు ఆటకు దూరం కానున్న ఆటగాళ్లు తుది జట్టుకు ఎంపిక దూరమవుతున్నారు. ఈ సమయంలో ఉత్తమ జట్టును ఎంపిక చేయటం సూపర్‌కింగ్స్‌కు కత్తి మీద సాముగా మారింది.

చెమటోడ్చిన పంజాబ్

- రాణించిన టైటాన్స్ బౌలర్లు
- పంజాబ్ కింగ్స్ 153/8

నవతెలంగాణ-మొహాలి



పంజాబ్ కింగ్స్ బ్యాటర్లు తడబడ్డారు. సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో చతికిల పడిన ధావన్‌సేన.. తాజాగా సొంతగడ్డపై గుజరాత్ టైటాన్స్ బౌలర్లను ఎదుర్కోవటంలో ఇబ్బంది పడింది. టైటాన్స్ బౌలర్లు సమిష్టిగా మెరవటంతో పంజాబ్ కింగ్స్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 153 పరుగులే చేసింది. మాథ్యూ షార్ట్ (36, 24 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) ధనాధన్ ఇన్నింగ్స్‌తో కదం తొక్కగా.. భానుక రాజపక్స (20, 26 బంతుల్లో 1 ఫోర్), జితేశ్ శర్మ (25, 23 బంతుల్లో 5 ఫోర్లు) మిడిల్ ఓవర్లలో పంజాబ్ నెమ్మదించేందుకు కార ణమయ్యారు!. షారుక్ ఖాన్ (22, 9 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్) చివర్లో మెరుపు సిక్సర్లతో పంజాబ్ కింగ్స్‌కు 153 పరుగుల స్కోరు అందించాడు. మూడేండ్ల తర్వాత ఐపీఎల్‌లో ఆడుతున్న మోహిత్ శర్మ టైటాన్స్ తరపున (2/18) గొప్పగా బౌలింగ్ చేశాడు.

టైటాన్స్ బౌలర్ల జోరు : టాస్ నెగ్గిన గుజరాత్ టైటాన్స్ ఛేదనకు మొగ్గుచూపింది. సొంతగడ్డపై తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన పంజాబ్ కింగ్స్‌కు తొలి ఓవర్లోనే మహ్మద్ షమి షాక్ ఇచ్చాడు. ఓపెనర్ ప్రభుసిమ్రన్ సింగ్ (0)ను డకౌట్ చేశాడు. కెప్టెన్ శిఖర్ ధావన్ (8)ను లిటిల్ వెనక్కి పంపటంతో పవర్‌ప్లేలో పంజాబ్ ఓపెనర్లను కోల్పోయింది. మాథ్యూ షార్ట్ (36) ఎదురుదాడితో పంజాబ్‌ను మళ్లీ రేసులోకి తెచ్చాడు. ఆరు ఫోర్లు, ఓ సిక్సర్ బాదిన మాథ్యూ.. రన్‌రేట్‌ను ముందుకు నడిపించాడు. కానీ షార్ట్ నిష్క్రమణతో పంజాబ్ కథ మొదటికొచ్చింది. నం.4 బ్యాటర్ భానుక రాజపక్స (20) పంజాబ్‌ను వెనక్కి నెట్టాడు. బౌండరీలు కొట్టలేకపోయిన రాజపక్స.. స్ట్రయిక్ సైతం రొటేట్ చేయలేదు. దీనికి తోడు మిడిల్ ఆర్డర్‌లో మోహిత్ శర్మ గొప్ప లైన్ అండ్ లెంగ్త్‌తో బంతులు సంధించాడు. జితేశ్ శర్మ (25), శామ్ కరణ్ (22) పోరాడినా.. దూకుడుగా పరుగులు సాధించలేకపోయారు. చివర్లో షారుక్ ఖాన్ మెరుపులతో పంజాబ్ గౌరవప్రద స్కోరు సాధించింది. రషీద్ ఖాన్ (1/26), జోశ్ లిటిల్ (1/31) రాణించారు.



స్కోరు వివరాలు :

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్ : ప్రభుసిమ్రన్ (సి) రషీద్ (బి) షమి 0, శిఖర్ ధావన్ (సి) అల్జారీ (బి) లిటిల్ 8, మాథ్యూ షార్ట్ (బి) రషీద్ 36, రాజపక్స (సి) గిల్ (బి) అల్జారీ 20, జితేశ్ శర్మ (సి) సాహా (బి) మోహిత్ 25, శామ్ కరణ్ (సి) గిల్ (బి) మోహిత్ 22, షారుక్ ఖాన్ రనౌట్ 22, హర్‌ప్రీత్ బరార్ నాటౌట్ 8, రిషి ధావన్ రనౌట్ 1, ఎక్స్‌ట్రాలు : 11, **మొత్తం : (20 ఓవర్లలో 8 వికెట్లకు) 153.**

వికెట్ల పతనం : 1-0, 2-28, 3-55, 4-92, 5-115, 6-136, 7-152, 8-153.

బౌలింగ్ : మహ్మద్ షమి 4-0-44-1, లిటిల్ 4-0-31-1, అల్జారీ జోసెఫ్ 4-0-32-1, రషీద్ ఖాన్ 4-0-26-1, మోహిత్ శర్మ 4-0-18-2.

జాతీయ పోటీలకు ధన్వాడ రెజ్లర్లు



హైదరాబాద్ : ఇటీవల హైదరాబాద్‌లోని యాకత్‌పురాలో తెలంగాణ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుస్తీ పోటీల్లో ధన్వాడ గిరిజన బిడ్డలు సత్తా చాటారు. బాలికల 49 కిలోల విభాగంలో గీత, బాలికల 57 కిలోల విభాగంలో నాగలక్ష్మి బంగారు పతకాలు సాధించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో మెరిసి ఏప్రిల్ 16-18న ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో జరిగే జాతీయ రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైన ధన్వాడ గిరిజన బిడ్డలను మాజీ మంత్రి డి.కె అరుణ అభినందించారు. జాతీయ పోటీలకు వెళ్లేందుకు గీత, నాగలక్ష్మీలకు ఈ సందర్భంగా అవసరమైన సహాయం అందజేశారు.

నవచిత్రం



రచయిత విజయేంద్రప్రసాద్‌తో 'నాతో నేను' చిత్ర బృందం

మంచి కథతో నాతో నేను

సాయికుమార్, శ్రీనివాస్ సాయి, ఆదిత్య ఓం, దీపాలి రాజపుత్, ఐశ్వర్య రాజీవ్ కనకాల కీలక పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం 'నాతో నేను'. శాంతి కుమార్ తూర్లపాటి (జబర్దస్త్ ఫేం) దర్శకత్వంలో ప్రశాంత్ టంగుటూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రాజ్యసభ సభ్యులు, రచయిత విజయేంద్రప్రసాద్ ఇటీవల ఫిల్మ్ ఛాంబర్‌లో విడుదల చేశారు. "టైటిల్ బావుంది. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. కొత్త నిర్మాతలు చేస్తున్న ఈ ప్రయత్నం చక్కని విజయం సాధించాలి' ఆయన చెప్పారు.

సాయికుమార్ మాట్లాడుతూ, "మంచి కథతో శాంతికుమార్ ఈ చిత్రం చేస్తున్నారు. ఇందులో నేను భాగం కావడం ఆనందంగా ఉంది' అని అన్నారు. 'ఓ మంచి కథ రాసి మొదట నిర్మాతల్ని వెతుక్కున్నాను. నా కథ నచ్చి వెంటనే అంగీకరించారు. నా తొలి ప్రయత్నానికి సాయికుమార్ అండగా ఉన్నారు. చక్కని సలహాలు, సూచనలు అందిస్తున్నారు. రాసిన కథని, చక్కగా తెరపై చూపిస్తానని, ఆ దిశగా కృషి చేస్తున్నాను' అని దర్శకుడు శాంతికుమార్ అన్నారు. నిర్మాత మాట్లాడుతూ, 'దర్శకుడు చెప్పిన కథనచ్చడంతో ఈ సినిమా చేస్తున్నాం. బిజీగా ఉండి కూడా మా ఆహ్వానం మేరకు విచ్చేసిన విజయేంద్రప్రసాద్‌కి కృతజ్ఞతలు. ప్రేక్షకులకు మంచి సినిమా చూపించబోతున్నాం' అని తెలిపారు.సమీర్, సి.వి.ఎల్ నరసింహారావు, గౌతమ్ రాజు ఎమ్మెస్ చౌదరి, భద్రం, సుమన్ శెట్టి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: యూహ్, మురళి మోహన్ రెడ్డి, సంగీతం: సత్య కశ్యప్, బ్యాక్‌గ్రౌండ్ : ఎస్ చిన్న, ఎడిటింగ్: నందమూరి హరి, ఆర్ట్: పెద్దిరాజు అడ్డాల, పాటలు: రామజోగయ్య శాస్త్రి, శాంతికుమార్, కొరియోగ్రాఫర్: భాను, చంద్ర కిరణ్, ఫైట్స్: నందు, సమర్పణ: ఎల్లలు బాబు టంగుటూరి.


9 పాటలతో ఫేమస్..

'రైటర్ పద్మభూషణ్' విజయం తర్వాత లహరి ఫిల్మ్స్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి చేస్తున్న మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ 'మేమ్ ఫేమస్'. సుమంత్ ప్రభాస్ ప్రధాన పాత్ర పోషించడంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. మణి ఏగుర్ల, మౌర్య చౌదరి, సార్య , సిరి రాసి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. అనురాగ్ రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్ర బృందం నేటి (శుక్రవారం) నుంచి మ్యూజికల్ జర్నీ ప్రారంభించనుంది. ఇందులో భాగంగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్‌ని విడుదల చేయనున్నారు. రైటర్ పద్మభూషణ్‌కి అద్భుతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించిన కళ్యాణ్ నాయక్ ఈ సినిమా కోసం 9 పాటలను కంపోజ్ చేశారు. కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ ఒక్కో పాటను పాడగా, గాయని మంగ్లీ మరో పాటని ఆలపించారు. మిగిలిన పాటలను ప్రముఖ సింగర్స్ పాడారు. ఫేమస్ సింగర్స్ పాడిన మేమ్ ఫేమస్ ఆల్బమ్ చార్ట్‌బస్టర్‌గా మారబోతోంది. ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ 'అయ్యయ్యో..' పాటని నేడు విడుదల చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు మేకర్స్.



సుమంత్ ప్రభాస్, సార్య

బ్రేకప్ అయినా హ్యాపీనే..



అఖిల్

అఖిల్ నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'ఏజెంట్'. ఈనెల 28న బిగ్ స్క్రీన్స్ పైకి రానుంది. సురేందర్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొల్పింది. అలాగే టీజర్ నేషనల్‌వైడ్ ట్రెండ్ అవ్వగా, ఇప్పటికే విడుదలైన పాటలు కూడా మ్యూజిక్ చార్ట్‌లలో అగ్రస్థానంలో ఉన్నాయి. తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి బాయ్స్ సెలబ్రేట్ చేసుకునే బ్రేక్-అప్ సాంగ్ 'రామా కృష్ణ' పాటని విడుదల చేశారు. ఇది బ్రేక్-అప్ సాంగ్ అయినప్పటికీ, హీరో జీవితాన్ని బ్రేకప్ ప్రభావితం చేయలేదని చాలా ఆసక్తికరంగా వినోదాత్మకంగా చెప్పారు. చంద్రబోస్ సాహిత్యం అందించిన ఈ పాటకు హిప్ హాప్ తమిళ పెప్పీ నంబర్‌ని స్కోర్ చేయగా, రామ్ మిర్యాల ఈ పాటని ఎనర్జీటిక్‌గా పాడారు. అఖిల్ ఒక సాధువులా కాషాయ దుస్తులతో కనిపించడం సర్‌ప్రైజింగ్‌గా ఉంది. కలర్‌ఫుల్ సెట్‌లో చిత్రీకరించిన పాటలో సాక్షి వైద్య కూడా కాషాయం ధరించి మెరిసింది. దీనికి శేఖర్ మాస్టర్ అద్భుతమైన కొరియోగ్రఫీ అందించారు. ఈ పాట అందర్నీ అలరిస్తోంది.

అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు

జీఏ2 పిక్చర్స్ బ్యానర్ పై తెరకెక్కుతున్న కొత్త సినిమా 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు'. బన్నీ వాసు, దర్శకుడు వెంకటేష్ మహా ఈ సినిమాను ప్రెజెంట్ చేస్తున్నారు. 'భలే భలే మగాడివోయ్, గీత గోవిందం, టాక్సీవాలా, ప్రతిరోజూ పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, 18 పేజెస్' లాంటి అద్భుతమైన చిత్రాల తర్వాత జీఏ 2 పిక్చర్స్ బ్యానర్లో వస్తున్న సినిమా ఇది. సుహాస్ హీరోగా చేస్తున్న ఈ మూవీ షూటింగ్ పనులను ముగించుకుని ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతుంది. జీఏ2 పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్టైన్మెంట్స్, వెంకటేశ్ మహా నిర్మాణంలో దుశ్యంత్ కటికనేనిని దర్శకుడిగా పరిచయం చేస్తూ, ధీరజ్ మొగిలినేని ఈ సినిమాను నిర్మించారు. మ్యారేజ్ బ్యాండ్‌లో పనిచేసే మల్లి అనే కుర్రాడిగా సుహాస్ ఈ సినిమాలో నటిస్తున్నాడు. తాజాగా చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.రిలీజ్ చేసిన పోస్టర్‌లో మల్లికార్జున సెలూన్ షాప్‌ను చూపిస్తూ, సెలూన్ షాప్ ముందు 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు' మెంబర్స్‌ను రివీల్ చేసారు. సుహాస్‌తో పాటు గోపరాజు రమణ, పుష్ప ఫేమ్ జగదీశ్ డప్పులు, సన్నాయితో పాటు పలురకమైన మంగళవాయిద్యాలతో ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. సినిమాకి సంబంధించిన మరిన్ని అప్డేట్స్‌ను త్వరలో అధికారికంగా ప్రకటించనుంది చిత్ర బృందం.ఈ చిత్రానికి దర్శకుడు: దుష్యంత్ కటికనేని, డివోపి : వాజిద్ బేగ్, సంగీతం: శేఖర్ చంద్ర, ఎడిటర్: కోదాటి పవన్ కళ్యాణ్, కళ: ఆశిష్ తేజ పుల్లల్లా.



గోపరాజు రమణ, సుహాస్, జగదీశ్

మెప్పించే యమ డ్రామా

సోసియో ఫాంటసీ థ్రిల్లర్ సినిమాలు ట్రెండ్‌తో నిమిత్తం లేకుండా ఎప్పుడొచ్చినా ప్రేక్షకుల ఆదరణ చూరగొన్నాయి. అలాగే యముడిని సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ చేసుకుని రూపొందిన సినిమాలు సైతం ఎంతగానో అలరించాయి. ఇప్పుడు ఆ కోవలోనే 'యమ డ్రామా' చిత్రాన్ని మలచడం విజయానికి సంకేతమని తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ కె.ఎల్.దామోదర ప్రసాద్, నిర్మాత డి.ఎస్.రావు అన్నారు ఫిల్మీ మెజీషియన్స్ పతాకంపై యువచంద్ర, శివకుమార్, కౌటిల్య, సుదర్శన్ రెడ్డి హీరోలుగా, ప్రియాంక శర్మ (సవారి ఫేమ్), నేహాదేశ్ పాండే, హమీద హీరోయిన్లుగా నటించారు. టి.హర్షచౌదరి దర్శకత్వంలో తోటకూర శివరామకృష్ణారావు నిర్మించిన ఈ సినిమా విడుదలకు సన్నద్ధమవుతోంది. ఈ సినిమాలోని 'నిను చూసినాకనే...' అనే మొదటి పాటకు కరుణాకర్ సాహిత్యం అందించగా, సునీల్ కశ్యప్ బాణీలు సమకూర్చారు. ఈ వీడియో సాంగ్‌ను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ కె.ఎల్.దామోదర ప్రసాద్ విడుదల చేశారు.

ఈ సందర్భంగా దర్శకుడు టి.హర్షచౌదరి మాట్లాడుతూ, 'సాయికుమార్ మొదటి సారి ఈ సినిమాలో యముడి పాత్రలో నటించడం ఓ హైలైట్. మంచి వినోదం, భావోద్వేగాలను రంగరించి, ఆద్యంతం ఆకట్టుకునేలా రూపొందించిన ఈ సినిమాలో యూత్‌కు ఓ మంచి సందేశం కూడా ఉంది. ఫ్యామిలీస్, ఫ్రెండ్స్, లవర్స్ వంటి అన్ని వర్గాల వారు మెచ్చేలా దీనిని మలిచాం' అని చెప్పారు. 'అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమాను ఇదే నెలలో విడుదల చేస్తాం' అని తెలిపారు.



ప్రియాంక శర్మ

లవర్స్ ఫీలింగ్స్‌తో తు..మేరా పాట

దర్శకుడు కె దశరథ్ అందిస్తున్న కథతో తెరకెక్కుతున్న చిత్రం 'లవ్ యూ రామ్'. ఈ చిత్రానికి డివై చౌదరి దర్శకత్వం వహిస్తున్నారు. డివై చౌదరి, కె దశరథ్ కలిసి మన ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీ చక్ర ఫిలింస్ బ్యానర్‌లపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రోహిత్ బెహల్, అపర్ణ జనార్దనన్ జంటగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, టీజర్ వీడియోతో పాటు 'ఉండా లని ఉందీ నీతో' పాటకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి 'తు మేరా' పాటని విడుదల చేశారు. కె వేద ఈ పాటని బ్యూటీఫుల్ మెలోడీగా కంపోజ్ చేయగా, లిప్సిక మరింత అందంగా ఆలపించారు. సరస్వతి కార్తీక అందించిన సాహిత్యం కథానాయికల మనసులోని ఫీలింగ్స్‌ని లవ్లీగా ప్రజంట్ చేసింది. రోహిత్ బెహల్, అపర్ణ జనార్దనన్‌ల కెమిస్ట్రీ చూడముచ్చటగా ఉంది. ఈ చిత్రానికి సుధాకర్ బొర్రా (టేనస్సీ), డి నాగేశ్వర్‌రావు సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.



Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.